/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | బుధవారం • 8-3-2022 • సంపుటి:7 • సంచిక:37 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

ఫాల్గుణమాసం, బుధవారం, తిథి: పాడ్యమి, సా.7.43 వరకు, నక్షత్రం: ఉత్తరఫల్గుణి, ఉ.2.22 నుంచి రేపు ఉ.4.20 వరకు, వర్జ్యం: మ.1.18-3.00 వరకు, దుర్ముహూర్తం: లేదు, రాహుకాలం: మ.12.27-1.55 వరకు

## కంగారు పెడుతున్న జలుబు, దగ్గు, వైరల్ జ్వరాలు

హెచ్3ఎన్2 కొవిడ్ మాదిరిగా వ్యాపిస్తోంది..

ప్రజలంతా జాగ్రత్తలు తీసుకోండి

ఢిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ గులేరియా



న్యూఢిల్లీ, మార్చి 7: వేసవికాలంలో అడుగుపెడుతున్న సమయంలో జలుబు, దగ్గు, వైరల్ జ్వరాలు ప్రజలను కంగారు ..మిగతా 2లో

## ఉక్రెయిన్ యుద్ధాన్ని నడిపిస్తోంది అదృశ్య హస్తం కాదు.. అమెరికానే..



మాస్కో, మార్చి 7: ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమై ఏడాది దాటింది. అయినా ఆ యుద్ధం ముగిసే సూచనలు మాత్రం కనబడటం లేదు. ఈ క్రమంలోనే యుద్ధాన్ని ఓ అదృశ్య హస్తం నడిపిస్తోందని చైనా ఆరోపించింది. అయితే, అది అదృశ్య హస్తం కాదని, అమెరికా హస్తమని రష్యా తాజాగా పేర్కొంది. ఈ విషయాన్ని చైనా విదేశాంగ మంత్రి చమత్కారంగా చెప్పినట్లు ..మిగతా 2లో

# మళ్లీ గెలిచేది మేమే..



మరిన్ని సీఐఐ సదస్సులు నిర్వహిస్తాం

పెట్టుబడులకు రాష్ట్రంలో అద్భుత వాతావరణం

లైఫ్ సైన్సెస్ రంగంలో విస్తృత అవకాశాలు

2013తో పోలిస్తే రెట్టింపైన పెట్టుబడులు

దేశానికే హైదరాబాద్ మొబిలిటీ కేంద్రంగా మారుతుంది

మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్

పెట్టుబడిదారులకు ప్రోత్సాహం బాగుంది

భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల

హైదరాబాద్, మార్చి 7 (మనం న్యూస్): వ్యాపారులు, పెట్టుబడులకు రాష్ట్రంలో అద్భుతమైన వాతావరణం ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఇటీవల బయో ఏషియా సదస్సు విజయవంతంగా నిర్వహించుకున్నాం అని తెలిపారు. మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం.. మరిన్ని సీఐఐ సదస్సులు నిర్వహిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. బేగంపేటలో ఏర్పాటు చేసిన సీఐఐ తెలంగాణ వార్షిక సమావేశానికి మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. లైఫ్ సైన్సెస్ రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. 2013తో పోలిస్తే రాష్ట్రంలో పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. 2030 నాటికి 250 బిలియన్ డాలర్లు సాధించాలనే లక్ష్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరానికి ఎన్నో అనుకూలతలు, బలాలు ఉన్నాయి. 9 బిలియన్ టీకాలు హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తయ్యే టీకాల్లో 50శాతం హైదరాబాద్లోనే తయారు అవుతున్నాయని తెలిపారు. ప్రపంచంలో అతిపెద్ద స్టెంట్ తయారీ కేంద్రం మన డివైజెస్ పార్కులోనే ..మిగతా 2లో

## మహిళలకు రూ.750 కోట్ల వడ్డీలేని రుణాలు

నేడు తొర్రూర్‌లో 20 వేల మంది మహిళలతో కేటీఆర్ భారీ బహిరంగ సభ 2



## అన్ని రంగాల్లోనూ నారీశక్తి..

ఎయిర్‌ఫోర్స్ కెప్టెన్‌గా షాలిజా ధామి

వాయుసేన చరిత్రలో తొలిసారి..

న్యూఢిల్లీ: సైన్యంలో మహిళలు రాణించడమంటే సామాన్యమైన విషయం కాదు. కానీ ఇప్పుడు అది చిన్న విషయంగా మారిపోతోంది. ఎందుకంటే మహిళలు ఇప్పుడు త్రివిధ దళాల్లో కీలకపాత్ర పోషిస్తున్నారు. గతంలో వివిధ భారత సైనిక దళాలలో పురుషులు మాత్రమే ముందుండే మహిళలు త్రివిధదళాలలో ఉన్నప్పటికీ ప్రత్యక్ష యుద్ధరంగంలో క్రియాశీలక పాత్రలో ఉండేవారు కాదు. ఇప్పుడు త్రివిధ దళాల్లో తమ శక్తి యుక్తులను నిరూపించుకుంటూ పురుషులకు దీటుగా సత్తా చాటుతున్నారు. షాలిజా ధామి చరిత్ర సృష్టించనుంది. ఎయిర్ ఫోర్స్ ఫ్రంట్ లైన్ కంబాట్ ..మిగతా 2లో



## మోదీ సమక్షంలో ఇద్దరు సీఎంల ప్రమాణస్వీకారం

మేఘాలయ సీఎంగా రెండోసారి సంగ్మా

నాగాలాండ్ సీఎంగా నెఫ్యూ రియో రికార్డ్..

నాగా చరిత్రలో తొలి మహిళా మంత్రి

షిల్లాంగ్, మార్చి 7: ఈశాన్య రాష్ట్రాలైన మేఘాలయ, నాగాలాండ్‌ల ముఖ్యమంత్రులు మంగళవారం నాడు ప్రధాని మోదీ సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. మేఘాలయ సీఎంగా సంగ్మా, నాగాలాండ్ సీఎంగా నెఫ్యూ రియో రికార్డు సృష్టించారు. మేఘాలయలో నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్పీపీ) అధినేత కాన్రాడ్ కె.సంగ్మా వరుసగా రెండోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణం ..మిగతా 2లో



## నా తండ్రికి ఏదైనా జరిగితే.. ఎవర్నీ వదలను..!

లాలూ కుమార్తె రోహిణీ ఆచార్య

పాట్నా, మార్చి 7: రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఉద్యోగాలు ఇప్పించేందుకు కొంతమంది అభ్యర్థుల నుంచి భూములు తీసుకున్నారన్న అభియోగాలపై నమోదైన కేసులో ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సీబీఐ విచారణను ఎదుర్కొంటున్నారు. మంగళవారం దర్యాప్తు సంస్థ ఆయన్ను ప్రశ్నించింది. దీనిపై లాలూ కుమార్తె రోహిణీ ఆచార్య ట్విటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తన తండ్రిని నిరంతరం వేధిస్తున్నారని, ఆయనకు ఏదైనా జరిగితే ఎవర్నీ వదలనని హెచ్చరించారు. ఈ మేరకు వరుస ట్వీట్లు ..మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్లపై పోరాటానికి సన్నద్ధం కావాలి



పట్టుదల ఉంటే చాలు.. డబ్బులు వాటంతటఅవే వస్తాయి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్, మార్చి 7 (మనం న్యూస్): మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల కల్పనకు కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలన్న పోరాటానికి సన్నద్ధం కావాలని బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. మంగళవారం మల్లారెడ్డి విద్యాసంస్థల్లో నిర్వహించిన మహిళా దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాటి మహిళలకు ఏదైనా చేయడాన్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. తనకన్నా ముందు తరం మహిళలు స్వాతంత్ర్యం కోసం పోరాడారని, తన తరంలోని మహిళలు ..మిగతా 2లో

## యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః




మహిళలు అన్నిరంగాల్లో పురోగమించిన నాడే సంపూర్ణ దేశాభివృద్ధి

మహిళల అభ్యున్నతి, సాధికారతే మా లక్ష్యం

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, మార్చి 7 (మనం న్యూస్): సమాజంలో సగభాగమైన మహిళలు అన్ని రంగాల్లో పురోగమించిన నాడే దేశాభివృద్ధి సంపూర్ణమవుతుందని ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు అన్నారు. 'యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః' అనే ఆర్యోక్తికి అనుగుణంగా సామాజిక విలువలను మరింతగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. అంతర్జాతీయ మహిళా ..మిగతా 2లో



## మా క్షిపణులను కూలిస్తే ఊరుకోం..

అదే జరిగితే మాపై యుద్ధం ప్రకటించినట్లే

ఉత్తర కొరియా ప్రకటన

ప్యాంగ్యాంగ్: ఉత్తరకొరియా మరోసారి అమెరికాకు తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. తాము పరీక్షించే క్షిపణులను కూల్చివేస్తే సహించేది లేదని తేల్చిచెప్పింది. దానిని తమపై యుద్ధంగా భావిస్తామని పేర్కొంది. అమెరికా-దక్షిణ కొరియా సంయుక్త యుద్ధవిన్యాసాలను ప్యాంగ్యాంగ్ తప్పుబట్టింది. ఈ మేరకు ఉత్తరకొరియా అధినేత కిమ్జోంగ్ ఉన్ సోదరి, దేశంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళ కిమ్ యో జోంగ్ ఈ మేరకు హెచ్చరికలు ..మిగతా 2లో

## రాష్ట్ర ప్రభుత్వం మెట్రోరైళ్ల పొడిగింపును అడ్డుకుంది

కేంద్రాన్ని విమర్శించే హక్కు బీఆర్ఎస్‌కు లేదు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 7 (మనం న్యూస్): కేంద్రాన్ని విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే లేఖలు రాసినా ఎందుకు స్పందించలేదని ..మిగతా 2లో

## మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి



మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

హైదరాబాద్, మార్చి 7 (మనం న్యూస్): మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని మహిళ కమిషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు గ్రామ రెవెన్యూలో ఉన్న కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ..మిగతా 2లో




## అరుణ్ పిళ్లై ఎమ్మెల్సీ కవితకు బినామీ..

రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న ఈడీ 2



## కల్యాణ ఏర్పాట్లు షురూ..!

భద్రాద్రి రామయ్య ఆలయంలో వేడుకగా వసంతోత్సవం.. 2

మంచిమాట

నీ అంగీకారం లేకుండా నీ ఆత్మగౌరవాన్ని ఎవ్వరూ తగ్గించలేరు.

శుభోదయం



## శాసన మండలికి ఎమ్మెల్యే కోటా బీఆర్ఎస్ అభ్యర్థులు వీరే!

హైదరాబాద్, మార్చి 7 (మనం న్యూస్): తెలంగాణ శాసన మండలికి ఎమ్మెల్యే కోటా అభ్యర్థులను బీఆర్ఎస్ ప్రకటించింది. అభ్యర్థులుగా దేశపతి శ్రీనివాస్, నవీన్ కుమార్, చల్లా వెంకట్రామిరెడ్డి పేర్లను సీఎం కేసీఆర్ ఖరారు చేశారు. అభ్యర్థులు ఈనెల 9న నామినేషన్ వేయాలని సీఎం సూచించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని ..మిగతా 2లో




## నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కలకలం..

విజిలెన్స్ విచారణకు ఆదేశించిన కమిషనర్ 2

## ప్రపంచ యవనికపై తెలంగాణ టూరిజం..!

బెర్లిన్ వరల్డ్ టూరిజం ఎగ్జిబిషన్‌లో స్టాల్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ 2



## ఉక్రెయిన్ యుద్ధాన్ని నడిపిస్తోంది అదృశ్య హస్తం కాదు.. అమెరికానే..

(మొదటిపేజీ తరువాయి)

క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వెల్లడించారు. ఈ యుద్ధం ముగియాలని అమెరికా కోరుకోవడం లేదని.. ఈ యుద్ధాన్ని కొనసాగించాలని కోరుకుంటోందని.. ప్రతీదీ చేస్తోందని, ఇది కనిపించే హస్తమేనని ఆయన పేర్కొన్నారు. అమెరికా, దాని మిత్రదేశాలు ఉక్రెయిన్‌ను యుద్ధం చేయడానికి పావుగా ఉపయోగించుకుంటున్నాయని మాస్కో పదేపదే ప్రకటించింది. ఈ కథనాన్ని ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమ దేశాలు వాటిని కొట్టిపారేశాయి. రష్యా ఆక్రమణలకు వ్యతిరేకంగా కీవ్ పోరాడుతోందని వెల్లడించాయి. చైనా కాల్పుల విరమణ చొరవను ప్రస్తావిస్తూ.. పెస్కోవ్ మాట్లాడుతూ, మాస్కో బీజింగ్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, అటువంటి శక్తివంతమైన దేశానికి ప్రపంచ సమస్యలపై గొంతు వినిపించడం సహజమని అన్నారు. చైనా విదేశాంగ మంత్రి కిన్ గ్యాంగ్ ఇటీవల మాట్లాడుతూ.. ఈ వివాదం మరింత కాలం కొనసాగేలా, అది తీవ్రంగా మారేలా ఒక అదృశ్య హస్తం నడిపిస్తున్నట్లు కనిపిస్తోందన్నారు.

## కంగారు పెడుతున్న జలుబు, దగ్గు, వైరల్ జ్వరాలు

(మొదటిపేజీ తరువాయి)

పెడుతున్నాయి. కొవిడ్ తరహా లక్షణాలున్న ఈ ఇన్‌ఫ్లుయెంజా కేసులు గత కొంతకాలంగా పెరుగుతున్నాయి. ఈ ఇన్‌ఫ్లుయెంజా కేసులకు హెచ్3ఎన్2 వైరస్ రకం కారణం. ప్రస్తుతం ఈ కేసుల పెరుగుదలపై దిల్లీ ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా స్పందించారు. ఈ ఫ్లూ తుంపర్ల రూపంలో కొవిడ్ మాదిరిగా వ్యాపిస్తుందని, ప్రతి ఏడాది ఈ సమయంలో వైరస్‌లో ఉత్పరివర్తనలు చోటుచేసుకుంటాయని వెల్లడించారు. ప్రస్తుతం పండగల సీజన్ కావడంతో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మరీ ముఖ్యంగా వృద్ధులు, ఇతర అనారోగ్యాలతో బాధపడేవారు మరింత జాగ్రత్త వహించాలన్నారు.

**పెరుగుతున్న ఫ్లూ కేసులు.. ఈ పనులు చేయొద్దు..!**

'హెచ్1ఎన్1 వైరస్ వల్ల గతంలో ఒక మహమ్మారిని చవిచూశాం. ఇప్పుడు దానికి సంబంధించిన సాధారణ వేరియంటే హెచ్3ఎన్2. దానిలో స్వల్పస్థాయిలో ఉత్పరివర్తనలు చోటుచేసుకోవడంతో ప్రస్తుతం ఎక్కువ కేసులు కనిపిస్తున్నాయి. రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు సులభంగా దీని ప్రభావానికి గురవుతున్నారు' అని వెల్లడించారు. అయితే ఆసుపత్రిలో చేరికలు భారీ స్థాయిలో లేకపోవడంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కేసులు పెరగడానికి గల రెండు కారణాలు వెల్లడించారు. ఈ సమయంలో వాతావరణంలో వచ్చే మార్పులు, అలాగే కొవిడ్ కేసులు తగ్గుముఖం పట్టినప్పటి నుంచి రద్దీ ప్రదేశాల్లో ప్రజలు మాస్కులు ధరించకపోవడం ఇందుకు కారణమన్నారు.

**ఫ్లూ లక్షణాలివే..**

గత రెండు మూడు నెలలుగా ఈ ఫ్లూ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇతర సబ్ టైప్‌లతో పోల్చితే ఈ 'హెచ్3ఎన్2' రకం ఎక్కువగా ప్రభావం చూపుతోంది. దీని ప్రధాన లక్షణాలు.. ఎడతెరపి లేని దగ్గు, జ్వరం. దీంతో పాటు శ్వాస పీల్చుకోవడంలో సమస్యలు, వికారం, వాంతులు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, విరేచనాలు.

## మోదీ సమక్షంలో ఇద్దరు సీఎంల ప్రమాణస్వీకారం

(మొదటిపేజీ తరువాయి)



చేశారు. రాజ్‌భవన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఫాగు చౌహాన్.. సంగ్మా చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు, కేంద్ర హోంమం త్రి అమిత్ షా, భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తదితరులు హాజరయ్యారు. సంగ్మాతో పాటు మరో 11 మంది ఎమ్మెల్యేలు కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో ఎన్పీపీ పార్టీకి చెందిన ఏడుగురు, యూడీపీ నుంచి ఇద్దరు, బీజేపీ నుంచి ఒకరు, హెచ్ఎస్పీడీపీ నుంచి ఒక ఎమ్మెల్యే ఉన్నారు. ఇటీవల జరిగిన మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్పీపీ 26 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవత రించిన విషయం తెలిసిందే. అయితే 60 స్థానాలున్న మేఘాలయ అసెంబ్లీ లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజార్టీ లభించలేదు. దీంతో బీజేపీ, యూడీపీ వంటి మిత్రపక్షాలతో కలిసి కాన్రాడ్ సంగ్మా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

**నాగా చరిత్రలో తొలి మహిళా మంత్రి**

ఈశాన్య రాష్ట్రం నాగాలాండ్ ముఖ్యమంత్రిగా ఎన్డీపీపీ నేత నెఫ్యూ రియో వరుసగా ఐదోసారి ప్రమాణస్వీకారం చేశారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో గవర్నర్ లా గణేశన్ ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో పాటు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తదితరులు హాజరయ్యారు. రియోతో పాటు పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. సోషల్ మీడియా ద్వారా ప్రధాని మోదీ సహా ఎంతో మంది అభిమానుల ను సంపాదించుకున్న నాగాలాండ్ బీజేపీ అధ్యక్షుడు తెమ్జెన్ ఇమ్నా అలోంగ్‌కు కేబినెట్‌లో మరోసారి చోటు దక్కింది.

**'తొలి' మహిళకు.. మంత్రి బాధ్యతలు**

ఇక.. ఈ ఎన్నికలు నాగాలాండ్‌లో సరికొత్త చరిత్రను లిఖించిన విషయం తెలిసిందే. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఇద్దరు మహిళలు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. అందులో ఒకరైన సల్హౌతునో క్రుసెను మంత్రి వర్గంలోకి తీసుకోవడం విశేషం. ఎన్డీపీపీ పార్టీ తరఫున విజయం సాధించిన ఆమె.. నేడు కేబినెట్ మంత్రిగా ప్రమాణం చేశారు.

## నా తండ్రికి ఏదైనా జరిగితే.. ఎవర్నీ వదలను..!

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. 'తన తండ్రిని వేధిస్తోన్న తీరు సరికాదు. ఇవన్నీ గుర్తుంటాయి. సమయం అన్నింటికంటే శక్తివంతమైంది. ఆయనకు ఢిల్లీలోని పీఠాన్ని కదిలించే శక్తి ఇప్పటికీ ఉంది' అని అన్నారు. అలాగే సహనానికి కూడా హద్దు ఉంటుందని, దాన్ని కూడా పరీక్షిస్తున్నారంటూ మండి పడ్డారు. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలో యూపీఏ హయాంలో లాలూ రైల్వే మంత్రిగా ఉన్నారు. ఈ క్రమంలోనే 2008-09 మధ్య రైల్వే ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరగ్గా.. కొందరు అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు వారి నుంచి లాలూ కుటుంబం భూములు, ఇతర ఆస్తులను లంచంగా తీసుకున్నట్లు వచ్చిన ఆరోపణలపై గతంలో సీబీఐ కేసు నమోదుచేసింది. దానిపై లాలూ, ఆయన సతీమణి రబ్రీదేవిని రెండు రోజులు సీబీఐ విచారించింది. ఇదిలా ఉంటే.. సింగపూర్‌లో విజయవంతంగా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స అనంతరం లాలూ ప్రసాద్ ఇటీవలే స్వదేశానికి తిరిగొచ్చారు. రోహిణినే ఆయనకు కిడ్నీ దానం చేశారు.

## మళ్లీ గెలిచేది మేమే..

(మొదటిపేజీ తరువాయి)



ఉందన్నారు. తెలంగాణలో అతి పెద్ద మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేశాం. దేశానికే హైదరాబాద్ మొబిలిటీ కేంద్రంగా మారుతుందని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

**హైదరాబాద్ అత్యుత్తమ వేదిక..**

ఫార్మా పరిశ్రమలకు ఒకే చోట అత్యుత్తమ వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సుల్తాన్పూర్ వద్ద అతిపెద్ద మెడికల్ డివైజెస్ పార్కు ఏర్పాటు చేశామని తెలిపారు. లైఫ్ సైన్సెస్తో పాటు టెక్నాలజీ రంగానికి హైదరాబాద్ అత్యుత్తమ వేదికగా మారిందన్నారు. ప్రైవేటురంగంలో ఉపగ్రహాల తయారీ మొట్టమొదటగా హైదరాబాద్లోనే జరిగింది. ప్రయివేటుగా రాకెట్ లాంచింగ్ చేసిన స్కైరూట్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. డ్రోన్ల ద్వారా ఔషధాలు సరఫరా చేసే వినూత్న కార్యక్రమం చేపట్టామని చెప్పారు.

**హైదరాబాద్‌లో ప్రపంచ ప్రసిద్ధ సంస్థలు..**

ప్రపంచ ప్రసిద్ధ సంస్థలు హైదరాబాద్లో తమ కేంద్రాలను ఏర్పాటు చేశాయని కేటీఆర్ గుర్తు చేశారు. అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, అడోబ్ వంటి సంస్థలు హైదరాబాద్లో అతి పెద్ద ప్రాంగణాలు ఏర్పాటు చేసుకున్నాయని వివరించారు. విభిన్న కంపెనీలు మాత్రమే కాదు.. విభిన్నమైన ఆచారాలు, ఆహారం కూడా హైదరాబాద్లో కనిపిస్తాయన్నారు.

**ఎలక్ట్రిక్ వాహన రంగంలో విప్లవాత్మక మార్పులు..**

ఎలక్ట్రిక్ వాహన రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని కేటీఆర్ తెలిపారు. ముందుచూపుతో ఈవీ, బ్యాటరీల తయారీ రంగంలో పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. తెలంగాణ పత్తికి దేశంలో మంచి డిమాండ్ ఏర్పడిందన్నారు. టెక్స్‌టైల్ రంగంలోనూ పెట్టుబడులకు విస్తృత పరిధి ఉందన్నారు. భారీ స్థాయిలో కాకతీయ టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్ సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. ఫాక్స్‌కాన్ సంస్థకు 200 ఎకరాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. హైదరాబాద్ చుట్టూ ఉండే పరిశ్రమలకు నీటి సమస్య కూడా లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

**విదేశీ కంపెనీలకు గమ్యస్థానంగా దక్షిణాది: సుచిత్ర ఎల్ల**

తెలంగాణకు పెట్టుబడుల కోసం మంత్రి కేటీఆర్ కృషి చేస్తున్నారని భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్ల అన్నారు. రాష్ట్రం సాధిస్తున్న వృద్ధి వల్లే పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. పెట్టుబడిదారులకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహం బాగుందన్నారు. ''రాష్ట్రంలో టీఎస్ ఐపాస్ ద్వారా సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం బాగుంది. ఆవిష్కరణలను ప్రోత్సహించే టీ హబ్ మంచి ఆలోచన. పునరుత్పాదక రంగంలో పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. విదేశీ కంపెనీలకు దక్షిణాది రాష్ట్రాలు గమ్యస్థానంగా ఉన్నాయి'' అని సుచిత్ర ఎల్ల చెప్పారు.

# మహిళలకు రూ.750 కోట్ల వడ్డీలేని రుణాలు

హైదరాబాద్, మార్చి 7 (మనం న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు పట్టణంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనంతరం తొర్రూరు పట్టణ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో కేటీఆర్ సమీక్షించనున్నారు. ఆ తర్వాత 20 వేల మంది మహిళలతో భారీ బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడనున్నారు. అలాగే అదే రోజు మహిళా దినోత్సవ కానుకగా రూ.750 కోట్ల వడ్డీలేని రుణాలను చెక్కుల రూపంలో మహిళలకు అందజేయనున్నారు. అలాగే కేటీఆర్ డ్వాక్రా మహిళలకు అభయ హస్తం డబ్బులు అందించనున్నారు. ఈ సభ ఏర్పాట్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తొర్రూరులో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కేటీఆర్ కు స్వాగతం పలికేందుకు బైక్ ర్యాలీ, పలు ప్రారంభోత్సవ వేదికలను పరిశీలించారు. అనంతరం పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో ఏర్పాట్లపై చర్చించారు. అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ఎర్రబెల్లి హెలిప్యాడ్, బహిరంగ సభ స్థలం, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. కేటీఆర్ సభను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

(మొదటిపేజీ తరువాయి)

మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకొస్తే అన్ని రంగాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. మహిళల విజయం వెనకాల కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం షీటీంలను ఏర్పాటు చేసిందని వెల్లడించారు. మహిళ కమిషన్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించడం కోసం 181 హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రతి మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అవసరం లేని విషయాలను సోషల్ మీడియాలో చూసి జీవితాలను నాశనం చేసుకోవడం బాధాకరం ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు సైబర్ క్రైం పెరుగుతుందని ముఖ పరిచయాలు లేని వ్యక్తులకు తమ వ్యక్తి గత వివరాలను పంపించవద్దని సూచించారు. ప్రతి ముగ్గురు మహిళలో ఒక మహిళా వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. మహిళలు విద్య, ఉద్యోగ పరంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి లక్ష్మి కందకట్ల, కళాశాల డైరెక్టర్ రోహిత్ కందకట్ల, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలత, అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్ శ్రీనివాస్రెడ్డి, హెచ్ఆర్ చందన, ఏవో రవికిరణ్రెడ్డి, వాణి, డీన్స్, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాసన మండలికి ఎమ్మెల్యే కోటా బీఆర్ఎస్ అభ్యర్థులు వీరే!

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి ప్రశాంత్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆదేశించారు. ఈ సందర్భంగా చల్లా వెంకట్రామిరెడ్డి ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ కోటాలో నామినేట్ అయ్యే ఇద్దరి పేర్లు కేబినెట్ భేటీ తర్వాత ప్రకటించాలని నిర్ణయించినట్టు సమాచారం.

## అరుణ్ పిళ్లై ఎమ్మెల్సీ కవితకు బినామీ..

**న్యూఢిల్లీ, మార్చి 7:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన అరుణ్ పిళ్లై 17 పేజీల రిమాండ్ రిపోర్టులో ఈడీ కీలక విషయాలు వెల్లడించింది. ఎమ్మెల్సీ కవితకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో అరుణ్ పిళ్లై అన్నీ తానై వ్యవహరించాడని పేర్కొంది. ''సౌత్ గ్రూప్‌లో ఎమ్మెల్సీ కవిత, అరబిందో ఫార్మా ప్రమోటర్ శరత్ రెడ్డితోపాటు వైకాపా ఎంపీ మాగుంట కుమారుడు రాఘవ ఉన్నారు. సౌత్‌గ్రూప్ ప్రతినిధులుగా అరుణ్ పిళ్లై, అభిషేక్, బుచ్చిబాబు ఉన్నారు. కవితకు లబ్ధి కోసం ఆరుణ్ పిళ్లై అన్నీ తానై వ్యవహరించారు. ఆప్ నేతలు, సౌత్ గ్రూప్ వ్యక్తులకు మధ్య పిళ్లై సయోధ్య కుదిర్చారు. ఆప్ నేతలకు రూ.100 కోట్లు ఇచ్చినట్లు పిళ్లై దర్యాప్తులో అంగీకరించారు. రూ.100 కోట్లు పెట్టుబడి పెట్టి రూ.292 కోట్లు సంపాదించారు. తాను కవిత బినామీ అని అరుణ్ విచారణలో పలు మార్లు చెప్పారు. ఇదే విషయాన్ని మరి కొందరు కూడా చెప్పారు. మద్యం విధానం రూపకల్పనలో అతడు కీలక పాత్ర పోషించారు. 12శాతం లాభం చేకూర్చడంలోనూ ఆయన పాత్ర ఉంది'' అని ఈడీ తన రిపోర్టులో పేర్కొంది. సౌత్‌గ్రూప్ వ్యక్తుల సంస్థలన్నీ కలిసి రూ.3,500 కోట్ల వ్యాపారం చేశాయని ఈడీ తెలిపింది. 12శాతం లాభంగా రూ.420కోట్లు వస్తే అంతా పంచుకున్నారని పేర్కొంది.

## ప్రపంచ యవనికపై తెలంగాణ టూరిజం..!

బెర్లిన్, మార్చి 7: జర్మనీ రాజధాని బెర్లిన్‌లోని ఐటీబీ బెర్లిన్ ఇంటర్నేషనల్ టూరిజం అండ్ కల్చర్ ఎగ్జిబిషన్‌లో తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు.. రాష్ట్రంలోని టూరిజం ప్రాంతాల విశిష్టతను తెలిపేలా.. అంతర్జాతీయ టూరిజం అండ్ కల్చర్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ వారసత్వ సంపద రామప్ప దేవాలయం, బుద్ధవనం, తెలంగాణలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను ప్రదర్శించారు. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ జర్మనీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను తెలంగాణ టూరిజం స్టాల్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్గౌడ్ మాట్లాడుతూ బెర్లిన్‌లోని ఇంటర్నేషనల్ టూరిజం అండ్ కల్చర్ ఎగ్జిబిషన్లో తెలంగాణ టూరిజం స్టాల్ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుందన్నారు. ఎగ్జిబిషన్‌లో 180 దేశాలకు చెందిన పర్యాటక, సాంస్కృతిక సంస్థలు పాల్గొంటున్నాయని మంత్రి తెలిపారు. తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రదేశాలు ఎన్నో ఉన్నాయని, వాటికి సరైన ప్రమోషన్ను కల్పిస్తూ ద్వారా తెలంగాణకు విదేశీ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నామన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ పర్యాటక పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే పలు ప్రపంచ స్థాయి వేదికలపై తెలంగాణ టూరిజం ప్రమోషన్ను నిర్వహించామన్నారు. తెలంగాణ రాష్ట్రం టూరిజం హబ్గా ఇప్పటికే పలు టూరిజం సంస్థలు గుర్తించి అవార్డులు అందిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్, జర్మనీలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ రావు, ఇండియా టూరిజం సెక్రెటరీ అరవింద్ సింగ్, తెలంగాణ టూరిజం ఎండీ మనోహర్, జర్మనీలోని తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కలకలం..





హైదరాబాద్, మార్చి 7 (మనం న్యూస్): జీహెచ్ఎంసీలో నకిలీ జనన, మరణ ధ్రువపత్రాల అంశం కలకలం సృష్టిస్తోంది. సరైన ఆధారాలు లేకుండానే జారీ చేసిన 31వేల జనన, మరణ ధ్రువపత్రాలను బల్దియా నిలిపివేయటం సంచలనంగా మారింది. అధికారుల చర్యలు, ప్రభుత్వ ఉదాసీనతతో జనన, మరణ ధ్రువపత్రాలు గ్రేటర్ హైదరాబాద్‌లో వ్యాపారంగా మారాయని విపక్షాలు మండిపడుతున్నాయి. మరో వైపు వేలాది జనన, మరణ ధ్రువపత్రాలు బ్లాక్లో పెట్టడంతో అందులో సరైన ధ్రువపత్రాలు పెట్టిన వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈనేపథ్యంలో నకిలీ జనన, మరణ ధ్రువపత్రాలపై జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్ కుమార్ విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. ఇవాళ సెలవు కావడంతో రేపటి నుంచి విచారణ చేపట్టనున్నట్టు జీహెచ్ఎంసీ ఏవీడీఎం డైరెక్టర్ ప్రకాశ్రెడ్డి తెలిపారు. హైదరాబాద్ జంట నగరాల్లో జన్మిస్తున్న, మరణించిన వారి వివరాలను ఎప్పటికప్పుడు జీహెచ్ఎంసీలో అసిస్టెంట్ మెడికల్ అండ్ హెల్త్ అధికారుల పరిధిలో హెల్త్ అసిస్టెంట్లు నమోదు చేయడం, ధ్రువపత్రాలు జారీ చేయడం చేస్తుంటారు. అయితే, వీరు పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేయకపోవడంతో అసలు మొదలైంది. బ్లాక్లో పెట్టిన ధ్రువీకరణ పత్రాల వారు సపోర్టింగ్ డాక్యుమెంట్లు ఆన్లైన్లో అప్లోడ్ చేస్తే వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అన్ బ్లాక్ చేసి వెంటనే ధ్రువీకరణ పత్రాలు అందిస్తామని జీహెచ్ఎంసీ కమిషన్ తెలిపారు.

## కల్యాణ ఏర్పాట్లు షురూ..!



భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్): భద్రాద్రి సీతారామస్వామి సన్నిధిలో వసంతోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ నెల 30న జరగనున్న సీతారాముల కల్యాణోత్సవానికి ముందు ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా మంగళవారం నుంచి స్వామివారి కల్యాణోత్సవం పనులను ఆలయ అర్చకులు శ్రీకారం చుట్టారు. వేడుకల్లో భాగంగా రోలు, రోకలికి పూజలు చేశారు. అనంతరం ముత్తయిదువులు పసుపు కొమ్ములు దంచి పసుపు తయారు చేయడంతో పాటు కల్యాణ తలంబ్రాలు కలిపారు. అనంతరం బేడా మండపంలో స్వామివారిని పెండ్లి కుమారునిగా ముస్తాబు చేసి ఉత్సవ మూర్తులకు వసంతాలు చల్లి ఘనంగా డోలోత్సవం, వసంతోత్సవం వేడుకగా నిర్వహించారు. ఈ నెల 30న జరిగే సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ పనులను దేవస్థాన అర్చకులు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. మొదట ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా ఉత్తర ద్వారం వద్దకు తీసుకుని వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితులు, మహిళలు పసుపు దంచి కల్యాణ పనులను ప్రారంభించారు. పసుపు, కుంకుమ, గులాలు, అత్తరులు, సుగంధ ద్రవ్యాలతో భక్తులు కల్యాణ తలంబ్రాలు కలిపారు. అశేష భక్త జనంతో ఉత్తర ద్వారా వద్ద రామనామ స్మరణల ఆలయం మార్మోగింది.

## మా క్షిపణులను కూలిస్తే ఊరుకోం..

(మొదటిపేజీ తరువాయి)

జారీ చేసినట్లు కేసీఎన్ఏ వార్తా సంస్థ వెల్లడించింది. ప్యాంగ్యాంగ్ వ్యూహాత్మక పరీక్షలకు వ్యతిరేకంగా అమెరికా సైన్యం చేపట్టే చర్యలను యుద్ధ ప్రకటనగా భావిస్తామని పేర్కొంది. తాము అవసరమైతే పసిఫిక్ మహాసముద్రంలోకి మరిన్ని క్షిపణులను ప్రయోగించగలమని కిమ్ యో జోంగ్ హెచ్చరించారు. మరోవైపు ఉత్తరకొరియా విదేశాంగ శాఖ మీడియా విభాగం కూడా అమెరికాపై ఆరోపణలు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. బి-52 బాంబర్లతో అమెరికా నిర్వహించే యుద్ధ విన్యాసాలు పరిస్థితిని మరింత ఎగదోస్తున్నాయని పేర్కొంది. అమెరికా-దక్షిణ కొరియా దేశాలు క్షేత్రస్థాయిలో కూడా యుద్ధ విన్యాసాలకు ప్రయత్నాలు చేస్తోందన్నారు. పసిఫిక్ సముద్రం జపాన్ లేదా అమెరికా సొత్తుకాదని ఉత్తరకొరియా పేర్కొంది.

## అన్ని రంగాల్లోనూ నారీశక్తి..

(మొదటిపేజీ తరువాయి)

యూనిట్‌కి మహిళా అధికారిగా రానున్నారు. భారత వైమానిక దళం పాశ్చాత్య సెక్టార్లోని ఫ్రంట్ లైన్ కంబాట్ యూనిట్కు నాయకత్వం వహించనున్నారు. ఈ మేరకు గ్రూప్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు షాలిజా ధామి. ఈ సందర్భంగా షాలిజా ధామి ఎంపిక మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం కానుంది. ఐఏఎఫ్ చరిత్రలో మొట్ట మొదటిసారిగా ఒక మహిళా అధికారికి ఫ్రంట్ లైన్ కంబాట్ యూనిట్‌కు ఎంపిక చేయడం విశేషం. ఆమె అసాధారణమైన ప్రతిభకు, పట్టుదలకు, నిబద్ధతకు దక్కిన గౌరవం అని చెప్పక తప్పదు. ఈ నెల ప్రారంభంలో సైన్యం మొదటిసారిగా కమాండ్ పాత్రలకు మహిళా అధికారులను కేటాయించడం ప్రారంభించింది. వీరిలో దాదాపు 50 మంది ఫార్వర్డ్‌తో సహా కార్యాచరణ ప్రాంతాల్లో యూనిట్లకు చీఫ్‌లుగా వ్యవహరిస్తారు. ఇది ఉత్తర, తూర్పు కమాండ్లలో జరుగుతుంది. ఇక గ్రూప్ కెప్టెన్ ధామి 2003లో హెలికాప్టర్ పైలట్గా నియమితులయ్యారు. 2,800 గంటలకు పైగా విమానాన్ని నడిపిన అనుభవం కలిగి ఉన్నారు షాలిజా దామ. క్వాలిఫైడ్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా ఉన్నారు. ఆమె వెస్టర్న్ సెక్టార్లోని హెలికాప్టర్ యూనిట్‌కు ఫ్లైట్ కమాండర్‌గా పని చేశారు. ఐఏఎఫ్‌లో గ్రూప్ కెప్టెన్ ఆర్మీలో కల్నల్‌తో సమానం.

## యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః

(మొదటిపేజీ తరువాయి)

దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. పురుషుడితో సమానంగా అవకాశాలను అందిపుచ్చుకుంటూ విభిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వమైన విజయాలు నారీశక్తిని చాటుతున్నాయని సీఎం అన్నారు. స్త్రీ శక్తికి చాటే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మహిళాసాధికారతను సంపూర్ణంగా సాధించేందుకు, వారి గౌరవాన్ని పెంపొందిస్తూ, స్త్రీజనోద్ధరణే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు పరుస్తున్నదన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులైన మహిళలకు ప్రత్యేక సెలవును మంజూరు చేసి మహిళలను సమున్నతంగా గౌరవించుకుంటున్నామని పేర్కొన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో మహిళల అభ్యున్నతి, సాధికారతే లక్ష్యంగా వారి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకాలతో తెలంగాణ రాష్ట్రం మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతున్నదని సీఎం తెలిపారు. ఆడబిడ్డ తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుంచి ఆ బిడ్డ జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివాహం, వికాసం, సాధికారత లక్ష్యంగా గొప్ప పథకాలను అమలు చేస్తూ ఆడబిడ్డను కంటికి రెప్పలా రాష్ట్ర ప్రభుత్వం కాపాడుకుంటున్నదని సీఎం వివరించారు. మహిళా సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థవంతమైన కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం వివరించారు.

## మహిళా రిజర్వేషన్లపై పోరాటానికి సన్నద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని, ఇప్పుడు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం పోరాటం చేసేందుకు సన్నద్ధం అవ్వాలని చెప్పారు. ఈ మహిళా రిజర్వేషన్ పోరాటాన్ని తాను ముందుకు తీసుకెళ్లానని, భవిష్యత్తు మహిళా తరానికి మీరేం చేస్తారో ఆలోచించుకోవాలన్నారు. లింగ సమానత్వంతో పాటు మహిళలకు, పురుషులకు సమానమైన వేతనాలు, పని గంటలు ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ మహిళా దినోత్సవం వచ్చిందని కవిత వివరించారు. కానీ.. మన దేశంలో అసమానతలు ఇంకా అలాగే ఉన్నాయని, సమానత్వం ఇంకా రాలేదని చెప్పారు. సమానమైన వేతనాల కోసం ఆడపిల్లలు డిమాండ్ చేయాలన్నారు. మహిళా విద్యార్థులందరూ ఆయా కంపెనీలు ఇచ్చే జీతాలను అధ్యయనం చేయాలని, పురుషులకు ఇచ్చే జీతాలతో సమానంగా తమకు ఇవ్వాలని డిమాండ్ చేయాలని సూచించారు. ఇక్కడి నుంచే మార్పు మొదలు కావాలన్నారు. చదువుకోవడం, ఉద్యోగం చేయడం అనే పద్ధతి ఇప్పుడు పాతగా అయిపోయిందని.. ఉద్యోగం చేసి, అనుభవం గడించి మనమే ఒక పరిశ్రమ స్థాపించి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించాలన్న పద్ధతి రావాలని అభిప్రాయపడ్డారు. బహుళజాతి సంస్థల్లో ఉద్యోగం చేద్దామన్న ఆలోచన కాకుండా.. మనమే ఒక బహుళ జాతి సంస్థను ఎందుకు పెట్టకూడదన్న ఆలోచన చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈరోజు ఉన్న సాంకేతికత, అవకాశాల నేపథ్యంలో.. పట్టుదల ఉంటే చాలని, డబ్బులు వాటంతట అవే వస్తాయని కవిత పేర్కొన్నారు. ఐడియాలుంటే.. సహాయం చేసేందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఒక ఐడియాతో వస్తే.. మార్గ నిర్దేశం చేయడానికి, వనరులు సమకూర్చడానికి టీ-వర్క్స్, టీ-హబ్ వంటివి అన్ని రకాల మద్దతు అందిస్తాయన్నారు. ఆడపిల్లలు స్మార్ట్గా ఉండడమే కాదు, స్మార్ట్ ఫోన్లా ఉండాలన్నారు. జీవితంలోకి ఎవరు కావాలో వాళ్ళని మాత్రమే రానివ్వాలని, నెగెటివ్ వ్యక్తులను రానివ్వకూడదని తెలిపారు. మన మనసు ఏది చెప్తే అదే చేయాలని అన్నారు. ఎవరైనా కామెంట్ చేస్తే, నవ్వి వాళ్లను విస్మరించాలని.. సోషల్ మీడియాలో ఎవరైనా వేధిస్తే, వారి ఖాతాలను తొలగించే విధానం రావాలని ఎమ్మెల్సీ కవిత ఆకాంక్షించారు.

## రాష్ట్ర ప్రభుత్వం మెట్రో రైళ్ల పొడిగింపును అడ్డుకుంది

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. సీఎంకు కిషన్‌రెడ్డి 12అంశాలపై లేఖాస్త్రాలు సంధించారు. యాదాద్రి వరకు రెండో దశ ఎంఎంటీఎస్ పనులకు సహకరించాలని, ఎంజీబీఎస్ నుంచి ఫలకునుమా వరకు మెట్రో రైలు విస్తరణ పనులు ప్రారంభించాలని కోరారు. సైనిక స్కూల్, సైన్స్ సిటీ కోసం భూమి కేటాయించాలని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజ్ఞప్తి చేశారు. రైల్వేల పురోగతికి సహకరించాలని లేఖలో పేర్కొన్నారు. హైదరాబాద్ మెట్రో నిర్మాణానికి కేంద్రం రూ.1,250 కోట్లు విడుదల చేసిందని, ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు మెట్రో డీపీఆర్ మంజూరైందని వెల్లడించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఎల్అండ్‌టీ మధ్య ఒప్పందం జరిగినా రాష్ట్ర ప్రభుత్వం మెట్రో రైళ్ల పొడిగింపును అడ్డుకుందని ఆరోపించారు. ఫలకునుమా వరకు రావాల్సిన మెట్రోను అఫ్జల్‌గంజ్ వద్దే ఆపారని, పాతబస్తీకి మెట్రో రాకుండా అన్యాయం చేశారని మండిపడ్డారు. రాజకీయాల కోసం భాజపాని విమ ర్శించండి కానీ, పెండింగ్ ప్రాజెక్టు పనులకు కేంద్రానికి సహకరించాలని కోరారు. అబద్ధాలకు మంత్రి కేటీఆర్ మారు పేరని, మసిపూసి మారేడుకాయ చేస్తారని విమర్శించారు. దళిత విద్యార్థుల జాబితా కేంద్రానికి ఇవ్వకపోవడంతో ఈ విద్యాసంవత్సరం వారికి ఇవ్వాల్సిన స్కాలర్ షిప్స్ అందకుండా రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇదే ప్రభుత్వం కొనసాగితే తెలంగాణకు నష్టం జరుగుతుందని తెలంగాణ సమాజం గుర్తించాలన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై తెలంగాణ ప్రభుత్వానికి రాసిన లేఖలకు తిరిగి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. లేఖలు రాస్తే రిప్లై ఇచ్చే సంస్కారం కేసీఆర్కు లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను కప్పిపుచ్చుకుని.. గొంతు చించుకుంటే లాభం లేదన్నారు.

# ఘనంగా హోలీ పండుగ వేడుకలు




సూర్యాపేట, తిరుమలగిరి, జాజిరెడ్డిగూడెం, నాగారం: హోలీ పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లా టీఎన్జీవో నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్‌లకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపి రంగులు పూశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారులు సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సూర్యాపేట కార్యదర్శి డాక్టర్ బట్టు గోపి, టీఎన్జీవోస్ జిల్లా నాయకులు బచ్చలకురి శ్రీనాథ్, కే శేఖర్, రమేష్, గోపి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరిలో............**

తిరుమలగిరి మండల కేంద్రంలో హోలీ పండుగను ఘనంగా మంగళవారం జరుపుకున్నారు. చిన్న పెద తేడా లేకుండా ఒకరికి ఒకరు రంగులు పూసుకొని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ పండుగ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం, జిల్లా చాటర్ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీధర్, లైన్స్‌క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్,కోశాధికారి డాక్టర్ సురేష్‌కుమార్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, డాక్టర్ నాగానందు, డాక్టర్ విజయేందర్, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ రమేష్, గణేష్, టి.లక్ష్మణ్,పి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

**సూర్యాపేట...**

సూర్యాపేట పట్టణంలోని 9వ వార్డులో మంగళవారం వార్డు ప్రజలతో హోలీ సంబరాలను సూర్యాపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణశ్రీనివాస్ దంపతులు జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పక్షాన హోలీ పండుగు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ రసాయనిక రంగులు కాకుండా అర్గానిక్ రంగులను వాడి ఆరోగ్యాలతో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, వార్డు డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు సూర్యాపేట ప్రజలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**జాజిరెడ్డిగూడెంలో..........**

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో హోలీ పండుగ వేడుకలను



ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్య యాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్‌లు మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

**నాగారంలో............**

హోలీ పండుగ సందర్భంగా నాగారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం చిన్నారులు, పెద్దలు మతాలకు అతీతంగా అందరూ కలిసి ఉత్సాహంగా హోలీ పండుగను జరుపుకున్నారు. మండల కేంద్రంలో తిరుమలగిరి మార్కెట్ మాజీ ఛైర్మన్ గుండగాని అంబయ్య యువకులతో కలిసి రంగులను వెదజల్లుకొని మండల ప్రజలకు హోలీ శుభాకంక్షలు తెలిపారు. ఈహోలీ పండుగ జీవితాల్లో రంగులు విరజిమ్మతు కొత్తకాంతులు తేవాలన్నారు. ఈకార్యక్రమంలో చిప్పలపల్లి రాములు, ఉపేందర్, గద్దల సైదులు, మల్లేష్, పరుశరాములు, ఆవుల శ్రీకాంత్, శ్రీను, పృధ్వీ,



చిన్నారులు, మస్వీక, అనిరుద్, అన్విక, అనికేత్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి నిరంజన్ రెడ్డిని పరామర్శించిన మంత్రి హరీష్ రావు



వనపర్తి, మార్చి 7, మనం ప్రతినిధి: హైటెక్ సిటీ యశోద హాస్పిటల్‌లో భుజానికి మైనర్ సర్జరీ జరిగి చికిత్స చేయించుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిని ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పరామర్శించారని వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సర్పంచ్ అన్నెం శిరీషాకు సేవానందిని అవార్డు



హుజూర్‌నగర్,మార్చి7,మనంన్యూస్: మండల పరిధిలోని వేపల సింగారం గ్రామ సర్పంచ్ అన్నెం శిరీషాకు మహిళ విశిష్ట కీర్తి పురస్కారం 2023 అవార్డును అందుకున్నారు. సోమవారం హైదరాబాదులోని రవీంద్ర భారతి తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన మహిళ విశిష్ట పురస్కారం 2023వ సంవత్సరం సేవనందిని అవార్డును రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ వకులాపురం కృష్ణమోహన్, సీనినటి మంజూభార్గవి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గ్రామపం చాయితీని అభివృద్ధి పదంలో నడిపించడంతో పాటు కరోన కాలంలో 60రోజుల పాటు గ్రామస్థుల సహకారంతో నిరుపేద కుటుంబాలకు ఉచిత అన్నదానం, నిత్యావసర సరుకులు పంపిణీ చేసినందుకు సేవనందిని అవార్డు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తార అకాడమీ సంస్థ చైర్మన్ సంకె రాజేష్, సిని, టెలివిజన్ ప్రముఖులు రోజారమణి, వైవిజయ, శరోని లౌన్, రాగిణి, దివ్యవాణి, ప్రీతినిగమ్, రాజేశ్వరి, రమేష్‌బాబు, శ్వేతకిరణ్, పలువురు సిని, టివి నటులు, నృత్య కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**- తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటాలి**

**- ఎఐసిసి సభ్యులు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్**



కరీంనగర్, మార్చి 7 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎఐసిసి సభ్యులు, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలకు పిలుపునిచ్చారు. బహిరంగ సభను విజయవంతం చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటాలన్నారు. డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, ఇతర కాంగ్రెస్ నేతలతో కలిసి బహిరంగ సభ సన్నాహక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని హుజురాబాద్, హుస్నాబాద్, మానకొండూర్, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి, నియోజకవర్గాల్లో విజయవంతంగా పూర్తి చేసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర ఈ నెల 9న కరీంనగర్ నియోజకవర్గంలో జరగనున్న నేపథ్యంలో సాయంత్రం నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. సోనియా గాంధీ ఈ అంబేద్కర్ స్టేడియం నుండి తెలంగాణకు అనుకూలంగా ప్రకటన చేసి, పార్లమెంటులో అన్ని పార్టీలను ఒప్పించి ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఇచ్చారన్నారు. ఈ సభకు చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ బగెల్ , మాజీ ముఖ్య మంత్రులు, తెలంగాణ ఇంచార్జి మాణిక్ రావు టక్రే, కొప్పుల రాజు, రోహిత్ చౌదరి, జై రామ్ రమేష్, ఏఐసిసి సభ్యులు, ఏఐసీసీ నాయకులు, పిసిసి సభ్యులు, పీసీసీ నాయకులు, మాజీ మంత్రులు ,మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు ,అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పొన్నం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సిరిసిల్ల రాజయ్య,నగరకాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి నాయకులు వైద్యుల అంజన్ కుమార్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు పడాల రాహుల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్, బీసీ సెల్ అధ్యక్షులు పులి అంజనేయులు గౌడ్, ఎస్ టి సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్ ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, నగర కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అఖిల్, నిహాల్, పోరండ్ల రమేష్ పాల్గొన్నారు.

## హోలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

**కరీంనగర్ కలెక్టర్ కర్ణన్**



కరీంనగర్ బ్యూరో, మార్చి 7 (మనం న్యూస్): హోలీ పండగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కరీంనగర్ కలెక్టర్ ఆర్వి.కర్ణన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులతో కలిసి ఒకరికొకరు రంగులు పూసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కర్ణన్, సిపి సుబ్బారాయుడు, రెవిన్యూ శాఖ అధికారులతో కలిసి సరదాగా నృత్యాలు చేస్తూ రంగుల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి స్నేహపూర్వక వాతావరణంలో సహజమైన రంగులను వాడి హోలీ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ హోలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని అన్నారు. జిల్లా ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, జివి.శ్యాంప్రసాద్ లాల్, జడ్పీ సీఈవో ప్రియాంక, జిల్లా అధికారులు, పోలీస్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో శ్రీ నృసింహ సేవావాహిని



భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్) : భద్రాద్రి రామయ్య పెళ్ళికొడుకు ఉత్సవం ,అంగరంగ వైభవంగా జరిగినది. రాష్ట్ర నలుమూ లలు నుండి ఎంతో మంది భక్తులు గోటి తలం బ్రాలతో కాలినడకన భద్రాద్రి వస్తున్నారని తెలిసి వారికి సంస్థ ఆధ్వర్యంలో సేవలాందించాలనే ఉదేశ్యం తో సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు శ్రీ నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో ఉచితంగా ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ,మంచినీరు,మజ్జిగ అందజేయడం జరిగినది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని తలచి ప్రతి నిత్యం అనేక సేవాకార్యక్రమాలను సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే స్వామిని పెళ్ళికొడుకు గా ముస్తాబు కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చేటువంటి భక్తులకు సేవలను అందించాలనే ఉదేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు కృష్ణ చైతన్య స్వామి సంస్థ సభ్యులు శ్రీధర్ స్వామి, సతీష్, ప్రభాకర్ సురేష్ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఇంత చక్కని సేవలను అందించిన శ్రీ నృసింహ సేవావాహిని బృందాన్ని పలువురు అభినందించారు.

## అమ్ము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో.. ఘనంగా హోలీ వేడుకలు



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 7 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అమ్ము స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు, బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి సుజాతరెడ్డి ఆధ్వర్యంలో హోలీ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని జ్యోతినగర్‌లో మహిళలు, విద్యార్థినులతో కలిసి రంగులు చల్లుకుంటూ హోలీ సంబరాలు జరుపుకున్నారు. హోలీ పర్వదినం సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ నిర్వహించిన బైక్ ర్యాలీ సందర్భంగా సుజాతరెడ్డి సంజయ్‌కు వీరతిలకం దిద్ది హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సంజయ్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలో నిర్వహించిన హోలీ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన హోలీ సంబరాలు




తిమ్మాపూర్, మార్చి7 (మనం న్యూస్): రంగుల కేళీ హోలీ పండుగను కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో మంగళవారం ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. కులమతాలు, చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అందరూ కలిసి స్నేహపూర్వక వాతావరణంలో ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని వీధులు జన సమూహాలు, వివిధ రకాల రంగులతో నిండిపోయాయి. యువతీ,యువకులు, చిన్నారుల కేరింతలతో ఒకరిపై ఒకరు రంగు రంగుల కలర్లు వెదజల్లుతూ అలాయి బలాయి.. ఆలింగనం చేసుకుంటూ, స్వీట్లు తినిపిస్తూ, ఆనందోత్సవాలతో హోలీ పండగ సంబరాలు జరుపుకొన్నారు.

## రహదారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి..

**- పంట పొలాలకు వెళ్ళడానికి ఇబ్బంది పడుకున్న 300మంది రైతులు**

**- న్యాయం చేయాలని తహసీల్దార్‌కు వినతి**



కొణిజర్ల, మార్చి 7 (మనం న్యూస్) : కొనిజర్ల మండలం తుమ్మలపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 70, 71 లో గత 150 సంవత్సరాల నుండి, 300 మంది రైతులు డొంక రోడ్లు ఏర్పాటు చేసుకొని వారి వారి పంట పొలాలకు వెళుతున్నారు. ఈ యొక్క రైతులు అందరికి 25 సంవత్సరాల క్రితం ఉపాధి హామీ పథకం కింద మట్టి తోలించుకొని దారిని ఏర్పాటు చేసుకున్నారు .కానీ గత ఆరు నెలల క్రితం ఓ రైతు ఏకంగా పంట పొలాలకు వెళ్లే రహదారిని [illegible] ఆక్రమించి చుట్టూ బౌండరి రాళ్ల పతి భూమి నాదని రైతులను పంట పొలాలకు వెళ్ళనివ్వకుండ రైతులని అడ్డుకుంటూ రైతులుకు దారి ఆక్రమించిన వారికి ఏ సంబంధం లేకపోయినా, ఆ దారి తనదని అడ్డుకొని ఆ రోడ్డుకు అడ్డంగా ఫెన్సింగ్ రాళ్లు బాతించి రైతులకు ఇబ్బంది కలిగించుతున్నాడు. గత 25 సంవత్సరాల క్రితం ఈ గుండ్ల కృష్ణయ్య ఉపాధి హామీ పథకంలో మట్టిని తోలించటం లో ముందు ఉండి దారిని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ కొంతమంది నాయకులు చెప్పిన మాటలు విని 300 మంది రైతులకు ఇబ్బంది కలిగించే విధంగా దారికి అడ్డుగా ఫెన్సింగ్ రాళ్లు బాతి రైతులను నానా విధాలుగా ఇబ్బందులు పెడుతున్నారని వాపోతున్నారు . గత సంవత్సరంలో రైతులు అందరు కలిసి రెండు లక్షల రూపాయలను వెచ్చించి ,అదే దారికి మట్టిని తొలగించడం జరిగింది. దీనికి కూడా ఆక్రమించిన రైతు స్వయంగా తానే దగ్గరుండి ఈ మట్టిని తోలించటం జరిగింది. 300 మంది రైతులను ఈ విధంగా ఇబ్బంది పడటం ఎంతవరకు సమంజసమని వాపోయారు. ఈ విషయంలో కొణిజర్ల తాసిల్దార్ కి రైతులందరూ వెళ్లి ఒక వినతి పత్రం అందించారు, దానికి స్పందించిన తాసిల్దార్ సర్వేర్ ని పంపించి సర్వే నిర్వహిస్తామని తెలిపారు. కావున అధికారులు వెంటనే స్పందించి ఆక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

## సూర్యక్షేత్రాన్ని సందర్శించిన మలేషియా దేశస్తులు

జాజిరెడ్డిగూడెం, మార్చి07(మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామ శివారులోని అఖండ జ్యోతి స్వారూప శ్రీ సూర్యానారాయణస్వామి క్షేత్రాన్ని మంగళవారం మలేషియా దేశస్తులు సందర్శించారు. ఈమేరకు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ఆలయ విశిష్టతలను అడిగి తెలుసుకున్నారు.



ఈసందర్భంగా వారికి క్షేత్ర వ్యవస్థాపకులు జనార్ధన్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆర్చకులు, మలేషియా దేశస్తులు పాల్గొన్నారు.

## అందరినీ ఏకం చేసేదే హోలీ పర్వదినం

**-మంత్రి గంగుల కమలాకర్**

**- హోలీ వేడుకల్లో ఆనందంగా స్టెప్పులు వేసిన మంత్రి**



కరీంనగర్ బ్యూరో, మార్చి 7 (మనం న్యూస్): కుల, మత, రాజకీయ విబేధాలు అనే తారతమ్యాలను దూరం చేసి అందరినీ ఏకం చేసేదే హోలీ పర్వదినమని రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో జరిగిన హోలీ వేడుకల్లో ఆయన ఆనందోత్సహాల మధ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి రంగులు చల్లుకుంటూ, డిజె పాటలకు స్టెప్పులు వేసి ఉత్సాహాన్ని నింపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలు కలిసి ఆనందంగా జరుపుకునే పర్వదినం హోలీ అన్నారు.ఎలాంటి తారతమ్యాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ప్రశాంత వాతావర ణంలో హోలి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు.

## భక్తి శ్రద్ధల మధ్య రాములోరికి.. వసంతోత్సవం.. డోలోత్సవం..



ఇల్లందకుంట, మార్చి 7 (మనం న్యూస్): అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో హోలీ పండుగ సందర్భంగా రాములోరికి డోలోత్సవం, వసంతోత్సవాలను మంగళవారం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులను గ్రామ దేవాలయం నుండి ఊరేగింపుగా సన్నాయి మేళ తాళాల మధ్య ప్రధాన ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు,



వంశీధరచార్యుల మంత్రోచ్ఛారణల మధ్య ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని స్వామి వారిపై భక్తులపై వసంతాన్ని చల్లి హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తదనంతరం భారీగా హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి తిరిగి స్వామివార్లను ప్రధాన దేవాలయం నుండి గ్రామ దేవాలయానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఆలయంలో ఉమ్మడి లక్షణాచారి కళ బృందం ఆలకించిన భక్తి గీతాలు భక్తులను అలరించాయి.

## ఆనందోత్సాహాల హోలీ.... కలర్‌ఫుల్ జోష్

**- కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్‌లు సాంప్రదాయ రంగులతో హోలీ సంబరాలు**

**- హోలీ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్**



నాగర్‌కర్నూల్, మార్చి 7, మనం న్యూస్: కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ క్యాంపు ఆఫీస్‌లో హోలీ వేడుకలు చూడముచ్చటగా సాగాయి. జిల్లా ఎస్పీ కే మనోహర్, అడిషనల్ కలెక్టర్ మోతిలాల్ సభావట్, వివిధ శాఖల సిబ్బంది, చిన్నారులు తరలివచ్చి సంప్రదాయ రంగులు చల్లుకొని వేడుకలు నిర్వహించారు. ఆప్యాయతతో ఒకరినొకరు పలకరించుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్యాంప్ ఆఫీస్ ప్రాంగణం కలర్ఫుల్ జ్యూస్‌తో సంచరించుకుంది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లోకి అత్యధిక ప్రాధాన్యత ఉందన్నారు. రంగులతో ఈ ఉత్సవాన్ని ఇలా జరుపుకోవడం ద్వారా ప్రేమ సౌభాగ్యాలు కలుగుతాయని నమ్మకం ఉందన్నారు. జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ సప్తరంగులవలె ప్రతి ఒక్కరి జీవితం ఆనందంగా అష్ట ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. మత కుల విద్వేషాలు లేకుండా ప్రేమ అనురాగవులతో ఉంటూ సంతోషంగా గడపాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ వేడుకల్లో చిన్నారులు వివిధ వర్గాల ప్రజలు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో యువకులు ,మహిళలు ,ఉదోగులు,ప్రజలు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



# సహజ రంగులతో హోలీ కేరింతలు



జిడబ్ల్యూఎంసీ, మార్చి 7, మనం న్యూస్ : మహా నగర ప్రజలందరికి గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి హోళీ పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బందుమిత్రులతో ప్రజలు ఆనందంగా పండుగ జరుపుకోవాలని, వయస్సుతో సంబంధం లేకుండా చిన్నారుల నుంచి పెద్దల వరకు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంతోషంగా జరుపుకునే హోళీ పండగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించిన మేయర్, రసాయనాలు లేని రంగులు ఉపయోగించాలని అన్నారు. చెడుపై విజయమే హోళీ పండగ ముఖ్య ఉద్దేశమని, కామదహనం అనంతరం జరుపుకునే ఈ పండగ ప్రజలందరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని మేయర్ ఆకాంక్షించారు.

### జనగామలో....

హోళీ పండుగను పురస్కరించుకుని జనగామ జిల్లా వ్యాప్తంగా ఊరువాడలు రంగుల మయంగా మారాయి. సహజ రంగులతో హోళీ పండుగ నిర్వహించుకోవాలని ప్రభుత్వ నిబంధనలను పాటించి చిన్నారులు యువకులు, వీధులు వాడలు తిరుగుతూ హ్యాపీ హోళీ అంటూ నినాదాలు చేస్తూ గుంపులు గుంపులుగా ఊరేగింపు చేశారు. జనగామ జిల్లా కేంద్రంలో జ్యోతి నగర్, జిఎంఆర్ కాలనీ ప్రజలు ఒకే వద్దకు చేరుకుని కేరింతలు చేస్తూ హోళీ సంబరాలు నిర్వహించుకున్నారు. జనగామ జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో డీజే పాటలతో జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలుపుతూ చౌరస్తా వద్ద సంబురాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా ఉన్నతాధికారులకు జనగామ ప్రజలకు హోళీ శుభాకాంక్షలు తెలిపారు. వారం రోజులుగా కోలల ఆటలు ఆడి పౌర్ణమి సందర్భంగా సోమవారం రాత్రి కామ దహనం చేసి ఇంటింటికి దహన విభూతిని పంచారు. కామ దహనం చేసిన విభూతిని నుదటి పై తిలకంగా రాసుకుంటే ఆయురారోగ్యంగా ఉంటారని నమ్మకంతో నాటి నుండి వస్తున్న సాంప్రదాయమని పెద్దలు చెప్తుంటారు. హోళీ సంబరాలు అనంతరం ఊరువాడ కాలనీవాసులు బంధుమిత్రులతో విందు భోజనాలు ఆటపాటలతో



గడిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు కాలనీవాసులు చిన్నారులు పెద్దలు పాల్గొన్నారు.

### వరంగల్ హోళీ శుభాకాంక్షలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...

రాష్ట్ర ప్రజలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హోళీ శుభాకాంక్షలు తెలిపారు. వసంత ఋతువు ఆగమనానికి సంకేతం, రంగులు లేని లోకం లేదు, లోకంలో లేని రంగులూ లేవు అందుకు ప్రతీకగా జరుపుకునే పండగే హోళీ. మనిషి జీవితం రాగ రంజితంగా, సప్తవర్ణ శోభితంగా ఉండాలన్నది సందేశం. ఈ సందేశాన్ని ప్రజలు స్వీకరిస్తూ, రసాయనాలు లేని రంగులతో హోళీ జరుపుకోవాలని మంత్రి ప్రజలకు సూచించారు. సీఎం కెసిఆర్ పాలనలో ప్రజలంతా సంతోషంగా జీవించాలని మంత్రి ఎర్రబెల్లి ఆకాంక్షించారు.

### బాలసముద్రంలో....



అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ లోని ఆనంద నిలయం బాలికల హస్టల్, ఆదర్శ దివ్యాంగుల బాలికల ఆశ్రయము నందు పిల్లలతో హోళి సంబురాలు నిర్వహించారు. పిల్లలకు రంగులు పూస్తూ ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతిలో కాముని పున్నమి కి (హోళి) ఒక ప్రత్యేకత ఉన్నదని అన్నారు, ప్రతి పండుగ విష్టిత పిల్లలకు తెలియాలని అన్నారు రసాయనాలు లేని హెర్బల్ రంగులని వినియోగించి అన్ని రంగుల కలబోత ఎంత అందంగా ఉంటుందో ప్రతి ఒక్కరి జీవితం అంతా అందంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటూ సంతోషముగా హోళి పండుగ జరుపుకోవాలని, అనాధ, దివ్యాంగులైన ఈ పిల్లలకు పండుగ సంతోషము దక్కాలని ఈ పండుగ ఇక్కడ జరిపామని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, సిబ్బంది పాల్గొన్నారు.

### వరంగల్ టౌన్‌లో....

తిమ్మాపూర్ క్రాస్ లో గల న్యూ లైఫ్ అనాధ



ఆశ్రమంలో పిల్లలతో హోళీ వేడుకలను మనం స్వచ్ఛంద సంస్థ జరుపుకుంది. ఈ సందర్భంగా మనం స్వచ్ఛంద సంస్థ వరంగల్ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సహజ రంగులతో తయారు చేసిన సురక్షితమైన హోళీ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ఆశ్రమంలో పిల్లలు తామే స్వయంగా ఈ రంగులను తయారు చేసారన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని అందరు ఆర్గానిక్ కలర్స్ (సహజ రంగులు) వాడలన్నారు. ఈ రంగుల తయారీకి ఆకుకూరలు, కూరగాయలతో వాడినట్లు తెలియచేశారు. ఇలా చేయడం వల్ల వాతావరణం కలుషితం కాకుండా, ఎటువంటి చర్మ రోగాలు రాకుండా ఉంటుందని తెలియజేశారు. ఇందుకుగాను వారిని ప్రశంసిస్తూ వారికి కావాల్సిన నిత్యవసర వస్తువులు స్వీట్లు అందజేసినారు. ఈ కార్యక్రమంలో మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ రాజేంద్ర ప్రసాద్, సభ్యులు నాగరాజు, శైలేష్, అభిలాష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### లింగాల ఘనపురంలో....



మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో ఘనంగా హోలీ సంబరాలు మతాలకు అతీతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పూర్వ విద్యార్థులు హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

### స్టేషన్ ఘన్‌పూర్‌లో....

స్టేషన్ ఘన్పూర్ మండలంలో పలు గ్రామాలలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ అధికారులు సైతం తమ కార్యాలయంలో హోలీ సంబరాలు జరుపుకున్నారు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు చిన్న పిల్లలతో సహా పెద్దవారు శ్రీ సంబరాలలో రంగులు పూసుకొని హోలీ హోలీల రంగా కేళీ అంటూ పాటలు పాడుతూ తమ స్నేహితులతో సంబరాలు జరుపుకున్నారు. మోడల్ కాలనీలో



చిన్నారులు హోలీ సంబరాలు జరుపుకొని అందరూ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు.

### పర్వతగిరిలో....



రంగుల రంగేళి హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని పర్వతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శిలు, కోశాధికారి ఆధ్వర్యంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులు ఒకరినొకరు రంగులు చల్లుకొని హోలీ వేడుకలు జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం రాత్రి కామ దహనం అనంతరం మంగళవారం ఉదయం చిన్నారులు, పెద్దలు, యువకులు, మహిళలు రంగులు చల్లుకొని హోలీ పర్వదిన సంబరాలు నిర్వహించారు. స్థానికులు నేతలతో అధికారులతో కలిసి రంగులు పూసుకున్నారు.

### కాజీపేటలో....



కాజీపేట పట్టణంలో, గ్రామాలలో యువత ఉత్సాహంగా హోలీ ఆట ఆడుకున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎంతో ఉత్సాహంగా రంగురంగుల కలర్లతో రంగు పూసుకుంటూ హోలీ జరుపుకున్నారు. చిన్న పెద్ద, పేద ధనికనే తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా వీధులలో పరుగులు తీస్తూ ఒకరికొకరు రంగులు చల్లుకోవడం కనిపించినది. ఉదయమే స్నేహితులు వారి యొక్క స్నేహితుల ఇండ్లలోకి వెళ్లి నిద్ర లేవక ముందే రంగు పోయడం ఎంతో ఉత్సాహం అనిపించింది. హోలీ పండుగను యువత, పెద్దవారు, పిల్లలు అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.

# అతివలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

- అన్నింటా ఆడ బిడ్డలకే అగ్ర తాంబులం
- శిశువు నుంచి వృద్ధురాలి దాకా సంక్షేమ కార్యక్రమాలు
- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం పార్లమెంట్ లో పోరాటం
- తెలంగాణాలో మహిళలకు పెరిగిన గౌరవం
- మహిళలకు ఎంపీ నామ నాగేశ్వరరావు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

ఖమ్మం, మార్చి 7 (మనం బ్యూరో) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడ ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. కేసీఆర్ ప్రభుత్వం అతివలకు అన్ని విధాలా అండగా ఉంటూ ప్రతి పథకంలోను మహిళలకు అగ్ర తాంబులం ఇస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపుతూ ఆర్థిక స్వాలంబన కలిగిస్తున్నదని అన్నారు. విద్య, వైద్యం, ఆర్థిక, సామాజిక, సంక్షేమం, రాజకీయ తదితర రంగాల్లో మహిళలకు ప్రథమ ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని బీఆర్ఎస్ ఎంతోకాలంగా పార్లమెంట్ లో పోరాడుతుందని నామ గుర్తు చేశారు. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్, ఒంటరి మహిళల పింఛన్, వితంతు పింఛన్, బీడీ కార్మికుల పింఛన్, ఆరోగ్య లక్ష్మీ, కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి, న్యూట్రేషన్ కిట్లు,ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు మహిళల పేరిట అమలు చేస్తున్నారని అన్నారు. శిశువు నుంచి వృద్ధురాలి దాకా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. 9 ఏళ్ల కేసీఆర్ పాలనలో అన్నింటా ఆడ బిడ్డలకే అధిక ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో దాదాపు రూ.1300 కోట్ల మేర పంపిణీకి చర్యలు తీసుకున్నారని అన్నారు.నేడు కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా అన్ని అంశాల్లో తెలంగాణ మహిళలు ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహిళలకు మరింత గౌరవం పెరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా మహిళల కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని నామ పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆడ బిడ్డలకు కానుకగా వడ్డీ లేని రుణాలను అందజేస్తుందన్నారు. ఇందుకోసం రూ.750 కోట్లను విడుదల చేయడం సీఎంకు మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఈ పథకం వల్ల 4,31,025 మహిళా సంఘాలకు సంబంధించి 46,10,504 మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందన్నారు. కేసీఆర్ పాలనలో మహిళలు, మహిళా సంఘాలు స్వయం సమృద్ధిని సాధిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అందులో భాగంగానే తాజాగా 'ఆరోగ్య మహిళ ' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈనెల 8న ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. ఏడాదిలో 4 లక్షల మంది గర్భిణీలకు ప్రయోజనం చేకూరేలా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను ఏప్రిల్ నుంచి పంపిణీ చేయనున్నారని చెప్పారు. ఏ పథకమైనా మహిళల పేరిటనే ప్రభుత్వం అందిస్తున్నదని నామ పేర్కొన్నారు.


### నేడు 100 మంది మహిళలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ : ఎంపీ నామ

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో 100 మంది మహిళలకు ప్రత్యేకించి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీ క్యాంప్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన లో తెలిపింది. ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజక వర్గాలకు చెందిన మహిళా లబ్ధిదారులకు ఈ చెక్కులు అందించడం జరుగుతుందని పేర్కొంది. మహిళా లబ్ధిదారులంతా సకాలంలో కార్యక్రమానికి హాజరై చెక్కులు స్వీకరించాలని క్యాంప్ ఆఫీసు కోరింది.

# దిగ్గజ మహిళా లీడర్లతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్న క్వాలీజీల్

ఎన్జీఓస్ కాలనీ, మార్చి 7, మనం న్యూస్: మహిళా నిపుణులను టెక్నాలజీలో చేర్చడం ద్వారా వైవిధ్యం, సమానత్వం మరియు సమగ్రతలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివద్ధి చెందుతున్న స్వతంత్ర డిజిటల్ నాణ్యత ఇంజనీరింగ్ సేవల కంపెనీలలో ఒకట్కైన, డల్లాస్, టెక్సాస్‌లో ప్రధాన కార్యాలయం ఉన్న యూఎస్‌కు చెందిన క్వాలీజీల్, తమ సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ ప్లాట్‌ఫారమ్ డిజిటల్ సొల్యూషన్‌ల కోసం క్వాలిటీ ఇంజనీరింగ్‌ను కనుగొంటుంది, నిర్వహిస్తుంది, సేవలందిస్తుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల యొక్క సహకారాన్ని గుర్తించి, క్వాలిజీల్‌లో వైవిధ్యం, సమానత్వం మరియు సమగ్రతను ప్రోత్సహించడానికి, విభిన్న వత్తులలో నిష్ణాతుల్కైన దిగ్గజ మహిళలతో ముఖాముఖి చర్చలను సంస్థ ఏర్పాటు చేసింది. మహిళా దినోత్సం సందర్భంగా కొనసాగుతున్న వేడుకలో భాగంగా, సంస్థ వ్యక్తిగత అభివద్ధి కార్యక్రమాల ద్వారా విద్య, ఆత్మరక్షణ మరియు సాధికారతపై దష్టి సారించే బహుళ కార్యకలాపాలను ప్లాన్ చేసింది. క్యారమ్, చెస్, ఇండోర్ గోల్ఫ్ వినోద పుస్తకాలతో ల్కైబ్రరీ, ఇండోర్ గేమ్‌ల కోసం స్పోర్ట్స్ కార్నర్ వంటివి ఏర్పాటు చేశారు. 80 మందికి పైగా హాజరైన మహిళా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించిన వారిలో ప్రముఖ మహిళా నిపుణులు ముఖ్య అతిథి, మనీషా సబూ (డెలివరీ హెడ్ - ఇన్ఫోసిస్, ప్రెసిడెంట్ - హైసియా, గవర్నింగ్ బోర్డ్ మెంబర్, బిబిసిఐటి), డాక్టర్ షబ్నం బక్షి (గైనకాలజిస్ట్ ప్రసూతి వైద్యురాలు) పద్మిని రాజన్, ఓపెన్‌టెక్స్ట్‌లో క్లౌడ్ సర్వీసెస్ డ్కెరెక్టర్. క్వాలీజీల్‌లో అడ్వ్కెజర్, లీడ్ (ఆపరేషన్స్ హెడ్) మధు మూర్తి రోణంకి, సీఈఓ-క్వాలిజీల్ ప్రదీప్ గోవిందసామి, క్వాలీజీల్ ప్రాసెస్ హెడ్ సుష్మా ముదిగొండ కూడా తమ టీమ్‌ను ఉద్దేశించి ప్రసంగించారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని క్వాలీజీల్ ప్రాసెస్ హెడ్ సుష్మా ముదిగొండ మాట్లాడుతూ ''మేము సహాయక వాతావరణాన్ని పని చేయడానికి సంతోషకరమైన ప్రదేశాన్ని అందిస్తాము, కెరీర్ వద్ధిని సులభతరం చేస్తాము. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నుండి కొలాబరేటివ్ ఇంటెలిజెన్స్ వరకు సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న పురోగతి కారణంగా కొత్త ఉద్యోగాలు సష్టించ బడుతున్నాయి, మహిళలు ఈ ప్రయాణంలో భాగం కావాలని మేము కోరుకుంటు న్నాము. అమ్మాయిలు, మహిళలు స్టెమ్ (ఎస్‌టిఇఎమ్) గురించి పరిజ్ఞానం అవసరమయ్యే కెరీర్‌లను ఎంచుకోవాలని మేము విశ్వసిస్తున్నాము, తద్వారా వారు ఉన్నత స్థానాలను ఆక్రమించగలరు, బోర్డ్‌రూమ్ చర్చలలో భాగం కాగలరు, దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకా రులుగా మారగలరు.'' క్వాలీజీల్ సలహాదారు, లీడ్ (ఆపరేషన్స్ హెడ్) మధు మూర్తి రోణంకి మీడియాతో మాట్లాడుతూ ''మహిళా ఇంజనీర్లు విభిన్నమైన నేపథ్యాల నుండి వచ్చారని మాకు తెలుసు మా నియామక వ్యూహంలో మేము




దీనిని తప్పనిసరిగా గుర్తిస్తాము వైవిధ్యం, సమానత్వం, సమగ్రతకు మా సంస్థ లోతైన నిబద్ధతను పంచుకుంటుంది. క్వాలీజీల్ వ్యాపారం మరియు సమాజాన్ని మరింత కలుపుకొని, ప్రభావ ఆధారితంగా చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. క్వాలీజీల్‌లో మేము ప్రారంభించిన కొన్ని కార్యకలాపాలు ఇండివిడ్యువల్ డెవలప్‌మెంట్ ప్లాన్ (ఐడిపి) గా ఉంటాయి, ఇది డైనమిక్ వ్యాపార వాతావరణానికి అనుగుణంగా ఉద్యోగులు తమ సాంకేతిక పురోగతిని మెరుగుపరచడంలో సహాయపడు తుంది మేము ప్రొఫెషనల్ యొక్క మొత్తం వద్ధికి, ఉత్పాదకతను పెంపొందించడానికి సాఫ్ట్ స్కిల్ శిక్షణపై కూడా దష్టి సారిస్తాము.

మనీషా సబూ మాట్లాడుతూ, ఇక్కడ ఉన్న మనం ఎంతో భాగ్యవంతులం, మన పుట్టుకే చాలా గొప్పది, భారతదేశంలో ప్రతిరోజూ 3323 మంది అమ్మాయిలు పుట్టకముందే భ్రూణ హత్య చేయబడుతున్నారు, మా కుటుంబంలో ఎవరైనా సరే స్వాగతించాలని నిర్ణయించుకున్నారు, భారతదేశంలో కేవలం 30 శాతం మహిళలు మాత్రమే చదువుకునే అదష్టం ఉన్నది, మనం ఆశించిన దానిని చదువుకోవడానికి ఎవరైనా డబ్బు ఖర్చు చేస్తారు. పద్మిని రాజన్, ఓపెన్‌టెక్స్ట్‌లో క్లౌడ్ సర్వీసెస్ డ్కెరెక్టర్ మాట్లాడుతూ, మనం ఉత్తమంగా ఉండకుండా ఏది ఆపగలదు, మనం సాధించాలనుకుంటున్న దాని నుండి మనల్ని పరిమితం చేసేది ప్రపంచంలో ఏదీ లేదు, మూస పద్ధతులతో, సామాజిక పరిస్థితులతో వేళ్ళునుకుపోయిన మన స్వీయ-పరిమిత నమ్మకాలు మనల్ని ఉత్తమంగా ఉంచకుండా నిరోధిస్తాయి. క్వాలీజీల్ నాణ్యమైన ఇంజనీరింగ్ సొల్యూషన్స్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ సర్వీసెస్, టెస్ట్ ఆటోమేషన్ ఫ్రేమ్‌వర్క్‌లు, నిరంతర టెస్టింగ్ ఎనేబుల్‌మెంట్ ప్లాట్‌ఫారమ్‌లను అందిస్తుంది. ఇది అన్ని నాణ్యమైన ఇంజనీరింగ్ సేవల అవసరాల కోసం ఒక స్టాప్ షాప్. క్వాలీజీల్ ఎంటర్‌ప్రైజెస్, టెక్నాలజీ కంపెనీల కోసం టెస్టింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఎంగేజ్‌మెంట్‌లను విజయవంతంగా అమలు చేస్తుంది. క్వాలీజీల్ అసెట్స్, ప్లాట్‌ఫారమ్‌లు మెరుగైన ఉత్పాదకత, ఆవిష్కరణలతో కంపెనీలకు నాణ్యమైన ఇంజనీరింగ్ సేవలను అందిస్తాయి. మరింత సమాచారం కోసం, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.క్యూయుఏఎల్ఐజడ్ఈఏఎల్.కాం ని సందర్శించండి, ఫాలోఎట్‌దిరేట్‌క్యూయుఏఎల్ఐజడ్ఈఏఎల్, లింక్డ్ఇన్‌లో మమ్మల్ని అనుసరించండి. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

## ఉమ్మడి వరంగల్ జిల్లా

### మహిళా దినోత్సవ వేడుకలు విజయవంతం చేయండి

మహాముత్తారం, మార్చి7, (మనం న్యూస్): మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జి, పెద్దపల్లి జిల్లా జెడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని ల ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు మండలం కేంద్రంలో మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు డైరెక్టర్లు,మహిళలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయగలరని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కలవచర్ల రాజు ,మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి,మండల యూత్ అధ్యక్షుడు,జటోత్ జైపాల్ నాయక్ లు ఒక ప్రకటనలో తెలిపారు.

### నేషనల్ సేఫ్టీ అవార్డుకు ఎంపికైన తాడిచర్ల ఓసీపీ





మల్హార్, మార్చి 7, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచర్ల పరిసర ప్రాంతాల్లో బొగ్గు నిక్షేపాలు వెలికితీస్తున్న ఏఎమ్మార్ ఓపెన్ కాస్ట్ నేషనల్ సేఫ్టీ అవార్డుకు ఎంపికైనట్లు సంస్థ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మైన్ మేనేజర్ కె. సత్యనారాయణ మూర్తి మంగళవారం నాడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 సంవత్సరాల కాలంలో జీరో ప్రమాదాల కారణంగా తాడిచర్ల మైన్ జాతీయ సేఫ్టీ అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణం అని అన్నారు. దేశంలో 700 ఓపెన్ కాస్ట్ గనులు ఉండగా అందులో తాడిచర్ల ఓపెన్ కాస్ట్ అవార్డు సాధించడం వెనుక జెన్కో, ఏఎమ్మార్ అధికారులు, కార్మికుల కృషితోనే సాధ్యమైందన్నారు. జెన్కో సీఎండీ ప్రభాకర్ రావు, డైరెక్టర్ టీఆర్కే రావు, ఏఎమ్మార్ ఎండీ అల్లూరి మహేష్ రెడ్డి అవార్డు సాధనలో ప్రధాన భూమిక పోషించిన ప్రాజెక్టు అధికారులను, కార్మికులను అభినందించినట్లు తెలిపారు. ఈ స్ఫూర్తినే ఇలాగే కొనసాగించాలని, రాబోయే రోజుల్లో మరింత రక్షణతో, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధించి మరిన్ని జాతీయ అవార్డులను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారని వారు తెలిపారు.

### కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి



మొగుళ్లపల్లి, మార్చి 7, మనం న్యూస్: మలిదశ తెలంగాణ నిఖ్సాన ఉద్యమకారుడు, ప్రత్యేక తెలంగాణ సాధనలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమ వీరుడు, ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్యం చేసి వారి ప్రాణాలను నిలబెట్టిన బహుజన నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తక్షణమే బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ ను హత్య చేయిస్తానని అతని కుమారుడైన డాక్టర్ చెరుకు సుభాష్ గౌడ్ కు ఫోన్ చేసి నీ తండ్రి నాపై ఎక్కువ మాట్లాడుతున్నాడని, అతనిని చంపడానికి 100 కార్లతో తన మనుషులు తిరుగుతున్నారని, అభ్యంతరకరమైన బండ బూతులు తిడుతూ బెదిరింపులకు గురిచేసి భయపెడుతున్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలను బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో, రాజ్యాంగ పరిధిలో రాజ్యాంగాన్ని కాపాడవలసిన పార్లమెంట్ సభ్యుని హోదాలో ఉన్న వ్యక్తి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి మనిషికి బావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందని, ఆ సందర్భంలో సుధాకర్ గౌడ్ చేసిన ప్రకటనపై వెంకట్ రెడ్డికి విభిన్న అభిప్రాయాలు ఉన్నప్పటికీ దాన్ని ఖండించాల్సి ఉన్నచో ఖండించవచ్చునని, కానీ మాట్లాడితే చంపుతానని బెదిరించడం, అతని కొడుకుకు ఫోన్ చేసి నీ హాస్పిటల్ ను ధ్వంసం చేస్తామని హెచ్చరించడం అతని భూస్వామ్య, పెత్తందారీ పోకడలను, అహంకారాన్ని సూచిస్తుందని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన నల్లగొండ గడ్డపై ఇలాంటి భూస్వామ్య పెత్తందారీ పోకడలను, హత్య రాజకీయాలను తరిమికొట్టిన చరిత్ర నల్లగొండ గడ్డకు ఉన్నదని ఇప్పటికైనా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు, రాస్తారోకోలు చేపట్టవలసి వస్తుందని అన్నారు.

### కోటంచ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న గండ్ర సత్యనారాయణ రావు దంపతులు



రేగొండ, మార్చి 7, మనం న్యూస్: మండలంలోని కోటంచ గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండుగగా సాగుతున్నాయి. మంగళవారం రోజున కోటంచ శ్రీలక్ష్మి నరసింహస్వామి వారిని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు - పద్మ (గణపురం మండల జెడ్పిటిసి) దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. వీరికి ముందుగా ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పూజారులు వారికి శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యిప్పకాయల నరసయ్య, సీనియర్ నాయకుడు ములుకనూరి భిక్షపతి, కోటంచ గ్రామ శాఖ ప్రెసిడెంట్ బోగిరి రాజేశ్, వీరచంద్రం, సుభాష్, రాజేందర్, తదితరులు ఉన్నారు.

### మైనర్ బాలికపై ఓ వృద్ధుడు అత్యాచారయత్నం

నల్లబెల్లి, మార్చి 07, మనం న్యూస్: నల్లబెల్లి మండలంలోని పంతులుపల్లె గ్రామంలో 8 ఏళ్ల మైనర్ బాలికపై 70 యేండ్ల వద్దుడు సోమవారం సాయంకాల సమయంలో అత్యాచారయత్నం చేసినట్లు సమాచారం. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గూడ రాజయ్య(70) అనే వ్యక్తి ఇంటి ఎదురుగా ఉన్న బాలికపై కన్నేసి, ఇంటి వద్ద ఎవ్వరు లేని సమయంలో ఈ దారుణానికి ఒడిగట్టడం చర్చనీయాంశమైంది. విషయం తెలిసిన బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మైనర్ బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అత్యాచారయత్నం చేసిన వ్యక్తి పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తుంది.

# హోలీ పండుగలో తీవ్ర విషాదం

- నీట మునిగి యువకుడు గల్లంతు
- ప్రాణం కాపాడేందుకు స్నేహితుల తీవ్ర ప్రయత్నం
- ఆసుపత్రికి తరలించిన ఫలితం లేకపోవడంతో విలపించిన స్నేహితులు





తాండూరు , మార్చి 7, మనం న్యూస్ : హోలీ పండుగ వేళ తాండూర్ లో తీవ్ర విషాదం నెలకొంది నియోజకవర్గస్థాయిలో జరుపుకున్న హోలీ సంబరాలు ముగిసిన అనంతరం స్నానం చేసినందుకు యువకుడు నీటిలో గలంతైపోయాడు. స్నేహితుల మధ్య స్నానాలు చేస్తుండగా ఓ స్నేహితులు నీట మునిగినట్టు గమనించిన మిగతా స్నేహితులు నీళ్లలో గాలించి యువకుడిని బయటకు తీసిన ఫలితం లేకపోవడంతో కన్నీటి పర్యంతమయ్యారు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం మల్ రెడ్డిపల్లికి చెందిన ప్రదీప్ కుమార్ హోలీ సంబరాలలో స్నేహితులతో కలిసి ఉల్లాసంగా గడిపారు. ఉత్సవాలు ముగిసిన తర్వాత తన స్నేహితులతో కలిసి పాత తాండూరు సమీపంలో గల కాగ్న నదిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశత్తు నీటిలో మునిగిపోయిన యువకుడు



మృతి చెందిన ఘటన స్విచ్ ఆఫ్ చేసుకుంది . ఈత రాకపోవడం కారణంగానే మృతి చెందినట్లు స్నేహితుల ద్వారా తెలుస్తుంది. నదిలో నుండి యువకుడినీ బయటకు తీసి ప్రాణం కాపాడునందుకు స్నేహితులు ఎంత గానో ప్రయత్నం చేసినట్లు ఆ వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుంది. ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే యువకుడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువకరించినట్లు తెలిపారు. మరిన్ని విషయాలు తెలియాలు తెలియాల్సి ఉంది.

### హోలీ వేడుకల్లో విషాదం

- ఈతకు వెళ్లి ముగ్గురు మృతి

తిమ్మాపూర్, మార్చి 7, (మనం న్యూస్): హోలీ వేడుకల్లో విషాదం నెలకొంది. హోలీ సంబరాలు జరుపుకున్న అనంతరం మానేరు వాగులోకి స్నానానికని వెళ్లిన ముగ్గురు బాలురు నీటిలో మునిగి చనిపోయిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్, సదాశివపల్లి శివారులోని మానేరు వాగులోకి స్నానం చేయడానికి వెళ్లిన ముగ్గురు మైనర్ బాలురు ఈత రాకపోవడంతో నీటిలో మునిగి మృతి చెందారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన వీరాంజనేయులు(12), అనిల్(13), సంతోష్(14) లు ఈ ఘటనలో మృత్యువాతపడ్డారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన వీరి కుటుంబాలు బతుకు తెరువు రీత్యా సుతారి పని చేసుకుంటూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసముంటున్నారు. మంగళవారం హోలీ వేడుకల్లో పాల్గొన్న ముగ్గురు బాలురు, స్నానానికి వెళ్లి మృత్యువాత పడడంతో వారి కుటుం సభ్యుల రోదనలు మిన్నంటాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





## హోలీ సంబురాల్లో విజేతలుగా తాండూరు మండల యువకులు








- రూ 50 వేల నగదు బహుమతి

తాండూర్, మార్చి 7, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో మంగళవారం రోజున అత్యంత వైభవోపేతంగా హోలీ పండగ సంబరాలు నిర్వహించారు. అందులో భాగంగా నిర్వహించినటువంటి ఉట్టి కొట్టే కార్యక్రమంలో పలువురు యువకులు యువకులు పోటీపడ్డారు. అట్టి కార్యక్రమంలో దిగ్విజయంగా మొదటి స్థానం పొందిన తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామ యువకులకు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ద్వారా రూ 50వేల నగదు బహుమతి అందుకున్న యువకులు కేరింతలతో సంబరాలు చేసుకున్నారు. ఇట్టి ఉట్టి కార్యక్రమంలో పాలు పంచుకున్న సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ అలాగే మన హోలీ పండగ వాతావరణం ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి కొత్త రంగుల కాంతులతో విరబూయాలని ఆకాంక్షించారు. ఇది ఒక మహత్కారమైన కార్యక్రమం చేసినటువంటి ఎమ్మెల్యే యువ సేన సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు యువకులు. ఈ హోలీ సంబరాలలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి రంగులు పూసుకుని యువకులతో కేరింతలు కొడుతూ అందరినీ ఆశ్చర్యపరిచారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి,పలువురు టిఆర్ఎస్ పార్టీ నేతలు మాట్లాడుతూ జెన్నటు లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున యువకులు రావడం ఈ హోలీ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్న నేటి దినాన్ని మరువలేమని చెప్పారు. అలాగే మునుముందు కూడ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరిపించాలని తాండూర్ నియోజకవర్గ యువత కోరుకుంటూ.వారు చేసే ప్రతి కార్యక్రమంలో భాగస్వాములుగా తాండూర్ యువత ముందుండాలని పిలుపునిచ్చారు. విజేతలుగా నిలిచిన తరపున తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలోనే కని విని ఎరుగైనటువంటి కార్యక్రమం చేసినటువంటి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ నియోజకవర్గంలో ప్రతి క్రీడల్లో తాండూర్ మండలం ముందుంటుందని తెలుపుతూ మరొకసారి ప్రథమ బహుమతి చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జి రాకేష్ గౌడ్ చెంగోల్, బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్సి గౌడ్, ప్రచార కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్, పలువురు యువకులు పాల్గొన్నారు.

## శ్రీ నాగులమ్మ అమ్మవారి జాతరలో మండే మెలుగు కార్యక్రమం



మంగపేట, మార్చి 7, మనం న్యూస్: మంగపేట మండలం వాగోడ్డుగూడెం గ్రామ పంచాయతీ లక్ష్మినర్సాపురం గ్రామంలో వెలసిన శ్రీ నాగులమ్మ అమ్మ వారి మహా జాతరలో భాగంగా మంగళవారం ''మండే మెలుగు'' కార్యక్రమంను పూజారులు, వడ్డెలు కుల పెద్దలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో ఉన్న ఘడికామారాజు, పగిడిద్దరాజు సమ్మక్క , సారలమ్మ, గోవిందరాజు, ఎర్రమ్మ, పోతురాజు, నాగులమ్మ గద్దెలను గోదావరి జలాలతో మహిళలు పూజారులు అభిషేకం నిర్వహించారు. నాగులమ్మ అమ్మవారి ఆభరణాలను, అడారాలను, గజ్జెలను గోదావరి జలాలతో శుద్ధి చేసి పసుపు, కుంకుమలతో అలంకరణ చేశారు. నాగులమ్మ ప్రతి రూపాలుగా భావించే జెండాలను పూజారులు, వడ్డెలు డోలు వాయిద్యాల నడుమ నాగులమ్మ ఆలయం వద్దకు తీసుకొనివచ్చి ప్రతిష్టించారు. నాగులమ్మ ఆలయ ప్రాంగ ణంలో ఉన్న ఘడికామరాజు పగిడిద్ద రాజు, సమ్మక్క, సారలమ్మ, గోవింద రాజు, ఎర్రమ్మ, పోతురాజు గద్దెల వద్ద ఆదివాసీ సంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహించారు. మండే మెలుగు కార్యక్రమంలో భాగంగా పూజలు నిర్వహించడంతో శ్రీ నాగులమ్మ మహా జాతర ఘట్టం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకష్ణ స్వామి, బాడిశ నాగరమేష్, పూజారులు బాడిశ నవీన్, కొమరం ధనలక్ష్మి, కొమరం పాపారావు, ఇర్ప నాగలక్ష్మి, వడ్డేలు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క, కట్టం సమ్మక్క, మయబోయిన శివ, కుర్సం నరేష్, కారం రాజేష్, సోడి శివనాగేశ్వరి, చౌలం భవాని, కుర్సం హేమలత, కారం రమాదేవి, మడకం సుప్రజ పేరంటాల్లు, కుర్సం సీతక్క, కొర్స సమ్మక్క, కారం సుభలక్ష్మి కుల పెద్దలు కుర్సం విష్ణుమూర్తి, కొమరం మాధవ రావు, కోర్స నర్సింగ రావు, మడకం రాజేశ్వర్ రావు, శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



## ఉద్యమ నాయకుడు సుధాకర్ గౌడ్‌కు వెంకటరెడ్డి క్షమాపణలు చెప్పాలి

- దొరల అహంకారానికి నిదర్శనమే బెదిరించడం... క్షమాపణ చెప్పకుంటే గోప ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన
- గోపా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు డా.చిర్ర రాజు గౌడ్ డిమాండ్



కాజీపేట, మార్చి 7, మనం న్యూస్ : భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు సుధాకర్ గౌడ్ ను చంపేస్తానని బెదిరించడం దొరల అహంకారానికి నిదర్శనమని, బలహీన వర్గాల ఓట్లతో పదవులు అలంకరించిన దొరలకు బుద్ధి చెప్పాల్సిన రోజులు దగ్గరలోనే ఉన్నాయని వెంటనే సుధాకర్ గౌడ్ కు క్షమాపణ చెప్పాలని హనుమకొండ జిల్లా గోపా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలం హంటర్ రోడ్ లో గల గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ (గోపా) భవన్ లో హనుమకొండ జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డా చిర్ర రాజు గౌడ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో రాజు గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ చెరుకు సుధాకర్ గౌడ్ మలి దశ తెలంగాణ సాధన ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి ఎంతోమందికి ఉచిత వైద్యం చేసి ప్రాణాలు నిలబెట్టిన బహుజన నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ను హత్య చేయిస్తానని అతని కొడుకు డాక్టర్ చెరుకు సుహాష్ తో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫోన్ చేసి మాట్లాడుతూ మీ నాయన నాపై ఎక్కువ మాట్లాడుతున్నాడని అతనిని చంపడానికి 100 మంది కార్లలో తిరుగుతున్నారని అభ్యంతర కర బండ బూతులు తిడుతూ బెదిరింపులు చేసి భయపెడుతున్న కోమటిరెడ్డి వ్యాఖ్యలను గోపా హనుమకొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగ పరిధిలో రాజ్యాంగాన్ని కాపాడవలసిన పార్లమెంటు సభ్యుని హెూలో ఉన్న వ్యక్తి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా సిగ్గుచేటు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి మనిషికి భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు ఉన్నది ఆ సందర్భంలో చెరుకు సుధాకర్ గౌడ్ చేసిన ప్రకటనపై వెంకట్ రెడ్డికి విభిన్న అభిప్రాయాలు ఉండొచ్చు దాన్ని ఖండించాల్సి ఉన్నచో ఖండించ వచ్చు మాట్లాడితే చంపుతామని బెదిరించడం అతని కొడుకుకు ఫోన్ చేసి నీ హాస్పిటల్‌ను ధ్వంసం చేస్తామని హెచ్చరించడం అతని భూస్వామ్య పెత్తందారీ పోకడలను, అహంకారాన్ని సూచిస్తుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం నడిపిన నల్లగొండ జిల్లా గడ్డపై ఇలాంటి భూస్వామ్య పెత్తందారి పోకడలను హత్యా రాజకీయాలను తరిమికొట్టిన చరిత్ర ఉన్నదని, ఇప్పటికైనా కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెరుకు సుధాకర్ కు క్షమాపణ చెప్పకపోతే పెద్దఎత్తున గోపా రాష్ట వ్యాప్తంగా నిరసనలు, రాస్తారోకోలు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి గోపా జిల్లా కమిటీ తరఫున హెచ్చరిక చేస్తున్న మన్నారు. ఈ కార్యక్రమంలో గోపా రాష్ట్ర కార్యదర్శి రాజేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ గౌడ్, కోశాధికారి చిర్ర ఉపేందర్ గౌడ్,గౌరవ అధ్యక్షులు వద్లకొండ వేణుగోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులు పోశాల కుమార్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ మార్క సునీల్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గౌని సాంబయ్య గౌడ్, బత్తిని రాజేందర్ గౌడ్, కాజీపేట మండల గోపా అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర సుధాకర్ గౌడ్, ఏరుకొండ రమేష్ గౌడ్, మధు గౌడ్ తదితర జిల్లా గోపా సభ్యులు పాల్గొన్నారు.

## మల్హార్‌లో ఘనంగా హోలీ సంబురాలు



మల్హార్, మార్చి 7, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలో హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. రంగుల పండుగను కేరింతలు, ఆనందోత్సవాల మధ్య మంగళ వారం నాడు ప్రజలు హోలీ పండుగను జరుపుకొన్నారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లోని ఏ వీధిలో చూసినా హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యవతీ యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. పలుచోట్ల హోలీ సందర్భంగా కామదహనం నిర్వహించారు. చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, యువకులు, విద్యార్థులు తమ తమ గ్రామానికి వచ్చి హోలీ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## బూత్ అధ్యక్షురాలికి ఆర్థిక సాయం

కల్లూరు, మార్చి 7 (మనం న్యూస్): మండలంలో చిన్నకోరుకొండి గ్రామపంచాయతీ నందు 60వ బూత్ అధ్యక్షురాలు మాడుగుల మంగమ్మ భర్త హుసేన్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెన్నూరు, పెద్దకోరుకోండి గ్రామాల మధ్య ప్రధాన రహదారి లో జరిగిన బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందారు.కేవలం వ్యవసాయ కూలి పనులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న మాడుగుల మంగమ్మ కుటుంబానికి భర్తె పెద్ద దిక్కు.అందులోనూ ముగ్గురు ఆడపిల్లల్లే వారి సంతానం. ఒక్కసారిగా పెద్ద దిక్కును కోల్పోవడంతో బూతు అధ్యక్షురాలుని ఆదుకోవాలని బి జె పి మండల పార్టీ నాయకత్వం అద్వర్యంలో రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించటం జరిగింది.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఈవూరి నాగేశ్వరావు,జిల్లా దళిత మోర్చా కార్యదర్శి మాడుగుల చిన్ని కృష్ణ,వెన్నవల్లి శక్తి కేంద్ర ఇంచార్జి కామిశెట్టి రంగారావు, వడ్లమూడి శ్రీనివాసరావు, 60 బూత్ అధ్యక్షులు, గుమ్మ గంగరాజు, సీనియర్ కార్యకర్త, మాడుగుల వెంకటేశ్వర్లు, వెంకట్ పాల్గొని పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు.

## మేడ్చల్ రంగారెడ్డి వికారాబాద్

## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ మెంబర్‌గా నెలంటి వెంకటేశ్వర్లు




ఎల్బీనగర్, మార్చి 7, (మనం న్యూస్): హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర మెంబర్ గా నెలంటి వెంకటేశ్వర్లు నియామకం అయ్యారు. ఈ మేరకు నియామక పత్రంను రాష్ట్ర అధ్యక్షురాలు అర్ వి లక్ష్మీ చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మెంబర్ గా పదవి ఇచ్చిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలోని జరుగుతున్న చిన్నపిల్లలపై, మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ అండగా ఉంటుందన్నారు. ఈ కమిటీ సేవలను అందరికీ అందుబాటులో ఉంచేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద సురేందర్ రెడ్డి, కమిటీ మెంబర్ కొండ వెంకటరెడ్డిలు పాల్గొన్నారు.

## ఏఎన్ఆర్ ఆగ్రో ఫుడ్స్ వారి రైస్ బ్యాగ్స్ సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం




ఎల్బీనగర్, మార్చి 7, (మనం న్యూస్): ఏ ఎన్ ఆర్ ఆగ్రో ఫుడ్స్ వారి మూడు రకాల ఏఎన్ఆర్ హెచ్ఎంటి,సోనామసూరి స్టీమ్, సోనా మసూరి రా 26 కిలోల బియ్యం బస్తాలు ఎంఆర్డిసిఎల్ చైర్మన్ మరియు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చిత్రా లేఅవుట్ లో ఉన్న అనాధ ఆశ్రమానికి ఐదు క్వింటాల బియ్యం దాదాపు 21 బస్తాలు వితరణ చేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా సరే వ్యాపారం చేస్తూ అందులో కొన్ని లాభాలను మానవతా దృక్పదంతో ఇతరులకు సాయం చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరూ తమ వంతు సాయంగా నిరు పేదలను,అనాధఆశ్రమాలను, వికలాంగులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఆర్ ఆగ్రో ఫుడ్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.నాగేశ్వర రావు,అనాధ ఆశ్రమం అధ్యక్షుడు మార్గం రాజేష్, జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, మేనేజర్ వెంకటేష్, భాస్కర్ అనాధ ఆశ్రమం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే చల్లా దంపతులు

- పట్టు వస్త్రాలు సమర్పించి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు







దామెర, మార్చి 7, మనం న్యూస్ : పరకాల నియోజకవర్గంలోని దామెర మండలంలోని కోగిలివాయి గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామిని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి - జ్యోతి దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలో పాల్గొన్నారు. అర్చకులు ఎమ్మెల్యే చల్లా దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు, అభిషేకాము చేశారు. శే పండుగ పర్వదినాన స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని ఆభగవంతుణ్ణి కోరుకున్నట్లు ఎమ్మేల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ — సూర్యాపేట-యాదాద్రి

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



నల్లగొండ, మార్చి 7 (మనం న్యూస్) : రెండవ రోజు టీఎన్జీఎస్ భవన్ లో మహిళా ఉద్యోగులకు సంబంధించి పాటల పోటీలు, క్విజ్, మ్యూజికల్ చైర్, అంత్యాక్షరి ఆటలను నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి యస్.దుర్గా మల్లేశ్వరి తహసిల్దార్ కలెక్టర్ కార్యాలయం , బి.కవిత డిప్యూటీ తహసిల్దార్ నల్గొండ ఉపాధ్యక్షురాలు రెవెన్యూ అసోసియేషన్ , వెల్లంకి మాధవి టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని తిరునగరు రమాదేవి జిల్లా ఉపాధ్యక్షురాలు, ఎస్.సోమేశ్వరి జిల్లా సహాయ కార్యదర్శి, అనురాధ వరలక్ష్మి జిల్లా కార్యవర్గ సభ్యులు, నాలుగో తరగతి ఎంప్లాయిస్ అసోసియేషన్ సహాధ్యక్షులు రేణుక, అంగన్వాడీ టీచర్స్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ వెంకటరమణ, ఆశా కార్యకర్తల జిల్లా అధ్యక్షురాలు కే శైలజ, మొదలగువారు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోలీస్ జిల్లా కార్యాలయానికి చెందిన మహిళా సిబ్బంది మహిళా సిబ్బంది మహిళల ఔన్నత్యాన్ని తెలుపుతూ చక్కటి నాటికను ప్రదర్శించారు. అన్ని డిపార్ట్మెంట్ల నుంచి మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ ఎం శ్రవణ్ కుమార్, సెక్రెటరీ జనరల్ ఎండి ముజీబుద్దీన్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కంచనపల్లి కిరణ్ కుమార్, జిల్లా సహాధ్యక్షులు కే దయాకర్ రావు, పట్టణ అధ్యక్షులు ఆకునూరి లక్ష్మయ్య, జిల్లా కార్యదర్శి వంగూరు భాస్కర్,కొండమల్లేపల్లి యూనిటీ అధ్యక్షులు కత్తుల మనోజ్ ప్రదీప్, పశుసంవర్ధక శాఖ ఎంప్లాయిస్ అధ్యక్షులు దిరావత్ సైదులు నాయక్, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు జె. శేఖర్ రెడ్డి మొదలగువారు పాల్గొని జయప్రదం చేశారు. నేడు ఎనిమిదవ తేదీ విద్యార్థినిలు మహిళలపై జరుగుతున్న అరాచకత్వం..... సమాజం చట్టాల యొక్క బాధ్యత గురించి గొప్ప సభ నిర్వహించబడుతుంది.

**చిట్యాలలో...** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణ కేంద్రంలో పద్మశాలి భవనంలో కేక్ కట్ చేసి, ఆశ వర్కర్లకి, అంగన్వాడీ టీచర్లకి, మునిసిపల్ కార్మికులకి శాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిదులుగా నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి,డాక్టర్ స్నేహలత విచ్చేసి అనంతరం వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లకి, అంగన్వాడీ టీచర్లకి, మునిసిపల్ కార్మికులకి కనీస వేతనం ఇవ్వాలన్నారు.పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కల్పించాలని, ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న హింసను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. మహిళా దినోత్సవం రోజున మాత్రమే మహిళలను గౌరవించడం కాకుండా ప్రతి రోజు మహిళల పట్ల విధేయత చూపాలని కోరారు. ఒక్కరోజు మాత్రమే మహిళా దినోత్సవం కాదని ప్రతిరోజు కూడా మహిళా దినోత్సవమేనని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రస్తుత కాలంలో ప్రతీ రంగంలోకి మహిళలు అడుగిడుతురన్నారు. ప్రతీ ఒక్కరూ అన్నిరంగాల్లో రాణించాలన్నారు. ఒకరిపై ఆధారపడకుండా మహిళలు తమ సమస్యలు తామే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. మహిళలు సమాజంలో సగ భాగమని, ప్రభుత్వం కూడా అన్ని రంగాలలో ముఖ్యంగా రాజకీయాల్లోనూ 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ప్రోత్సహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కొవ్వూరి రంజిత్, నియోజకవర్గ ఇంచార్జి గద్దపాటి రమేష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మర్రి శోభ, కేతాపల్లి మహిళా కన్వీనర్ చందుపట్ల శృతి,ఆశ వర్కర్ల జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుకు, ఆశ వర్కర్ల మండల అధ్యక్షురాలు ఎస్కే సుల్తాన్, నకిరేకల్ మండల అధ్యక్షులు చెట్టిపల్లి శంకర్, కేతాపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



## వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు గ్రామీణ అనుభవం కీలకమైంది



గరిడేపల్లి,మార్చి7,మనంన్యూస్ః బియస్సి వ్యవసాయ డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా వృత్తి నైపుణ్యత పొందిన విద్యార్థినివిద్యార్థులు నూతన వ్యవసాయ పరిజ్ఞానాన్ని పొందగలిగారని, ఈ విజ్ఞానాన్ని రైతులకు అందించడానికి కృషి చేయాలని కేవికే శాస్త్రవేత్తలు తెలిపారు. మంగళవారం గడ్డిపల్లి కేవికే లయోగా అకాడమీ సికింద్రాబాద్‌కి చెందిన బియస్సి వ్యవసాయ డిగ్రీ విద్యార్థులు వ్యవసాయంలో నెలకువలు నేర్చుకోవడం కోసం కేవికే కేంద్రాన్ని సందర్శించగా రైతులు పంటల సాగులో అనుసరిస్తున్న విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం, సేంద్రియ వ్యవసాయ పద్దతుల పై విషయ పరిజ్ఞానం నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు లవకుమార్, నరేష్, కిరణ్, ఆదర్శ్, సుగంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి క్రీడాకారుడు భార్గవ్‌కు అభినందనలు



హుజూర్‌నగర్, మార్చి 7,మనంన్యూస్ః మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు మాధవరాయినిగూడెం గ్రామానికి చెందిన కన్నెగంటి భార్గవచారి సీనియర్ మెన్ స్మాష్ రాకెట్ పోటీల్లో జాతీయ స్థాయిలో ఎంపికైనారు. మంగళవారం వార్డు కౌన్సిలర్ అమరబోయిన గంగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి జాతీయస్థాయి క్రీడాకారుడు భార్గవచారిని పరిచయం చేయగా ఆయనను శాలువతో సత్కరించి క్రీడా పోటీల్లో ఉన్నతంగా రాణించి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్ నాథ్‌రెడ్డి, నాయకులు బెల్లంకొండ అమర్ తదితరులు పాల్గొన్నారు.

## 10న జరిగే ఉపనయన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నల్లగొండ, మార్చి 7 (మనం న్యూస్) : ఈనెల 10వ తారీఖున భువనగిరి పట్టణంలో జరిగే ఉపనయనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు ఆసంఘం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ సిరి ప్రగడ శ్రీనివాస్ శర్మలు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈనెల 10న భువనగిరి లో జరిగే ఉపనయనాన్ని విజయవంతం చేయాలని కోరారు. సంఘ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. భునగిరి పట్టణంలోని త్రిశక్తి గాయత్రి మాత దేవాలయంలో ఉపనయనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు.ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంచనపల్లి రాజేంద్రప్రసాద్, నాయకులు పసునూరి రాంబాబు, పులిజాల మణిదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బ్రహ్మానందరెడ్డికి కాలనీవాసుల వినతి



నాగార్జునసాగర్, మార్చి 7 (మనం న్యూస్) : నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో నెంబర్ వార్డులో మున్సిపాలిటీ కార్యాలయం ఎదురుగా ఉన్న నిమ్మల రాములు విగ్రహం నుండి జెల్లా విజయ్ కుమార్ ఇంటి వరకు సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానంద రెడ్డికి వినతి పత్రాన్ని కాలనీవాసులు సమర్పించారు. మంగళవారం ఉదయం హోలీ సందర్భంగా కర్ణ బ్రహ్మానందరెడ్డి నివాసానికి వెళ్లి హోలీ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మా బస్తీ లో సిసి రోడ్లు నిర్మించాలని కోరారు. గత 64 సంవత్సరాలుగా ప్రధాన రోడ్డు పక్కన 250 మీటర్ల దూరం ఉన్న మా బస్తీలో సుమారు 45 కు పైగా ఇండ్లు ఉన్నాయని గత 64 సంవత్సరాలుగా దుర్భరమైన మట్టి రోడ్డుమీద రాకపోకలు సాగిస్తూ జీవిస్తున్నా మనీ వారికి వివరించారు. మట్టి రోడ్డు మీద బండ్ల మీద ప్రయాణించేటప్పుడు బండ్లు స్లిప్ అయ్యి పడిపోయి కాళ్లు, చేతులు విరిగిపోయి సుమారు 10 మందికి పైగా అంగవైకల్యం బారిన పడ్డారని, ప్రతిరోజు తమ పిల్లలు స్కూలుకు ఈ దారి గుండా వెళ్లాలంటే తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నామని వివరించారు. దీనికి స్పందించిన బ్రహ్మానంద రెడ్డి సమస్యను సాధ్యమైనంత త్వరలో ఎమ్మెల్యే భగత్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి మీ తరపున మాట్లాడి సమస్యకు పరిష్కార మార్గంగా మీ కల నెరవేరే విధంగా సీసీ రోడ్డు వేసే విధంగా నా .శాయాసక్తుల కృషి చేస్తానని కాలనీవాసులకు ఆయన హామీ ఇచ్చారు. సాధ్యమైనంత త్వరలోనే మీ సమస్య తీరుతుందని అది బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఆయన అన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వీరయ్య, సూర్యనారాయణ రెడ్డి, జెల్లా విజయ్ కుమార్, డి, శ్రీనివాసరెడ్డి, జార్జి, సైదిరెడ్డి, శ్రీను, స్వామి నాయక్, అప్పారావు, తదితరులు వినతి పత్రం సమర్పించిన వారిలో ఉన్నారు.

## మొల్ల విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి




సంస్థాన్ నారాయణపురం, మార్చి 7 (మనం న్యూస్) : ఈ నెల 13న తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ విగ్రహవిష్కరణను విజయవంతం చేయాలనీ సంస్థాన్ నారాయణపురం కుమ్మరి సంఘం అధ్యక్షులు చిలువేరు అంజయ్య పిలుపునిచ్చారు.మంగళవారం మొల్ల విగ్రహ ప్రారంభ కరపత్రమును కుమ్మరి సంఘ సభ్యులతో కలిసి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సంస్కృతంలోని రామాయణమును తెలుగులోకి అనువదించి మనకు అందించిన మొల్లను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా కుమ్మరి కులానికి చెందిన మొల్ల విగ్రహాన్ని నారాయణపురం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి కవితారచన అభిమానులు, కుమ్మరి కులస్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు సంజీవ, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి గాలయ్య, కోశాధికారి చిలువేరు లారి బిక్షం, గౌరవ సలహాదారులు చిలువేరు అంజయ్య, చిలువేరు బిక్షం, చిలువేరు వీరేశం,చిలువేరు శంకర్, వెంకటేష్, కృష్ణ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మోత్కూర్ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



మోత్కూరు, మార్చి 7 (మనం న్యూస్) : మోత్కూర్ మున్సిపల్ కేంద్రం లోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా జరిగింది ఈ కళ్యాణ మహోత్సవానికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కమల దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జి లక్ష్మి నర్సహారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి మండల అధ్యక్షులు వన్నబోయిన రమేష్ ఆలయ కమిటీ సభ్యులు కార్పోతుల వెంకన్న యాదయ్య కోమటి మచ్చగిరి కోమటి జనార్ధన్ మొరియాల శీను బుర్ర యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన మేరీమాత ఉత్సవాలు




నాగార్జునసాగర్, మార్చి 7 (మనం న్యూస్) : నాగార్జునసాగర్ మేరీమాత ఉత్సవాలు ఫిబ్రవరి 7వ తేదీన ఘనంగా నిర్వహించడం మొదలు పెట్టినారు మతసామరస్యానికి ఆలంబనగా మొదలైన మేరీ మాత తిరుణాల ప్రజల ఆదరణ పొందుతూ అనేక రకాల ప్రజలు సాగర మతవైపు కొలువు తీరుతున్నారు ఈ కార్యక్రమాన్ని నాగార్జునసాగర్ సాగర్ మాత పుణ్యక్షేత్రము రెక్టార్ గురు శ్రీ పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ వారు పవిత్రమైన సాగరమాతను ఉద్దేశించి మాట్లాడి పుణ్యక్షేత్రం యొక్క గొప్పతనాన్ని తెలిపారు అక్కడ నుండి మొదలైన సాగరమాత తిరునాళ్ల తొమ్మిదో తేదీ వరకు నడుస్తుంది. ఉదయం 5:30 నుండి మధురమైన ప్రార్థన మరియు వాక్యాలతో గురు శ్రీ గోపు జోసఫ్ గోరంట్ల వారు ఈరోజు జరిగిన కార్యక్రమాన్ని పూర్తిగా వారి ఆధ్వర్యంలో నిర్వహించుచున్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు



కోదాడ, మార్చి 7 (మనం న్యూస్) : హోలీ పండుగ వచ్చిందంటే యువకులు,పిల్లలు,మహిళలు ఇలా చిన్న పెద్ద తేడా లేకుండా కులమతాలకు అతీతంగా అందరూ రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ జరుపుకుంటారని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు.అనంతరం కారింగుల అంజన్ గౌడ్ తమ మిత్రబృందం తో కలిసి సరదాగా పట్టణంలో తిరుగుతూ ప్రజలకి హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంజన్ గౌడ్ మాట్లాడుతూ హోలీకి విశిష్టమైన స్థానం ఉన్నదన్నారు. ప్రేమానురాగాలకు ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుందని నూతన వరవడిని గుర్తు చేస్తూ కులమతాలకు అతీతంగా ఎంతో ఉత్సాహంగా,ఉల్లాసంగా నిర్వహించుకునే పండుగ ఈ హోలీ పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ తంగెళ్ళపల్లి లక్ష్మణ్,30వ వార్డ్ బీఆర్ఎస్ అధ్యక్షులు చలిగంటి ప్రసాద్,మదర్ థెరిసా సేవా యూత్ అధ్యక్షులు ఆలవెల్లి నర్సీ,పిడతల గోపి,మెగా డ్రైఫ్రూట్స్ రమేష్,దేవి మెడికల్ సుధాకర్,గుంజ గోపి,సత్తార్,గుంజ





కార్తీక్,సైదులు,నరేందర్,యూత్ సభ్యులు మరియు అంజన్న ఆర్మీ మిత్ర బృందం పాల్గొన్నారు ...

### హోలీ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్


హాలియా పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నోముల భగత్.

చండూరులో.... హోలీ పండుగను పురస్కరించుకొని మంగళవారం మున్సిపల్ పట్టణంలో కలర్ రంగులతో కులాల అతీతంగా పెద్దలు, మహిళలు, చిన్నారులు తారతమ్యం లేకుండా ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, దోటి వెంకటేష్, సిఐ అశోక్ రెడ్డి, ఎస్సు నవీన్ కుమార్, వివిధ పార్టీల నాయకులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, కొత్త పార్టీ సతీష్, అన్న పర్తి యాదగిరి,



నల్లగొండలో.... జిల్లా పోలీస్ కార్యాలయంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఉత్సహంగ సంతోషంగా హోలీ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యస్.పి కె. అపూర్వరావు మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరికీ హోలీ రంగుల పండుగ అందరికీ సంతోషం కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె.అర్. కె.ప్రసాద రావు, డిఎస్పీలు నరసింహ రెడ్డి,సురేష్, రమేష్, సీఐలు చంద్రశేఖర్ రెడ్డి, గోపి,ఆర్.ఐ లు నరసింహ చారి, స్పర్జన్ రాజ్, హరిబాబు, సంతోష్,శ్రీను,పోలీస్ అధికారులు సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య,మరియు సిబ్బంది పాల్గొన్నార

మాడుగులపల్లిలో.... మాడుగుల పల్లి మండలం గ్రామ శాఖ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుల్లెంల ఏడుకొండలు





ఆధ్వర్యంలో. హోలీ సంబరాలు ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ రోజున ఒకరినొకరు ఆప్యాయంగా చల్లుకునేది రంగులు కాదు ఆప్యాయతలతో కలిసి పన్నీటి రంగుల జల్లులు.బాధలను హోలీగా మంటలలో దహించి అందాలను పంచే పండుగ హోలీ సప్త స్వర్ణాలు, చిరు జల్లులుగా మారి దేహాన్ని తడిపే రంగుల పండుగ హోలీ. మరియు గ్రామ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట . పుల్లెంల శ్రీకర్, దర్శనం శ్యాం ప్రసాద్, కుమారు, ప్రవీణ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లిలో... మండలంలోని కుక్కడం గ్రామంలో మునగాల రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కనుల విందుగా హోలీ ఆడడం జరిగింది . ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకునే పండుగ హోలీ. సుఖం దుఃఖం సంతోషం విచారం అన్ని కలిసిన రంగులే ఈ హోలీ రాగద్వేషాలకు అతీతంగా అందర్నీ ఒకచోటకు చేర్చే పండగే ఈ హోలీ మీకు మీ కుటుంబ సభ్యులకు మరియు గ్రామ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మాడుగులపల్లి మండల కెవిపిఎస్ కార్యదర్శి బొంగర్ల ఎల్లయ్య, పందిరి సతీష్, ఒంటెపాక వినయ్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో.... రంగుల పండుగ హోలీ వేడుకలను హుజూర్‌నగర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కులమతాలకు అతీతంగా మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ ఆత్మీయతతో హోలీ పండుగ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. పట్టణ పరిధిలోని అన్ని వార్డులలో మహిళలు, యువకులు, చిన్నారులు హోలీ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు, యువతియువ కులు, మహిళలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలిసి ఎమ్మెల్యే సైదిరెడ్డి రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు యువతియువకులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా హోలీ పండుగ సంబురాలు



సుల్తానాబాద్, మార్చి 7, మనం న్యూస్: హోలీ పండుగ వచ్చిందంటే యువకులు, పిల్లలు, మహిళలు ఇలా చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడుపుతారు. గ్రామీణ ప్రాంతాల్ల వారం రోజుల ముందు నుంచే పండుగ వాతావరణం నెలకొంటుంది. ఆడపడుచుల ఆట పాటలు, చిన్న పిల్లల జాబర ఆట పాటలతో గ్రామాలు మార్మోగుతుంటాయి.పండుగల్లో హోలీకి విశిష్టమైన స్థానం ఉంది. వసంత రుతువు ఆగమనానికి చిహ్నం ఈ పండుగ. ఈ రుతువులోనే చెట్ల ఆకులు రాలి కొత్త ఆకులు వస్తాయి. ప్రేమానురాగాలకు ప్రతీకగా,నూతన ఒరవడిని గుర్తుచేస్తూ వివిధ వర్గాల ప్రజలు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించుకునే పండుగ ఇది.పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లో హోలీ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. సుల్తానాబాద్ లో గాంధీనగర్‌లో చిన్నపిల్లలు రంగులు చల్లుకుంటూ కేరింతలు వేస్తూ ఆనందంగా ఈ హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

**సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...**



సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఒకరినొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐల రమేష్ పాల్గొని,అనంతరం మాజీ సర్పంచ్ ఐల రమేష్ మాట్లాడుతూ హోలీ పండుగను ప్రపంచవ్యాప్తంగా హింధువులందరూ ఆనందంగా జరుపుకునే పండుగని పురాతన కాలం నుంచి హోలీకి ఎంతో ప్రాముఖ్యత ఉందని పురాణాలలో హోలీ వేడుకలు జరుపుకున్నట్లు ఉందని తెలియజేశారు. హోలీ మన భారతీయ సంస్క ృతిలో,భాగమని ప్రతి ఒక్కరు పాటించాల్సిన సాంప్రదాయమని ప్రజలందరూ సహజ సిద్ధమైన రంగులతో ఆనందాలతో పనులు జరుపుకోవాలని, ప్రజలు రంగుల హోలీ సందడితో పాడిపంటలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, ఉండి రంగుల హరివిల్లులతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నామన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా సాగాలని సందేశాన్ని హోలీ పండుగ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ అనుమాల అరుణ బాబురావు, ఎండి ముస్తఫా, చొప్పరి సుమన్, గడ్డం అంజి, బండి రాజ్‌కుమార్, పురం రమణ, కొలిపాక రవి, ఎలగందుల మల్లేశం, విజయ్, ఆకుల కృష్ణ,తిరుపతి రెడ్డి, కొల్లూరి అశోక్, సతీష్, ఎల్లయ్య, ప్రవీణ్, రమేష్, బైరగోని ప్రభాకర్, స్వామి, అమీరి శెట్టి తిరుపతి, రాజలింగం, ఎలిగేటి రమేష్, సుంకా వేణు, రిటైర్ ఉపాధ్యాయులు ప్రసాద్, మధు, గుండ మురళి, మల్లికార్జున్, ఎండి కాసిం, శ్రీనివాస్, నిట్టూరి శ్రీనివాస్, సాంబయ్య, వెంకన్న, లింగమూర్తి, బాలసాని శ్రీనివాస్, వాకర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**రామగిరిలో....**



రత్నాపూర్ గ్రామంలోని రామగిరి ఖిల్లా సమీపంలో బెస్తకుంటలో మంగళవారం సర్పంచ్ పల్లె ప్రతిమ హోలీ వేడుకలలో పాల్గొన్నారు. కుంటలో పూడిక తీస్తున్న ఉపాధి కూలీలకు రంగులు పూసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ అయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులురాలు కుంట సదాలక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ సందెవేన జ్యోతి పాల్గొన్నారు. రత్నాపూర్ అంగన్వాడీ సెంటర్‌లో టీచర్ పల్లె అమరావతి ఆధ్వర్యంలో చిన్నారులతో రంగోళి వేడుకలు నిర్వహించారు.

**శంకరపట్నంలో.....**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో వాడ వాడలా హోలీ పండుగ సంబరాలను మంగళవారం ఘనంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. కులమతాలకు అతీతంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా పిల్లలు, పెద్దలు, మహిళలు, వృద్ధులు అనే తారతమ్యం లేకుండా రంగుల్లో తేలియాడారు. స్నేహపూర్వకంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందాలను పంచుకున్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నం. తాడికల్,



వంకాయ గూడెం, మొలంగూర్, కన్నాపూర్, గద్దపాక, ఆముదాలపల్లి, ఎరడపల్లి, అర్కండ్ల, కాచాపూర్, రాజాపూర్, మెట్టుపల్లి, కొత్తగట్టు గ్రామాలతో పాటు అన్ని గ్రామాల్లో ప్రజలందరూ రంగుల హరివిల్లుతో సంబరాలు జరుపుకున్నారు. కొన్ని గ్రామాల్లో ముస్లిం సైతం రంగులు చల్లుకుంటూ హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ సంబరాల్లో పాలుపంచుకున్నారు.

**మెట్ పల్లిలో....**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో హోలీ వేడుకలను మంగళవారం పట్టణ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు అనే తారతమ్యం లేకుండా కులమతాలకు అతీతంగా హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. చిన్నా, పెద్ద, మహిళలు, వృద్ధులు అనే తేడా లేకుండా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు.

**కొత్తపల్లిలో....**



కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు చైర్మన్ రుద్రరాజు ఇంటికి వచ్చి రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం చైర్మన్ రుద్రరాజు పట్టణమంతా కలియ తిరుగుతూ ప్రధాన కూడళ్ల వద్ద పట్టణవాసులు, కార్యకర్తలు, యువకులు, పిల్లలతో ఆనందంగా హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

**ఇల్లందకుంటలో....**



మండలంలోని బూజునూరు గ్రామంలో మంగళవారం జరిగిన హోలీ వేడుకల్లో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలతో కలిసి రంగులను చల్లుకుంటూ హోలీ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ కులమతాలకతీతంగా హోలీ పండుగ జరుపుకోవాలని, వసంతోత్సవంతో ప్రతి ఒక్కరిలో నూతన ఉత్తేజం కలగాలన్నారు. మండలంలోని పలు



గ్రామాల్లో యువతీ, యువకులు, ప్రజా ప్రతినిధులు హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు.

**చిగురుమామిడిలో....**

హోలీ అంటేనేఅదొక రంగుల కలయిక అని అనిలక్ష్మి చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ గాదే రఘునాథ్‌రెడ్డి అన్నారు. చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ అందరి జీవితాలు రంగులమయంగా ప్రతిఒక్కరు కలిసి మెలసి ఉండాలని ఫుల్‌జోష్‌తో జరుపుకునే ఆనందాలకలయిక ఈ హోళీ ... మంగళవారం హోలీ పర్వదినం సందర్భంగా మండలంలోని17 గ్రామాలలో ఉదయం నుండి మధ్యాహ్నం ఎండ తీవ్రతను సైతంలెక్కచేయకుండా ప్రజాప్రతినిధులు,అధికారులు ,యువత,చిన్నారులు సైతం కేరింతలుకొడుతూ రంగు నీళ్ల చల్లుకుంటూ ఆనందహోళిలో తేలియాడారు. హోలీ పూర్ణిమ వసంత రుతు ఆగమనానికి విజయానికి ప్రతీకగా ఈ హోళీ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. మండల పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఎస్సై సుధాకర్,పోలీస్ సిబ్బందికి రాజకీయపార్టీల నేతలు,ప్రజాప్రతినిధులు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలిపారు. ఇందుర్తి గ్రామంలో యువకుల హోళీసంబరాలు మిన్నంటాయి.

**వీణవంకలో....**



మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగను పురస్కరించుకొని యువతీ యువకులు, వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాలు, మహిళలు,చిన్నారులు ఒకరిపై ఒకరు వివిధ రకాల రంగులను చల్లుకొని ఆనందోత్సాహాల మధ్య కేరింతలు కొడుతూ పండుగను జరుపుకున్నారు.

**వీణవంక బీజేపీ అధ్యక్షుడు పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో....**



రాష్ట్ర భారతీయజనతాపార్టీ అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్‌ను మంగళవారం మండల భాజపా అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ,జిల్లా కార్యదర్శి నరసింహరాజుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి హోలీపండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలి

- సీఐటీయు, వ్యవసాయ కార్మిక సంఘం



సిరిసిల్ల టౌన్, మార్చి 7, (మనం న్యూస్): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తోన్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ వచ్చే నెల 5వ తేదీన నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బివై నగర్ లోని సిఐటియు కార్యాలయంలో ఛలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆందోళన నిర్వహించనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఉపాధి హామీ పనులకు నిధులను పెంచి 200 రోజుల ఉపాధి కల్పించి రోజుకు 600 వేతనాన్ని అమలు చేయాలని, ఉపాధి హామీ పనిని పట్టణ కేంద్రాలకు విస్తరింప జేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, విద్య వైద్యాన్ని పేదలకు ఉచితంగా అందించాలని, దేశంలోని సంపన్నుల ఆస్తులపై, సంపదపై పెద్ద ఎత్తున పన్నులు విధించి పేదల సంక్షేమానికి ఖర్చు చేయాలని తదితర డిమాండ్లపై మజ్దూర్, కిసాన్ సంఘర్ష్ ర్యాలీ, చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రామంచ అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాబు, సిఐటియు జిల్లా నాయకులు మోర అజయ్, అన్నల్దాస్ గణేష్ , గురజాల శ్రీధర్, మిట్టపల్లి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

చిగురుమామిడి, మార్చి 7, (మనం న్యూస్): మండలంలోని కొండాపూర్ గ్రామంలో అభయంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగవైభవంగా ప్రారంభమైంది.మంగళవారం ఉదయం ఆవాహిత దేవతల నిత్యపూజల హవనం,నమకచమక హవనములు, దేవతావిగ్రహాలకు దాన్యాదివాసం,ఫలాదిపుష్పాదివాసం,నేడు ఉదయం 7 గంటలకు ఆంజనేయస్వామి శివపంచాయతన విగ్రహాల ప్రతిష్ట మహోత్సవంతో కార్యక్రమం ముగిస్తుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## గ్రామ పంచాయతీల భవన నిర్మాణాలకు నిధులు మంజూరు

- ఎమ్మెల్యే కల్వకుంట్ల

మెట్ పల్లి, మార్చి 7. (మనం న్యూస్): జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలోని చెర్లకొండాపూర్, రామారావుపల్లితోపాటు మల్లాపూర్ మండలంలోని సంగెంశ్రీరాంపూర్ గ్రామ పంచాయతీల నూతన భవనాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు సంబం. దించి ఒక్కో గ్రామ పంచాయతీకి 20 లక్షల రూపాయల చొప్పున మొత్తం 60 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం అన్ని గ్రామాలను సమగ్రాభివృద్ధి జరిపే విధంగా ముందుకు సాగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అన్ని మౌళిక సదుపాయాలను కల్పించడంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల సేవలను ప్రజల ముందుకు తీసుకెళ్తున్నట్లు చెప్పారు. అన్ని ప్రాంతాల్లో ప్రజలకు చేరువలో ఉండే విధంగా ప్రభుత్వ కార్యాలయాలు, కమ్యూనిటీ భవనాలను కెసిఆర్ ప్రభుత్వం సమకూరుస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా



అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు మరింత మద్దతు పలికి, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో చేయూతనందించాలని విద్యాసాగర్ రావు విజ్ఞప్తి చేశారు.

## యాజమాన్యంలో జేపీసీ చర్చలు విఫలం

- ఆందోళన కార్యక్రమాలు యధాతదం

వీణవంక, మార్చి 7, (మనం న్యూస్): విద్యుత్‌ఉద్యోగులకు, పెన్షనర్లకు ,ఆర్టిజన్ ఉద్యోగులకు గత 2022 ఏప్రిల్ 1నుండి నూతన వేతనాలు అమలు చేయాల్సిన యాజమాన్యం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో నూతన వేతన సవరణ లక్ష్యంగా ఏర్పాటు చేసుకున్న టిఎస్‌పిఇజేఏసి అనేక పర్యాయాలు యాజమాన్యానికి నోటీసులు అందజేయడం జరిగిందని జేఏసి చైర్మన్, కన్వీనర్ సాయిబాబు, రత్నాకర్ రావు లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఫిబ్రవరి 16వ తేదిన ఉద్యోగులకు రావల్సిన పిఆర్‌సి ,ముఖ్యసమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిఎస్‌పిఇజేఏసి నోటీసు అందజేసి ఆందోళన కార్యక్రమాలు ప్రారంభించిన నేపథ్యంలో నిన్న చర్చలకు ఆహ్వానించిన యాజమాన్యం వేతన సవరణ కమిటీ సిఫారసు చేసిన 5శాంతం ఫిట్‌మెంట్‌కు అధనంగా 1శాతం కలిపి ఆరుశాతం ఫిట్‌మెంట్ అందిస్తామని యాజమాన్యం తెలిపిందని అన్నారు. చర్చలకు వెళ్లిన నాయకులు 30శాతం తక్కువ కాకుండా ఫిట్‌మెంట్ అందించాలని కోరడంజరిగిందని, తదుపరి విద్యుత్‌శాఖ మాత్యులతో చర్చించి మళ్లీ జేఏసి ఆహ్వానిస్తామని యాజమాన్యం పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గడిచిన ఐదు సంవత్సరాల్లో నిత్యావసరసరుకుల ధరలే కాకుండా విద్య,వైద్యం,అన్ని రకాల వస్తువుల ధరల పెరుగుదలతో పాటు రవాణా చార్జీలు కూడా బాగా పెరిగాయని ,ఉద్యోగుల కొరతతో విధి నిర్వహణలో అధిక భారం పడుతుందన్నారు. విధుల్లో అనేక మంది ప్రమాదాలతో అవయవాలు కోల్పొయారని, మరికొంతమంది మరణించారని ,ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకూడదనే ఉద్దేశంతో తమ విధులు 24గంటలు నిర్వహిస్తున్నామని రాష్ట్రప్రభుత్వంతో పాటు యాజమాన్యాలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో చైర్మన్ శ్రీధర్, కో కన్వీనర్ బిసిరెడ్డి,వైస్‌చైర్మన్‌లు వజీర్, అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## వెంకటరమణారెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు

- బీజేపీ
- ఘనంగా దాము జయంతి వేడుకలు



మెట్ పల్లి, మార్చి 7, (మనం న్యూస్): ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి మాజీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి (దాము) అని బిజెపి నాయకులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి 61వ జయంతి ఉత్సవాన్ని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ దాము ప్రజలతో మమేకమై నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశారన్నారు. ఆయన చేసిన సేవలు మరవరానివని, ప్రజల మనిషిగా, ప్రజల్లో ఉన్న మంచి వ్యక్తిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, సీనియర్ నాయకులు జెఎన్ సునీత వెంకట్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబార్ ప్రభాకర్, నాయకులు సురభి నవీన్ రావు, సుఖేందర్ గౌడ్, గుంటుక సదాశివ్, కె.ఆర్ గణేష్, ఇల్లెందుల కృష్ణమాచారి, గడ్డం రాజిరెడ్డి, కొండ్లెపు శ్రీనివాస్, యాదగిరి బాబు, మారేపల్లి నిర్మల శ్రీనివాస్, శ్రీకాంత్, మద్దిల లావణ్య, పుల్ల సౌజన్య, వరలక్ష్మి, రేగుంట రాజారెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పెద్దపల్లి

## కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమం



ధర్మపురి, మార్చి 7, మనం న్యూస్: జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గత నాలుగు రోజుల క్రితం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ధర్మపురి దాతల భక్తుల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానాన్ని మంగళవారం రోజున సుమారు ఐదువేల మంది భక్తులు వచ్చారని స్థానికులు పలువురు స్కూల్ విద్యార్థులు వడ్డించడం జరిగింది.

## ఘనంగా నరసింహ స్వామి తేప్పోత్సవం, డోలోత్సవం



ధర్మపురం, మార్చి 7, మనం న్యూస్: జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం తెలంగాణ రాష్ట్రానికి కళామానికమైన బ్రహ్మోత్సవాలలో భాగంగా ఘనంగా నరసింహస్వామి తెప్పోత్సవము డోలోత్సవము బ్రహ్మ పుష్కరిణి కోనేరులో దేవాలయం ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేద పండితుల వేద మంత్రోత్సవంలో మధ్య నరసింహస్వామి గోవిందా గోవిందా అంటూ భక్కుజనవాళి మారుమోగిన కోనేరు పరిసర ప్రాంత ప్రాంగణం ఎటు చూసినా జన సంద్రో మధ్య ఘనంగా నిర్వహించారు.

## బాల సాహిత్యంలో డాక్టర్ కందేపి రాణి ప్రసాద్‌కు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు



రాజన్న సిరిసిల్ల, మార్చి 7 (మనం న్యూస్): సిరిసిల్ల చెందిన ప్రముఖ రచయిత్రి డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ కు రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న మహిళలకు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. ఇందులో భాగంగా సాహిత్యంలో ఆమె చేసిన సేవకు గానూ ప్రభుత్వం ఈ గుర్తింపునిచ్చింది. పలు రంగాలకు చెందిన మొత్తం 27 మందిని ఈ స్పెషల్ అవార్డులకు ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి భారతి హోళీకేరి సోమవారం ఉత్తర్వులు జారీచే యగా, సిరిసిల్ల నుంచి కందేపి రాణి ప్రసాద్‌ను ఎంపిక చేశారు. రచయిత్రి డాక్టర్ కందేపి రాణి ప్రసాద్ బాల సాహితి వేత్తగా ఇప్పటి వరకు యాబై పుస్తకాలను రచించారు. అందులో మహిళా శిశు అభ్యుదయం కొరకు ప్రమాదకర జబ్బుల గురించి అవగాహన కల్పించేందుకై రచనల్లో కథలు, కవితలు, వ్యాసాలు, ఫజిల్స్, సైన్స్ వ్యాసంగం, గల్పికలు మొదలైన ప్రక్రియల ద్వారా ప్రయత్నించి, పుస్తకాలను ముద్రించారు.

**రాణి ప్రసాద్ రచనలు**

'పూలతోట' (కవితా సంకలనం), 'సరదా సరదా బొమ్మలు', వార్త పత్రికలో 'మొగ్గ'లో పిల్లల కోసం బొమ్మలతో అచ్చయిన వ్యాసాలు, 'హరివిల్లు' (కవిత సంకలనం), 'నెలవంక' (కవిత సంకలనం), 'సైన్స్ పాయింట్', 'బాలతేజం' మాసపత్రికలో 'సైన్స్ పాయింట్ శీర్షికన అచ్చయిన వ్యాసాలు, 'నందివర్ధనాలు', 'బాల్యమా ఎక్కడ నీ చిరునామా!' వ్యాసాలు, 'విహారం' యాత్రా కథనాలు, 'కస్తూరిబా' జీవిత చరిత్ర, 'మిఠాయిపొట్లం, 'సైన్స్ వరల్డ్ సైన్స్ వ్యాసాలు, సీతాకోకచిలుక' సైన్స్ గేయాలు, 'హౌస్ వైఫ్' (కవిత్వం), 'సైన్స్ కార్నర్' (సైన్స్ వ్యాసాలు), 'పూలజడ' (బాల్య జ్ఞాపకాలు), 'స్వీటీ మిల్కీ ఓ చిలుక' (బాలల కథలు), 'ద్రాక్ష గుత్తులు' (బాలగేయాలు), 'కనుచూపు మేర' (యాత్రా కథనాలు), 'సౌరభం' (బాలసాహిత్య వ్యాసాలు), 'పజిల్స్ ప్లాంట్' (పిల్లల పజిల్స్), 'బొటనికల్ జూ' (వెజిటబుల్ కార్వింగ్ వ్యాసాలు), 'సృజన' (పిల్లల ప్రేల పుస్తకం), క్వారంటైన్, డాక్టర్ చెప్పిన కథలు, నా జ్ఞాపకాల్లో అమ్మ రచనలు ఉన్నాయి.

**: రాణి ప్రసాద్ అనువాదాలు:**

చక్రాల కథ, మంగు బొంగరం, నాకొక జిరాఫీ కావాలి, నాకు శలవులొచ్చాయి, మనసు పక్షి, బొమ్మ షికారు, పర్వతాల పై ప్రయాణం, అపరంజి బొమ్మ, రాహుల్, కళల బ్యాటు ఉన్నాయి.

**: వ్యాసాలు :**

' ప్రపంచంలోని వివిధ శునక జతులపై 35 వ్యాసాలు రూపొందించారు.

' వార్త దినపత్రిక మొగ్గలో ఆగస్టు 2001 నుండి మే 2002 వరకు ప్రచురించబడ్డాయి. ' పిల్లల విద్య, పాఠశాల సమస్యలపై రాసిన వ్యాసాలు వివిధ దినపత్రికల్లో ప్రచురించబడ్డాయి. 'సైన్స్ వ్యాసాలు 50 ప్రచురించబడ్డాయి. 'సాహిత్య వ్యాసాలు 10 ప్రచురించబడ్డాయి. 'యాత్రా చరిత్రలు 40 వ్యాసాలు ప్రచురణ అయ్యాయి.

## అర్చకుడికి జాతీయ అవార్డు ప్రదానం



చిగురుమామిడి, మార్చి 7, (మనం న్యూస్): మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన అర్చకులు శేషం శ్రీనివాస చార్యులకు శ్రీకృష్ణసేవా సంస్థాన్ రుద్రాక్ష వైభవం అధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో శ్రీ శుభకృత్ నామసంవత్సర ఉగాది పురస్కార ఉత్సవాల సందర్భంగా సువర్ణ కంకణ సన్మానం అర్చక ప్రపూర్ణ బిరుదు ప్రధానం ,జాతీయ అవార్డుప్రధానం సిని నటులు సుమన్, డా।। కేఎస్‌రావు ల చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీపీ తేజావత్‌రామ్‌దాస్ , విశ్రాంత న్యాయమూర్తి బూరుగుల మధుసూదన్,బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీకష్ణ చాముండేశ్వరమహర్షిలు పాల్గొన్నారు. తమ గ్రామానికి చెందిన అర్చకుడికి అవార్డు రావడం పట్ల గ్రామ సర్పంచ్ ఎంపీటీసీలు వార్డు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

# జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీదేవి మన్నెంకొండ అమ్మవారికి చీర సారె, ఒడిబియ్యం అందజేత





మహబూబ్‌నగర్, మార్చి 7, మనం న్యూస్: జిల్లా పద్మశాలి సంఘం మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం మన్నెకొండ సందర్భంగా అమ్మవారికి చీర సారే ఒడిబియ్యం అందించడం జరిగింది. ఉదయం పద్మశాలి భవన్ అశోక్ టాకీస్ నుండి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు శోభయాత్ర నిర్వహించారు . ఈ శోభాయాత్రలో సాంప్రదాయ దుస్తులతో మేళతాళాలతో, భజన,కోలా టలతో నిర్వహించడం జరిగింది. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి చీరసారే సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మత్స్య ప్రభాకర్, అనంత రాములు, శంకర్ , బాసరామ స్వామి, భీంపల్లి శ్రీకాంత్ ,సుకుమార్ సత్యనారాయణ ,కిషోర్ ,సత్యం, వెంకటేష్ ,మహిళా సంఘం అధ్యక్షురాలు బాస విజయలక్ష్మి, భోగం రేణుక ,మత్స్యవాని, ఉమాదేవి, భీంపల్లి స్వరూప, సదాలక్ష్మి, మానస తదితరులు పాల్గొన్నారు.

# హోలీ స్నేహాన్ని మరింత దగ్గరకు చేర్చి, ఆనందాలను పంచుతుంది

### - జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ కె.నరసింహ



మహబూబ్‌నగర్, మార్చి 7, మనం న్యూస్: హోలీ పండుగ సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు తనిఖీ నిమిత్తం రాగా తెలంగాణ చౌరస్తాలో జర్నలిస్టులతో కలసి హోలీ సంబరాలలో పాల్గొని మాట్లాడారు. హోలీ పండుగ హిందూ సంప్రదాయానికి చెందిన ప్రాచీన ప్రముఖ పండుగ అని,చెడుపై మంచి విజయాన్ని సాధించడాన్ని కూడా సూచిస్తుందని అన్నారు. ఈ వేడుకలలో టూ టౌన్ ఇనస్పెక్టర్ కుమార్, జర్నలిస్టులు సాంబశివరెడ్డి, బస్వరాజ్, మధు, తిరుపతయ్య, వెంకటేష్, నరేందర్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# పరీక్షల సన్నద్ధతకు కోతలు లేకుండా కరెంటు ఇవ్వాలి




వనపర్తి, మార్చి 7, మనం ప్రతినిధి: జిల్లాలో విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున కోతలు లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఏఐఎస్ఎఫ్ వనపర్తి డివిజన్ కార్యదర్శి గోకం వంశీ డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పగలంతా చదువుకు వెళ్లి రాత్రిపూట సిద్ధం కావలసి ఉంటుందని వేళా పాళా లేకుండా కోతలు పెడుతున్నారని విమర్శించారు. కరెంటు పోయిన ప్రతిసారి కాన్సన్ట్రేషన్ దెబ్బతింటుందన్నారు. రాత్రిపూట, తెల్లవారుజామున చదువు ప్రశాంతంగా సాగుతుందని కరెంట్ పోయినప్పుడల్లా తిరిగి రావడానికి అరగంట, గంట సమయం పడుతుందని లోపం సరిదిద్దాలని కోరారు. పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 5 నుంచి, ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 15 నుంచి, పాలిటెక్నిక్ పరీక్షలు ఏప్రిల్ 24 నుంచి మొదలవుతాయని తెలిపారు. తల్లిదండ్రులు ఎంతో ఆశతో చదివిస్తున్నారని విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం గంటల తరబడి చదవాల్సి వస్తుందని తెలిపారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి పలు నోటిఫికేషన్లు ఇచ్చిందని సిద్ధమవుతున్న వారికి కరెంటు కోత అవరోధంగా మారిందని విమర్శించారు. మార్చి ఆరంభంలోనే ఇలా ఉందని ఏప్రిల్ లోను పరీక్షలు ఉన్నాయని తలచుకుంటేనే భయమేస్తుందని విద్యుత్ అధికారులు శ్రద్ధ పెట్టాలని కోరారు. పట్టణ కార్యదర్శి విజయ్, మహిపాల్, భాను సాగర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రపంచ శాంతి కొరకు
# శ్రీకృష్ణుని కళ్యాణం జరపటం అభినందనీయం

తల్లాడ, మార్చి 7 (మనం న్యూస్): శ్రీకృష్ణ పరమాత్ముని ద్వారా భగవద్గీత సృష్టించబడి ందని, జగత్ కళ్యాణం కొరకు మహాభారత యుద్ధం జరిపించారని, మనం చేసుకున్న కర్మల ఫలితంగా మన జనన మరణాలు నిర్ణయించబడతాయని లోకానికి చాటి చెప్పిన మహా పురుషుని కళ్యాణం ప్రపంచ శాంతికి దోహదపడుతుందని డిసిసిబి డాక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. పౌర్ణమి సంద ర్భంగా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో చెన్ను భాస్కర్,కళావతి దంపతు లచే శ్రీకృష్ణుని కళ్యాణం మరియు తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో మండపంలో శ్రీకృష్ణుని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా తోరణాల తోమండపం అలంకరించారు. ఈ సందర్భ ంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ యా దవ కుల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణ పరమాత్ముడు యొక్క కళ్యాణం ప్రతి సంవత్సరం ఇదే రోజున ఆనవాయితీగా జరుపుకోవడం అభినందనీయమని, ఈ



కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కర్నీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు వాగదాని రామకృష్ణ యాదవ్ చిర్ర లింగయ్య పెద్ద మింగిరాజు పూల వెంకన్న బాల యేసు,శివకృష్ణ, గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ఉపసర్పంచ్ గోవిందు, భాగ్యమ్మ పంపాద్రి, గోవిందు బుజ్జి, కోసూరి సురేష్, గోపయ్య, తల్లాడ మండల యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలకు చట్టసభల్లో...
# 33 శాతం రిజర్వేషన్ సాధిద్దాం

వనపర్తి, మార్చి 7, మనం ప్రతినిధి: అసెంబ్లీ పార్లమెంట్ చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్ పోరాడి సాధిద్దామని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పి. కళావతమ్మ పిలుపునిచ్చారు. ఇందుకై పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను వనపర్తి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జయమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. మహిళా ఉద్యోగులు జయశ్రీ దేవమ్మలను శా లువాలతో సత్కరించారు. స్వీట్లు పంచుకు న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యా. దికారంలో మహిళల భాగం పెరిగితేనే మహిళ లు అనుకూల చట్టాలు వస్తాయన్నారు. మహిళ ల సమస్యలు, కష్టాలు వారికే తెలుసన్నారు. మహిళలే మహారాణులు అనే చాలామంది వంటింటికే మహిళలను పరిమితం చేస్తున్నా రని వాపోయారు.

కొన్ని తరాల నుంచి మహిళలు పాలించారని యుద్ధాలు చేశార న్నారు. ఇప్పుడుఅన్ని రంగాలలో ప్రజాస్వా మ్యంలో పాలన చేస్తున్నారన్నారు. మహిళలు, బాలికలపై హత్యలు అత్యాచారాలు పెరిగిపో యాయని కుటుంబంలోనే మగ పిల్లలకుస్త్రీని గౌరవించాలని నేర్పితే ఈ పరిస్థితి రాదన్నారు. ఆడపిల్లలను కుటుంబం ఎక్కువ ప్రోత్సహిస్తే సమాజం మరింత ముందుకెళుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయ కులు జయమ్మ, జయశ్రీ, లావణ్య, జ్యోతి, వెంకటమ్మ, జయశ్రీ, దేవమ్మ బాలీశ్వరమ్మ, సి పిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్య దర్శి కురుమయ్య, పానగల్ మండల మాజీ కా ర్యదర్శి శివకుమార్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కా ర్యదర్శి వంశీ, పట్టణ కార్యదర్శి విజయ్, నా యకులు భానుసాగర్ పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### - సీనియర్ సివిల్ జడ్జీ కోర్టు ప్రధాన న్యాయమూర్తి వి. రజిని

వనపర్తి, మార్చి 7, మనం ప్రతినిధి: నేటి సమాజంలో మహిళల కోసం ఎన్నో వసతులు సమకూరాయని వాటిని సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో రాణించాలని చట్టా లపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి సీనియర్ సివిల్ జడ్జి ప్రధాన న్యాయమూర్తి వి. రజిని అన్నారు. మంగళవారం వనపర్తి మండలంలో అచ్చుతాపురం గ్రామంలో జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగం మహిళా అభివృద్ధి, సంక్షే మం కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి ప్రోత్సహిస్తుందని ఈ అవకాశాలను మహిళా మణులు అందిపుచ్చుకోవాలని సూచించారు, వరకట్న నిషేధం ఫోక్సో గృహింస నిరోధక చట్టం, ఆస్తిలో సమాన హక్కు తదితర ప్రత్యేక చట్టాలను వీరి కోసం రూపొందించారని వివరి ంచారు. తమ సమస్యను పరిసరించుకోనే వీలు ఉంటుందని వివరించారు. ఉచిత న్యాయ సేవలు మహిళ లందరికి అందించే అవకాశం ఉందని వివరించారు. ఈ సంద ర్భంగా గ్రామంలో మహిళలు సేవలందించిన పలువురు మహిళలను శాలువాతో సన్మానించి అభినందించారు. సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి, అంగన్వాడి మరియు గాయకురాలు మహిళలు వేసిన బొడ్డెమ్మలు పాఠకులను ఆక ట్టుకున్నాయి. ఈ సదస్సులో న్యాయవాదులు జి.ఉత్తరయ్య ముదిరాజ్, పసుపుల తిరుప తయ్య , డేగల కృష్ణయ్య, జయలక్ష్మి లోకదాల త్ సిబ్బంది నాగరత్నమ్మ, గ్రామ మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి

# మన్యంకొండ దేవస్థానంలో యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్ల సామాజిక సేవా కార్యక్రమం





మహబూబ్‌నగర్, మార్చి 7, మనం న్యూస్: మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ స్వామి దేవస్థానం వద్ద నేడు అలివేలు మంగమ్మ కళ్యాణ మహోత్సవం సందర్భంగా దాదాపు 100 మంది యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు పెద్ద ఎత్తున సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ ఆధ్వర్యంలో ఎంవిఎస్ డిగ్రీ కళాశాల ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఐ ఆర్ సి ఎస్ కోఆర్డినేటర్ బాబుల్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు గత ఏడు వారాలుగా సేవా కార్యక్రమాలను ప్రతి శనివారం కొనసాగిస్తున్నట్టు వెల్లడించారు. నేడు కళ్యాణ మహోత్సవానికి దాదాపు 10,000 మంది భక్తులు వచ్చారని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు భోజనం ఇతర ఏర్పాట్లు వాలంటీర్ల సహాయంతో చేయడం జరిగిందని చైర్మన్ నటరాజ్ వెల్లడించారు. యూత్ రెడ్ క్రాస్ సభ్యుల సేవా కార్యక్రమాల పట్ల భక్తులు ప్రజలు హర్షం వ్యక్తం చేసినట్టు ఆయన పేర్కొన్నారు. క్రమంలో యూత్ రెడ్ క్రాస్ ఎంబిఎస్ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# మంత్రి నిరంజన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



వనపర్తి, మార్చి 7, మనం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని బిఆర్ఎస్ నాయకులు గట్టుగాని పల్లి శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. మంత్రి భుజం నొప్పితో భుజానికి చిన్న శస్త్రచికిత్స యశోద హాస్పిటల్‌లో చేయించుకున్నారు.ఈ పూజా కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, నాయకులు పురుషోత్తం రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వరరావు, రవిప్రకాష్ రెడ్డి, గోపాల్ పేట జెడ్పీటీసీ మంద భార్గవి నియోజకవర్గం లో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంఎల్‌సీగా దేశపతి శ్రీనివాస్ ఎంపికపై హర్షం



నాగర్‌కర్నూల్, మార్చి 7, మనం న్యూస్: బిఆర్ ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ కవి గాయకుడు ఉద్యమకారులు దేశపతి శ్రీనివాస్‌ను యంయల్‌సిగా ఎంపిక చేయడం హర్షనీయమని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక, తెలంగాణ వికాస సమితి ,వెన్నెలసాహిత్య అకాడమీ పేర్కొన్నది. తెలంగాణ ఉద్యమ కాలం నుండి ఈనాటి వరకు కేసీఆర్‌కు బిఆర్ఎస్ పార్టీకి విశిష్ట సేవలందిస్తున్న దేశపతిని ఎంపిక చేయడం హర్షనీయమని నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు వనపట్ల సుబ్బయ్య, గౌరవ అధ్యక్షులు కందికొండ మోహన్, తెలంగాణ వికాస సమితి రాష్ట్ర నాయకులు చింతలపల్లి భాస్కర్ రావు,వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షుడు ముచ్చ దినకర్ , వహీద్ ఖాన్,కల్వకోల్ మద్దిలేటి నీరటి బాలీశ్వర్,వెంకట్ పవార్, ఎదిరెపల్లి కాశన్న,యం.డి.ఖాజా,చిక్కొండ్ర రవి అన్నారు. ఈ ఎంపిక చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు.

# మహిళల అభివృద్ధే దేశాభివృద్ధి

- మేయర్ పునుకొల్లు నీరజ, పీడీ విద్యాచందన
- టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం
- విశిష్ట సేవలందించిన 15మంది మహిళా ప్రతినిధులకు ఘన సన్మానం
- మహిళలను గౌరవించుకోవడం మనదేశ సాంప్రదాయం
- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కొరకొప్పు రామారావు

ఖమ్మం, మార్చి 7, (మనం బ్యూరో): మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతూ తామెక్కడ తక్కువ కాదని అత్యధికంగా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నామని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డీఆర్డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మేరుగు చందనలు అన్నారు. మంగళవారం టిటిడిసి భవనంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం సారధ్యంలో జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు అధ్యక్షతన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ, డీఆర్డీఓ పీడీ విద్యా చందన మాట్లాడుతూ.. సమయపాలనతో క్రమశిక్షణ కలిగి నిరంతర అభ్యసన చేసే మహిళ ఉన్నత శిఖరాలను అధిరోహించున న్నారు. మొట్టమొదటిగా దేశంలో చదువులో సావిత్రిబాయిపూలే, త్యాగంలో రమాబాయి, పోరాటంలో ఝాన్సీ రాణి, చాకలి ఐలమ్మ, ప్రేమలో మదర్ థెరిస్సా ఇలా చెప్పుకుంటూ పోతే నాటి నుండి నేటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు మహిళలు దేశాభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తున్నారని అన్నారు. వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 15 మంది మహిళా ప్రతినిధులకు శాలువలతో ఘన సన్మానం నిర్వహించారు. విద్యారంగం నుండి లావణ్య, శ్రీవిద్యా, హైమావతి, అడ్వకేట్ రంగం నుండి అరుణ చౌహాన్, టైలరింగ్ రంగం నుండి విష్ణుప్రియ, దుర్గాభవాని, వైద్య రంగం నుండి లిఖిత చౌదరి, మహిళ మండలి నుండి టి.పద్మ , రియల్ ఎస్టేట్ వ్యాపార రంగం నుండి ఎండీ గౌసీయా, వైస్ ప్రిన్సిపాల్ ఎస్కే షాహిన్ సన్మానం పొందినవారిలో ఉన్నారు. మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మేయర్ పునుకొల్లు నీరజ, పిడి విద్యాచందన లకు నిర్వాకులు ఘన సన్మానం నిర్వహించారు. అనంతరం మహిళా దినోత్సవ నిర్వాహకులు టిపి టిఎఫ్ జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు మాట్లాడుతూ.. మహిళలను గౌరవించుకోవడం మనదేశ సంప్రదాయ



మన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం మహిళలకే సాధ్యమన్నారు. జిల్లా మహిళా మండలి అధ్యక్షురాలు టి పద్మావతి మాట్లాడుతూ.. క్రమశిక్షణతో మహిళలు సాధికారిత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ హైమావతి, వికాస్ స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీవిద్యా, 54వ కార్పొరేటర్ మోతారపు శ్రావణి, రియల్ ఎస్టేట్ ప్రతినిధి ఎండీ. గౌసియా, తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ పోరం జిల్లా సలహాదారు అక్షయ చౌహన్ సింగ్, జిల్లా ప్రచార కార్యదర్శి ఎస్కే పకృద్దిన్, జిల్లా సభ్యులు యన్. వేణు, టు టౌన్ పట్టణ అధ్యక్షుడు పి నరసింహారావు, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గిరిజన గ్రూప్-4 అభ్యర్థులకు ఉచిత శిక్షణ



భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్): గిరిజన అభ్యర్థులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించేలా ఐటీడీఏ ద్వారా సహకారం అందించడం కొరకు ఐటీడీఏ భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం జిల్లాలో గల గిరిజన నిరుద్యోగ యువతీ ,యువకులకు గ్రూప్- 4 ,ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షల కై రెండు నెలలు ఉచిత శిక్షణ కల్పించుటకు దరఖాస్తులను స్వీకరించబడునని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి గౌతం పో ట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల గ్రూప్ -4, ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలకు పోటీ పడే గిరిజన యువతి, యువకులు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ ,టి ఎస్ పి ఎస్ సి గ్రూప్- 4 ,అప్లికేషన్ ఫామ్, పాస్ ఫోటో, కులము, ఆదాయం ,ఆధార్ కార్డు ,స్టడీ పత్రాలతో భవిత సెల్ ఐటిడిఏ భద్రాచలం ,యూత్ ట్రైనింగ్ సెంటర్, సుదిమల్ల- ఇల్లందు/ యూత్ ట్రైనింగ్ సెంటర్ మద్దులపల్లి ఖమ్మం నందు ఈనెల 13 తేదీ లోగా దరఖాస్తు చేసుకొనగలరని ,ఇంకా వివరాలకు వై టి సి ఇల్లందు 8 1 0 6 1 4 1 5 05 ,వై టి సి ఖమ్మం 9 6 7 6 7 4 4 7 4 2,భవిత సెల్ ఐటీడీఏ భద్రాచలం 8 1 4 3 8 4 0 9 0 6 ఫోన్ నెంబర్లను సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

## హోలీ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా





మణుగూరు, మార్చి 7 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక శాసనసభ్యులు ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజనవిభాగం నాయకులు, పలువురు ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో హోలీ వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ హోలీ పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్తాయన్నారు, చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసులో వారు ఎంతో సంతోషంగా హోలీ జరుపుకోవడం ఆనాదిగా వస్తుందన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని పండుగలను ప్రజలు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు, మన సాంస్కృతి సాంప్రదాయాలను పండగలు చాటి చెబుతాయని పేర్కొన్నారు, భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవి ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు, హోలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచార సంప్రదాయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు, తెలంగాణ రాష్ట్ర మరియు, జిల్లా, పినపాక నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

**హోలి వేడుకల్లో మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ని మర్యాదపూర్వకంగా కలిసి రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన. మణుగూరు డిఎస్పి కెవి రాఘవేంద్రరావు , మణుగూరు సిఐ ముత్యం రమేష్ , ఈ. బయ్యారం సిఐ బూర రాజగోపాల్ , అశ్వాపురం సిఐ చెన్నూరి శ్రీనివాస్, ఎస్ఐ రాజకుమార్, పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం, రమణీయం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



దుమ్ముగూడెం, మార్చి 7 (మనం న్యూస్):దుమ్ముగూడెం మండలంలో గల పవిత్ర గోదావరి నది తీరాన సున్నంబట్టి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ తంతులో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, స్వామివారి అమ్మవార్ల ప్రవరలు, యజ్ఞోపవీత ధారణ, నూతన వస్త్రాల సమర్పణ, జిలకర బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాల వేడుక వంటి కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేదమంత్రాల సాక్షిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా హోళీ వేడుకలు

కారేపల్లి రూరల్, మార్చి 7, (మనం న్యూస్): మండలంలో మంగవారం ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. ఉదయం నుండి పలురకాల రంగులతొ చిన్నా పెద్దా తేడాలేకుండా తమ తమ స్నేహితులకు రంగులు చల్లారు. యువత రాత్రి కామదహనం చేసిన సమయం నుండి పలు గ్రామాలలొ హోలీ సంబరాలు ఉయదం వరకు కొన సాగాయి. మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలొ హోలీ వేడుకలు ఘనంగా



నిర్వహించారు. రంగు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. మండల అధికారులు, ప్రజాప్రతి నిధులు మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, టిపిసిసి మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సిపిఐ మండల కార్యదర్శి బోళ్ళ రామస్వామి, టిపిడి గ్రామ శాఖా అధ్యక్షుడు ఎండి యాకూడ్ అలి, న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాశ్ మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సమానమని చాటి చెప్పే పండుగ హోలీ అన్నారు. మనుషుల మధ్య ఎటువంటి బేధాభిప్రాయాలు ఉన్నా రంగుల చల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా ప్రతి ఒక్కరూ పండుగ జరుపుకోవడం హోలీకి మాత్రమే ఉన్న ప్రేత్యకగా పేర్కొన్నారు.



దుమ్ముగూడెంలో....

దుమ్ముగూడెం మండలంలో పలు గ్రామాలలో హోలీ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. మండలంలోని ప్రతి గ్రామంలోని యువత, చిన్నారులు, పెద్దలు ఎంతో ఉత్సాహంతో ఈ హోలీ వేడుకల్లో పాల్గొని కేరింతలు కొట్టారు. ముఖ్యంగా యువత తమ తమ స్నేహితులను కలుపుకొని గ్రామాల్లో తిరుగుతూ, రంగుల పులుముకొని కేరింతలు కొడుతూ, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఎంతో ఉత్సాహంగా ఈ హోలీ పండుగను జరుపుకున్నారు.

## ప్రజాస్వామ్యానికి ప్రథమ శత్రువు బీజేపీ

- జిల్లా ప్లీనంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్): ప్రజాస్వామ్యానికి ,లౌకిక తత్వానికి ప్రథమ శత్రువు బిజెపి అని తన మతోన్మాద చర్యల ద్వారా దేశంలో ప్రజల మధ్య సమైక్యతకు బిజెపి విగాథం కలిగిస్తుందని ప్రజా సంక్షేమం కోసం దేశ సమైక్యత కోసం బిజెపిని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా ప్లీనం సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం జ్యోతి, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా ప్లీనం సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రశాంతంగా ఉన్న ప్రజల మధ్య బిజెపి మత ఉద్రిక్తతలను రెచ్చగొడుతుందని విమర్శించారు. ఎన్నికల నాడు దేశ ప్రజలకు బిజెపి ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయలేదని విమర్శించారు. దేశ సంపదను కొద్దిమంది బడా కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని పేర్కొన్నారు. అంబానీ, అదాని అభివృద్ధే దేశం అభివృద్ధి లాగా బిజెపి భావిస్తుందని తమ్మినేని పేర్కొన్నారు. దేశ ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోయిందని ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని నిరుద్యోగం విపరీతంగా పెరిగిందని తమ్మినేని గుర్తు చేశారు. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజానీకం అతలాకుతలం అవుతున్నారని బిజెపికి మాత్రం దేశంలోని సామాన్య ప్రజల గోడు పట్టడం లేదని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావడం కోసమే బిజెపి రాజ్యాంగ వ్యవస్థలన్నిటిని ధ్వంసం చేస్తుందని సిపిఎం పేర్కొన్నది. ప్రజలమధ్య భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందటమే బిజెపి లక్ష్యంగా ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలు పూర్తిగా నాశనం చేస్తున్నాయని పేర్కొన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రజల కొనుగోలు శక్తి పెంచాలని ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు .బిజెపి పాలనలో దేశంలో సామాజిక ,ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగాయని పేర్కొన్నారు. ప్రజాస్వామిక హక్కుల పైన పౌర హక్కుల పైన బిజెపి ఉన్మాదపూరితమైన దాడులను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరకట్ట నిర్మాణంపొడిగింపుకు భద్రాచలం అభివృద్ధికి 1000 కోట్లు నిధులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గోదావరి వరదల సమయంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయటం కోసం సిపిఎం పోరాడుతుందని తెలిపారు. భద్రాచలం అభివృద్ధి, భద్రాచలం ప్రజల సంక్షేమం కోసం సిపిఎం అనేక పోరాటాలను, త్యాగాలను చేసిందని గుర్తు చేశారు. సిపిఎం పోరాటాలు ,సిపిఎం ప్రజాప్రతిని కృషి, సిపిఎం నాయకుల బలిదానాల వల్లనే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి సాధించిందనిఅన్నారు. రానున్న ఎన్నికల్లో భద్రాచలం గడ్డపై ఎర్రజెండాను ఎగరేస్తామని ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**సిపిఎం నియోజకవర్గ కో కన్వీనర్గా కారం పుల్లయ్య ఎన్నిక :**

సిపిఎం భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ కో కన్వీనర్ గా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య ఎన్నికయ్యారు. పార్టీ జిల్లా ప్లీనం లో రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కారం పుల్లయ్యను కో కన్వీనర్ గా ప్రకటించారు. మచ్చా వెంకటేశ్వర్లకు తోడుగా పార్టీ కార్యక్రమాలను మరింత వేగంగా అన్ని గ్రామాల్లోకి తీసుకెళ్లడం కోసం కారం పుల్లయ్యను కోకన్వీనర్ గా నిర్ణయించింది. పార్టీ జిల్లా ప్లీనం సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ములుగు జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్, కొక్కెరపాటి పుల్లయ్య, కే బ్రహ్మచారి, ఎంబి నర్సారెడ్డి ,పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు పిట్టల రవి, పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, ములుగు జిల్లా నాయకులు బి రెడ్డి సాంబశివ, దబ్బకట్ల లక్ష్మయ్య, రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, గడ్డం స్వామి, మర్లపాటి రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారత సాధించినప్పుడే మహిళలకు నిజమైన గౌరవం





- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళల అభిప్రాయాలు

తిరుమలాయపాలెం, మార్చి 7, (మనం న్యూస్): సమాజంలో మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు మహిళలకు చట్టసభల్లో 50% రిజర్వేషన్ కల్పించి గౌరవించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పలు మహిళా నాయకురాలు కోరుతున్నారు సమాజంలో స్త్రీ పాత్ర ఎంతో ముఖ్యమని స్త్రీ లేనిదే సమాజ ఉనికి లేదని స్త్రీల పట్ల ప్రతి ఒక్కరు గౌరవప్రదంగా నడుచుకోవాలని మహిళలు కోరుతున్నారు ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన జరుగు ప్రపంచ మహిళా దినోత్సవాన్ని వివిధ దేశాల్లో నిర్వహిస్తున్నారు. మహిళలు సామాజిక సామ్యవాద రాజకీయ హాలో రాణించినప్పుడే వాళ్లకు నిజమైన గౌరవం దక్కుతుందని అభి ప్రాయ పడుతున్నారు భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా తల్లి గర్భంలోనే ఆడ శిశువును





తొలగించుట వలన ఇప్పుడు దేశంలో మహిళల కొరత ఏర్పడిందని ఒక మహిళకు ఐదుగురు పురుషులు ఉన్నారని భారతదేశంలో మహిళల కంటే పురుషులు ఎక్కువ ఉన్నారని దీనివల్ల మానవ సమాజానికి పెనుముప్పు వాటిల్లు తుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు ప్రతి దేశంలో మహిళలకు ఎంతో గౌరవిస్తు న్నారు కానీ భారతదేశంలో ఇప్పటికి మహిళలపై లైంగిక దాడులు అణిచివేత పురుషులకు మహిళలకు వివక్షత చూపుతూ వస్తున్నారని అన్నారు 75 సంవత్సరాల వసంతంలో కూడా మహిళలకు ఇంకా రక్షణ లేకుండా పోయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**ప్రతి ఆడపిల్లలు విద్యనభ్యసించినప్పుడే వారికి నిజమైన గౌరవం : కస్తూరిబా గాంధీ స్పెషల్ ఆఫీసర్ రమాకుమారి**

ప్రతి ఆడపిల్లలు విద్య అభ్యసించినప్పుడే వారికి నిజమైన గౌరవం ఏర్పడుతుందని ప్రతి ఆడపిల్ల తన స్వయం శక్తితో జీవించగలరని ఆడపిల్లలను కి జన్మనిచ్చిన తల్లిదండ్రులు ప్రతి ఒక్కరిని చదివించాలని ఆమె కోరారు.

**మహిళలపై మగవారి పెత్తనం పోవాలి : పిఓడబ్ల్యూ నాయకురాలు గోకినపల్లి సరోజన**

మహిళలపై మగవారి పెత్తనం పోయినప్పుడే వారికి నిజమైన స్వేచ్ఛ లభిస్తుందని ప్రతి రంగాల్లో మహిళలు రాణించాలంటే మగవారు వంటింటికే పరిమితం చేయొద్దని వారు చేసే పనిలో నైపుణ్యాన్ని గుర్తించి వారిని స్వేచ్ఛగా వదిలినప్పుడు అద్భుతమైన విజయాలు సాధిస్తారని ఆమె అన్నారు.

**ప్రతి మహిళ ప్రశ్నించేతత్వం నేర్చుకోవాలి : ఐకెపి ఎపిఎం అలివేలు మంగ**

సమాజంలో మహిళలు మహిళ సాధికారత సాధించినప్పుడే వారికి నిజమైన గౌరవం దక్కుతుందని ప్రతి మహిళ ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని మగవారిపై ఆధారపడకుండా స్వయం శక్తితో ఎదగాలని సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు.

**మహిళా రాజకీయ నాయకులను గౌరవించాలి : పిసిసి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకులు రామసహాయం మాధవరెడ్డి**

చట్ట సవరణలో మహిళలకు రిజర్వేషన్ తో పాటు మహిళా రాజకీయ నాయకులను గౌరవించాలని మహిళ రాజకీయ నాయకులను ఎంతో మంది సోషల్ మీడియాలను పత్రికల్లోనూ విమర్శిస్తున్నారని దానిని మేము పూర్తిగా ఖండిస్తున్నామని మహిళలు పురుషులకు సమానంగా సమాజాభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని అన్నారు.

## ఖమ్మం కొత్తగూడెం

### ఏకులపోతమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తాటి



దమ్మపేట, మార్చి 7 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మెద్దుల గూడెం గ్రామ శివారులో ఏం చేసి అన్న శ్రీ ఏకులు పోతమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే టి పి సి సి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు తాటి వెంకటేశ్వర్లకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మురహరి రాంబాబు దొడ్డ రమేష్ దొడ్డ భాస్కరరావు సత్యనారాయణ ఆలయ కమిటీ వారు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నాయకులు సీతారాం మృతి

- పార్థీవ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి తుమ్మల



దమ్మపేట, మార్చి 7 (మనం న్యూస్): భద్రాద్రి జిల్లా,దమ్మపేట మండలం మందలపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు నలగుళ్ల సీతారాం సోమవారం రాత్రి రోడ్ ప్రమాదంలో మరణించారు, వారి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగింది. వారి వెంట పమోయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ,జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ,ఎంపీటీసీ దేవరపల్లి బుజ్జియ్య ,మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు ,నాయకులు నలగుళ్ల సత్యనారాయణ మన్యం రమేష్ బాబు ,కో ఆప్షన్ ఎంపీటీసీ బుడే ఎస్కే అబ్బాస్ అలీ కేవీ సత్యనారాయణ తదితరులు ఉన్నారు

### హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి టౌన్, మార్చి 7 (మనం న్యూస్): సత్తుపల్లి పట్టణంలో వివిధ వ్యాపారాలు చేస్తూ నివాసం ఉంటున్న రాజస్థానీ, బీహార్, ఉత్తరప్రదేశ్ కు చెందిన మార్వాడీలు లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. మార్వాడిలతో కలిసి ఆటపాట ఆడి ఎమ్మెల్యే సండ్ర వారికి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.మన సంస్కృతి, సాంప్రదాయాలను పండుగలు చాటి చెబుతాయని ఎమ్మెల్యే సండ్ర పేర్కొన్నారు. భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవని, ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. హోలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచారాలు, సాంప్రదాయాల గురించి తెలియజెప్పాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సండ్ర స్పష్టం చేశారు.

### సీతారాం పార్థీవదేహానికి నివాళులర్పించిన తాటి



దమ్మపేట, మార్చి 7 (మనం న్యూస్): దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో నల్లగళ్ళ సీతారాం సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే టి పి సి సి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు నల్లగుళ్ల సీతారాం నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలవమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో లచ్చయ్య దొర , మీసేవ రామారావు , చీమల కృష్ణ , వలి పాషా మురహరి రాంబాబు , ధర్మ హీరో హోండా మోహన్ రాంబాబు అడపా కృష్ణయ్య , తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఘనంగా వసంతోత్సవం వేడుకలు



భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్) : ఈ నెల 30 న జరగనున్న సీతారాముల కళ్యాణానికి పాల్గుణ పౌర్ణమి సందర్భంగా ఈ



రోజు నుంచి పనులు ప్రారంభించిన ఆలయ అధికారులు. రోలు రోకలికి పూజలు చేసి ముత్తైదువులతో పసుపు కొమ్ములు దంచి పసుపు తయారు చేసి కళ్యాణ తలంబ్రాలు కలిపిన మహిళలు. అనంతరం డొలోత్సవం, వసంతోత్సవం వేడుకలు. తలంబ్రాలుకలపడానికి అధిక సంఖ్యలోఆలయం వద్దకు కదిలి వచ్చిన మహిళలు. ఈ కార్యక్ర మంలో దేవస్థానంఅర్చకులు,ఆలయసిబ్బంది, పట్టణ ప్రముఖులు హాజరైనారు.

## భూ అక్రమాలకు నాకు ఎటువంటి సంబంధం లేదు..

- 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయాల్లో ఎటువంటి అన్యాయాలకు అక్రమాలకు పాల్పడలేదు..
- మావోయిస్టు పార్టీ నాయకులు నామీద విమర్శ చేయడంలో పునరాలోచించాలి..
- తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుంచి ప్రజల కోసమే నిస్వార్ధంగా సేవ చేశాను..- కొడాలి శ్రీనివాసన్



భద్రాచలం, మార్చి 7 (మనం న్యూస్) : భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు నాయకులు నా మీద చేస్తున్న ఆరోపణలు ఖండిస్తున్నాను భద్రాచలం పట్టణంలో ఐటీడీఏ రోడ్లో ఉన్న చెరువు అక్రమాలకు కొడాలి శ్రీనివాసన్ పాత్ర ఉందని మావోయిస్టు పార్టీ నాయకులు ఆరోపించడం సరైన పద్ధతి కాదని మావోయిస్టులు మరోసారి పునరాలోచించుకోవాలని కొనాలి శ్రీనివాస్ అన్నారు. తెలు గుదేశం పార్టీ ప్రారంభించి అంచెలంచెలుగా పార్టీ కోసం ఏజెన్సీలోని పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నిస్వార్థంగా సేవ చేశానని 45 ఏళ్ల తెలుగుదేశం పార్టీ రాజకీయాల్లో ఏనాడు కూడా అన్యాయాలకు అక్రమాలకు పాల్పడలేదని ,పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా పార్టీ కార్యక్రమాలతో పాటు న్యాయవాదిగా జీవనం సాగిస్తూ అనేకమంది పేద ప్రజలకు న్యాయ సహాయం ఉచితంగా చేశారని నా మీద ఇటువంటి ఆరోపణలు చేయటం బాధ కలిగించాయని కొడాలి శ్రీనివాసన్ అన్నారు.. అక్రమాలను ఎప్పుడు ప్రోత్సాహం కూడా చేయలేదని ఇటువంటి ఆరోపణలపై విచారణకు సిద్ధంగా ఉన్నానని అన్నారు.

## పోలీసు కమిషనరేట్‌లో ఘనంగా హోలీ వేడుకలు



కరీంనగర్ బ్యూరో, మార్చి 7 (మనం న్యూస్: కరీంనగర్ పోలీస్ కమిషనర్ కేంద్రంలో మంగళవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని స్థాయిలకు చెందిన పోలీసులు కుటుంబ సభ్యులుగా కలసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. బ్యాండ్ మేళాలు, నృత్యాల మధ్య ఆనందాలను పంచుకుంటూ రంగుల్లో మునిగి తేలారు. అన్ని స్థాయిలకు చెందిన పోలీసులు ఒక బృందంగా బయలుదేరి పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు ను కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు అన్ని స్థాయిల కు చెందిన పోలీసులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సిపి ఆధ్వర్యంలో పోలీసులు కమిషనర్ క్యాంపస్ నుండి మొదలుకొని డిఐజి కార్యాలయం వరకు నృత్యాల మధ్య వెళ్ళి డిఐజి కె.రమేష్ నాయుడుకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సిపి సుబ్బారాయుడు, డిఐజి రమేష్ నాయుడుల ఆధ్వర్యంలో పోలీసులు కలెక్టర్ క్యాంపు కార్యాలయం వరకు బ్యాండ్ మేళాలతో నృత్యాలు చేస్తూ వెళ్లి కలెక్టర్ కర్ణన్ దంపతులకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిఎస్.శ్రీనివాస్,ఏసిపిలుతుల శ్రీనివాసరావు,కరుణాకర్ రావు, జె.విజయసారధి, సి.ప్రతాప్, ఎస్బిఐ జి.వెంకటేశ్వర్లు, ఇన్స్పెక్టర్లు సిహెచ్ నటేష్, లక్ష్మీ బాబు, దామోదర్ రెడ్డి, విజ్ఞాన్ రావు, తిరుమల్, నాగార్జున రావు, ఆర్ఐలు సురేష్, మురళి, మల్లేశం, శేఖర్‌బాబులతో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వికలాంగులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న పోలీస్ కమిషనర్**

హోలీ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు తనకు ఎదురైన వికలాంగులను కలిసి హోలీ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటుగా వారికి స్వీట్లు పంపిణీ చేశారు.



# కళ్యాణం... కమనీయం

- వైభవంగా వెంకటేశ్వరస్వామి కళ్యాణం
- భారీగా హాజరైన మహిళలు
- కళ్యాణ క్రతువును వివరించిన అర్చకులు
- శ్రద్ధగా ఆలకించిన భక్తులు



కారేపల్లి, మార్చి 7 (మనం న్యూస్) : కారేపల్లిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం కమనీయంగా, కన్నుల పండుగగా, వైభవంగా జరిగింది. హోలీ పండుగ రోజున ప్రతి సంవత్సరం జరిగే కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో కళ్యాణ అర్చకులు గుడుంబై రవికిరాణాచార్యులు, మురళికృష్ణ శర్మలు స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. తెర్దారుపల్లికి చెందిన పెండ్యాల లక్ష్మినారాయణ, నాగమణి, పెండ్యాల జగదీష్, కుసుమ, పెండ్యాల ఉదయ్‌బాస్కర్, రమారాజేశ్వరి, వెన్ను హనుమంతరావు, స్పందన, పోతునూక నాగేశ్వరరావు, రేవతి దంపతులు పీతలపై కూర్చొని కళ్యాణ క్రతువును నిర్వహించారు. కళ్యాణం నిర్వహిస్తున్న పూజారి రవికిరణాచార్యులు కళ్యాణ క్రతువుకు సంబంధించిన ఒక్కొక్క ఘట్టాన్ని వివరిస్తూ, వాటికి తగు ఉదాహరణలు చెపుతూ శ్రాస్త్రోక్తంగా



భక్తులకు వివరించగా భక్తులు సైతం శ్రద్ధగా ఆలకించి, స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఆసక్తిగా తిలకించారు. అనంతరం పెండ్యాల లక్ష్మినారాయణ కుటుంబ సభ్యులు ఆలయానికి అబివృద్ధికై లక్ష నూటపదహారు రూపాయల చెక్కును డిపాజిట్ చేయడానికి విరాళంగా దేవాదాయ శాఖా అధికారులు నల్లమోతు శేషయ్య, పగడాల మోహన్ కృష్ణకు అందచేశారు. అనంతరం అర్చకులు పీతలపై కూర్చున్న వారికి ఆశీర్వచనం, స్వామి వారి తలంబ్రాలు అందచేశారు. కళ్యాణ మహోత్సవానికి దేవాదాయ శాకా సిబ్బంది నల్లమోతు శేషయ్య, పగడాల మోహన్ కృష్ణలు ఏర్పాట్లు చేశారు. కాగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, టిపిసిసి మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల కళ్యాణాన్ని వీక్షించి స్వామివారికి పూజలు నిర్వహించారు.

## ప్రస్తుత ప్రపంచంలో మహిళలే అన్ని రంగాల్లో ముందున్నారు

- ప్రపంచంలో స్త్రీ లేని రంగం లేదు
- ఫొటోగ్రఫీలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మహిళా మణి పార్వతి
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పార్వతిపై "మనం" ప్రత్యేక కథనం...



మధిర, మార్చి 7 (మనం న్యూస్): ప్రపంచవ్యాప్తంగా మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విజయాలను గౌరవించడానికి ఏటా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు. ఈరోజుని కొన్ని దేశాలు సెలవు దినంగా ప్రకటించారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన హక్కులు కావాలంటూ ఎంతో మంది ఇప్పటికీ పోరాటం చేస్తూనే ఉన్నారు. మహిళా దినోత్సవం పుట్టుక వెనుక దాదాపు 15 వేల మంది అతివల అడుగులు ఉన్నాయి. పురుషులతో సమానమైన హక్కుల కావాలంటూ 1908 లో న్యూయార్క్‌లో భారీ ఎత్తు ప్రదర్శన నిర్వహించారు. అలా 1909 లో అమెరికాకు చెందిన సోషలిస్టు పార్టీ జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది. వంటింటికే పరిమితం కాకుండా వివిధ రంగాల్లో అంతర్జాతీయ మహిళా లోకం వివిధ రంగాల్లో రాణిస్తూ మగవారికి ఏమాత్రం తీసుకొని విధంగా అద్భుత విజయాలను సాధిస్తు న్నారు. అందులో భాగంగా మన మధిర ప్రాంత మహిళా మణి ఫొటోగ్రఫీ రంగంలో రాణిస్తూ ప్రాంత ప్రజల ఆదరాభిమానాలను పొందుతునారు. అంతేకాకుండా మధిర మండల ఫోటోగ్రఫీ అసోసి యేషన్ కు అధ్యక్షులు ప్రముఖుల ప్రశంసలు పొం దుతున్నారు ఆమె మన నేటి మహిళ పార్వతి. మధిర మెయిన్ బజార్లో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఓం సాయి ఫోటో స్టూడియో స్థాపించి మహిళా మణులు ఎందరికో స్ఫూర్తి దాతగానిలిచారు. ఈరోజు రేపటి జ్ఞాపకం గడిచిన రోజులుజ్ఞాపకాలని కాలగర్భంలో కలిసిపోయి తిరిగి వెనక్కి తీసుకు రాలేని మధుర జ్ఞాపకాలను తన కెమెరాతో క్లిక్ అనిపించి తరతరాలకు దించే తీపి జ్ఞాపకా లుగా నిలిపె ఫొటోస్ తీస్తూ అత్యంత నైపుణ్యం కనబరుస్తూ అనేక అవార్డులు రివార్డులు పొందిన మన పార్వతి ఈనాటి మహిళా మణులకు ఆదర్శం. ఆమెకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకా ంక్షలు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా హోలీ సంబురాలు

- సంబురాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పీ



మహబూబాబాద్, మార్చి 7 (మనం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లాలో హోలీ వేడుకలు మంగళవారంనాడు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో జరిగిన హోలీ వేడుకలలో జిల్లాకలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ లతోపాటు పలువురు అధికారులు పాల్గొని సందడి చేశారు. హోలీ వేడుకల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలు రంగుల పండుగ ఉత్సాహంతో జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు



చల్లుకుంటూ ఆనందంగా ఉత్సాహంగా గడిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన హోలీవేడుకల్లో కలెక్టర్ శశాంకతో పాటు ఎస్పీ శరత్ చంద్రపవార్, అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్, డిఎఫ్ఓ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు. వారితోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు.

## బండి సంజయ్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు

కరీంనగర్, మార్చి 7 (మనం న్యూస్): బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి, దాని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలతో కలిసి సంజయ్‌కుమార్ హోలీ సంబరాలు జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాల మధ్య రంగుల పండుగను నిర్వహించుకున్నారు.



## సాగర్‌ను సందర్శించిన జిల్లా న్యాయమూర్తి



నాగార్జునసాగర్, మార్చి 7 (మనం న్యూస్) : నాగార్జునసాగర్ ను మంగళవారం నాడు నల్గొండ జిల్లా న్యాయమూర్తి జగ్జీవన్ కుమార్ కుటుంబ సమేతంగా సందర్శించారు. విజయ్ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి నిడమనూరు కోర్టు న్యాయమూర్తి స్వప్న, స్థానిక సీఐ నాగరాజు , ఎస్ఐ రాంబాబులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు నాగార్జునకొండ మ్యూజియాన్ని, ప్రధాన డ్యామును ,ఎత్తిపోతల జలపాతాన్ని సందర్శించారు. అటు తరువాత బుద్ధవ నాని సందర్శించి బుద్ధుని పాదాలకు పుష్పాంజలి ఘటించారు . బుద్ధ చరిత వనం ,ధ్యానవనం ,జాతకవనం, స్థూప వనం ,మహాస్థూపాన్ని దాని అంతరభాగం లోని ధ్యాన మందిరాన్ని సందర్శించారు. వీరికి స్థానిక గైడు సత్యనారాయణ నాగార్జునకొండ, బుద్ధవనం చారిత్రక విశేషాలను వివరించారు. వీరితోపాటు కోర్టు సిబ్బంది అంజయ్య, లక్ష్మయ్య ,అబ్దుల్ ఖాళీక్ , శివ తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ల హోలీ సంబురాలు

వరంగల్, మార్చి 7, మనం న్యూస్ : హోలీ పండుగ సదర్భంగా హనుమకొండ కలెక్టర్ సిక్త పట్నాయక్ కుటుంబ సభ్యులతో హోలీ సంబరాల్లో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి గోపి దంపతులు పాల్గొన్నారు. ఈ హోలీ వేడుకల్లో ఇరు కలెక్టర్ల కుటుంబ సభ్యులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.







# ఆనందాల కేళీ.. హోలీ







మిరుదొడ్డి, మార్చి 7, మనం న్యూస్: కుల మతాలకు అతీతంగా మిరుదొడ్డి, అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో హోలీ సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా చిన్నా పెద్ద తేడా లేకుండా పార్టీలకు అతీతంగా హోలీ సంబరాలను జరుపుకున్నారు. చిన్నా పెద్ద అంతా ఒక్క చోట చేరి చెడును అంతమొందించిన దినోత్సవాన్ని రంగులు చల్లుకుంటూ సంబురంగా జరుపుకున్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలో యువజన సంఘాల నాయకులు, యువకులు పెద్ద ఎత్తున హోలీ సంబరాల్లో పాల్గొని హోలీ సంబరాలు జరుపుకున్నారు.

**– చిన్నకోడూరులో....**

హోలీ సంబరాలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించిన హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. రంగురంగుల రంగులతో యువత కేరింతలు కొట్టారు. మండల కేంద్రంలో ఎంపిటిసి పానుగంటి శారద రమేష్ తమ కుటుంబ సభ్యులతో హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# సిద్దిపేట

## నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మిరుదొడ్డి, మార్చి 07, మనం న్యూస్ః నిరుపేద కుటుంబాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మిరుదొడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు హైమద్, అల్వాల ఉప సర్పంచ్ దిలీప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అల్వాల గ్రామంలో గ్రామానికి చెందిన రెహనాబేగంకు ఆర్ఈహెచ్ఏఎంఏకు రూ.12 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకట్, మల్లయ్య, నాగరాజు, నితిన్‌తోపాటు అల్వాల గ్రామ తెరాస నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాలు

కొండపాక, మార్చి 7, మనం న్యూస్: కొండపాక మండల పరిధిలోని గిరాయిపల్లి గ్రామంలో మల్లికార్జున స్వామి సహిత నవగ్రహ సహిత బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలు మంగళవారం ఘనంగా సాగుతున్నాయి. ఉత్సవాలు సోమవారం రోజు నుండి ప్రారంభం కాగా రెండవ రోజు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మంగళవారం గణపతి పూజ, నవగ్రహ ఆరాధాన, ఆంజనేయ స్వామికి చందనోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం శాంతి కళ్యాణం, మహా పూర్ణాహుతి, ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి రూ. 2.50 లక్షల ఆర్థిక సాయం



కొండపాక, మార్చి 7, మనం న్యూస్ః లకుడారం సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్యలు ఆలయ నిర్మాణానికి రెండున్నర లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించి హిందూ సాంప్రదాయం పట్ల తమకున్న మక్కువను చాటుకున్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామంలోని వంపు కాకులగడ్డలో నిర్మించిన పెద్దమ్మ దేవాలయ శిఖర నిర్మాణానికి అవసరమయ్యే రూ. 2.50 లక్షలు ముదిరాజ్ కులస్తులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంకణాల కిష్టయ్య, కనకయ్య, కిష్టయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవానికి ఆహ్వానం



దౌల్తాబాద్, మార్చి 7, మనం న్యూస్ః పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవానికి హాజరు కావాల్సిందిగా గాజులపల్లి ముదిరాజ్ కుల సంఘ సభ్యులు పలువురికి ఆహ్వాన పత్రికలు అందజేశారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామంలో ఈనెల 9, 10, 11, 12 తేదీల్లో జరగబోయే పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవానికి జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, ప్రెస్‌క్లబ్ సభ్యులకు మంగళవారం ఆహ్వాన పత్రికలను అందజేశాను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణానికి హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.



## మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా పసులకాడి అంజయ్య



మిరుదొడ్డి, మార్చి 7, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలో మున్నూరు సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పసులకాడి అంజయ్య, ఉపాధ్యక్షులుగా గున్నాల ముత్యం, ప్రధాన కార్యదర్శులుగా ఎలుముల స్వామి, కోశాధికారిగా ఎలుముల శేఖర్, కుంట రాజు, సంయుక్త కార్యదర్శులుగా ఎలుముల లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షులుగా కుంట నారాయణ, సాన కిష్టయ్య, సిరినేని వెంకటయ్య, ఎలుముల స్వామి, సాన రామచంద్రం, గున్నాల బిక్షపతి, గౌరవ కార్యవర్గ సభ్యులుగా సంఘ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పసులకాడి అంజయ్య మాట్లాడుతూ తనపై నమ్మకముంచి తనను ఏకగ్రీవంగా మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్నూరుకాపు సంఘ సభ్యుల సంక్షేమం కోసమై తాను ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. సంఘ సభ్యులు తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దేశపతికి ఎమ్మెల్సీ అవకాశం కల్పించడం సంతోషకరం



గజ్వేల్, మార్చి 7, మనం న్యూస్ః తెలంగా ణ ఉద్యమంలో తన పాట, మాటతో లక్షలాది మందిని చైతన్యపరిచి ఉద్యమ భావజాల వ్యాప్తికి విశేషంగా కృషి చేసిన కవి, గాయకుడు సిద్దిపేట ముద్దుబిడ్డ దేశపతి శ్రీనివాస్‌కు ఎమ్మె ల్యే కోట ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం ఎంతో సంతోషకరమని గజ్వేల్ ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో పని చేసిన ఉద్యమకారులకు, నాయకులకు తప్పకుండా న్యాయం చేస్తారని, అందుకు దేశపతి శ్రీనివాస్ నియామకమే నిదర్శన మన్నారు. దేశపతి కవిగా, గాయకునిగా అనేక రజా ఉద్యమాల్లో తన పాత్రను నిర్వహిం చారని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో లక్షలాది కిలోమీటర్లు ప్రయాణించి వేల సభల్లో పాల్గొని తెలంగాణ ప్రజలకు ఉద్యమ ఆవశ్యకత, తెలంగాణ ఏర్పాటు అవసరాన్ని వివరించారన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్‌కు ఓఎస్‌డిగా విధులు నిర్వహిస్తూ అనేక ప్రభుత్వ కార్యక్రమాల రూపకల్పనలో, ప్రచారంలో దేశపతి శ్రీనివాస్ తనదైన ముద్ర వేశారన్నారు. దేశపతి శ్రీనివాస్‌కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించి నందుకు సీఎం కేసీఆర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## కార్టేవా అగ్రిసైన్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం





దౌల్తాబాద్, మార్చి 7, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామంలో కార్టేవా అగ్రి సైన్స్ పయనీర్ సీడ్ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్సు అనురాధ మాట్లాడుతూ స్త్రీలకు సంబంధించిన ఆరోగ్య సలహాలు సూచనలు అందించారు. మహిళలు నేడు ఏ రంగంలోనూ తక్కువగా లేరని, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో తమదైన శైలిలో రాణించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ భీంరెడ్డి, భానుప్రకాష్, ప్రకాష్‌రెడ్డి, గణేష్, సంగమేశ్వర ట్రేడర్ నాగప్పలు పాల్గొన్నారు.

## రంగు రంగుల రవళి హోలీ



తొర్రూరు, మార్చి 7 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తొర్రూరు శాఖ ఆధ్వర్యంలో హోళీ సంబురాల్లో బీజేపీ శ్రేణులు చాలా ఉత్సాహంగా, ఆనందోత్సాహాలతో జరుపు కోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య మాట్లాడుతూ హోళీ భారతీయులు అత్యంత వైభవంగా జరుపుకునే విశిష్ట మైన పండుగ అని తెలిపారు. విడివిడిగా కాదు,కలివిడిగా కలిసి ఉందాం అని జీవితాలను రంగుల మయం చేసుకుంటూ ఆ నింగిలోని హరివిల్లు ప్రతీ ఇంట విరియాలి అని ఆయన ఆకాంక్షించారు.అందరితో కలిసి ఆనందంగా ప్రతీ ఒక్కరూ హోళీ జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనబోయిన కుమార్, బీజేపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్, ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, బీజేపీ అర్బన్ కార్యదర్శి గంధం రాజు, నాయకులు సుబ్రహ్మణ్యం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఘనంగా హోలీ సంబురాలు



మహబూబాబాద్, మార్చి 7 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ముందుగా ఎస్పి శరత్ చంద్ర పవార్ తమ సిబ్బందితో కలిసి డీజే తో కలెక్టరు కార్యాలయం చేరుకొని హోళి సంబురాలు జరుపుకున్నారు. ఆ తర్వాత కలెక్టరు శశాంక దంపతులు, డి ఎఫ్ ఓ రవి కిరణ్ దంపతులు కలిసి అదిరిపోయే స్టెప్పులతో కార్యక్రమనికి ఓ ఊపు తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ పీ శరత్ పవార్ దంపతులు, కలెక్టర్ శశాంక దంపతులు తో పాటు సీఐ, ఎస్ ఐ లు అందరూ తమ సిబ్బందితో పాటు పాల్గోన్నారు...

## గార్లలో అంబరాన్నంటిన హోలీ సంబరాలు



గార్ల, మార్చి 7 (మనం న్యూస్): చెడుపై గెలిచిన మంచికి ప్రతీకగా చిన్న పెద్ద అనే తారతమ్యాలు లేకుండా సాంప్రదాయ బద్దంగా జరుపుకునే హోలీ వేడుకలు గార్లలో అంబరాన్ని అంటా యి.ఉదయం నుండి సాంప్రదాయ రంగులతో పెద్దలు యువత పిల్లలు ఒకరికి ఒకరు హోలీ శుభాకాంక్షలు తె లుపుకుంటు రంగులు పూసుకున్నారు.మండల వ్యాప్తం గా ప్రజలు హోలీ సంబురాలను ఘనంగా నిర్వహించా రు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ బానోత్ వెంకన్న తన సిబ్బందితో కలసి ఒకరికి ఒకరు రంగులు పూసుకు ంటు హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. యువత నృత్యాలు చేసుకుంటు హోలీ సంబరాల్లో మునిగితేలారు.



# అహ్మదాబాద్ పిచ్ తీరేంటో..?



అహ్మదాబాద్: భారత్ – ఆస్ట్రేలియా జట్ల మధ్య నాలుగు టెస్టుల సిరీస్ ముగింపు దశకు చేరుకుంది. ప్రస్తుతం 2–1 ఆధిక్యంలో టీమ్ఇండియా ఉండగా.. చివరి మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా మార్చి 9 నుంచి ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ఎలాంటి పిచ్‌ను తయారు చేస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే తొలి మూడు టెస్టుల్లో స్పిన్ ట్రాక్ వాడేసిన విషయం తెలిసిందే. అయితే, రెండు టెస్టుల్లో గెలిచిన టీమ్ఇండియాకు మూడో మ్యాచ్‌లో మాత్రం చుక్కెదురైంది.

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తు ఖరారు చేసుకుని.. నాలుగో టెస్టుకు ఫాస్ట్ బౌలింగ్ ట్రాక్‌ను సిద్ధం చేసుకోవాలని టీమ్ఇండియా తొలుత భావించింది. తీరా, ఇప్పుడు విజయం కీలకం కావడంతో స్పిన్ పిచ్‌ను సిద్ధం చేసేందుకే మొగ్గు చూపే అవకాశం ఉంది. అయితే, ఇప్పటి వరకు పిచ్ పరిస్థితి ఏంటనేది తెలియరాలేదు. కానీ, సోషల్ మీడియాలో మాత్రం పిచ్‌కు సంబంధించిన ఫొటోలు దర్శనమిచ్చాయి. బీసీసీఐ నుంచి తమకెలాంటి సూచనలు రాలేదని గుజరాత్ క్రికెట్ అసోషియేషన్ క్యూరేటర్లు తెలిపారు. దీంతో అటు ఆసీస్, ఇటు భారత జట్టు శిబిరాలు సందిగ్ధంలో పడ్డాయి. ఈ పరిస్థితుల్లో టాస్ చాలా కీలకంగా మారే అవకాశం ఉంది. నాలుగో టెస్టుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బానెస్ హాజరవవుతారు.

**క్రీజ్‌లో పాతుకుపోతే..**

గత గణాంకాలను పరిశీలిస్తే.. అహ్మదాబాద్ పిచ్ స్పిన్ బౌలింగ్‌కు పూర్తిగా అనుకూలంగా ఉంది. స్టేడియం పునర్నిర్మాణం తర్వాత ఇక్కడ రెండు టెస్టులు జరిగాయి. ఆ రెండూ ఇంగ్లాండ్‌తోనే కావడం విశేషం. సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో కలిసి లోకల్ బాయ్ అక్షర్ పటేల్ ఇంగ్లాండ్‌ను శాసించాడు. మొత్తం 40 వికెట్లలో 35 వికెట్లను వీరిద్దరే పడగొట్టారు. అలాగే ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ జో రూట్ కూడా పార్ట్ టైమ్ స్పిన్ బౌలింగ్‌తో ఐదు వికెట్ల (5/8) ప్రదర్శన చేయడం గమనార్హం. ఇటీవల రంజీ మ్యాచ్‌లో రైల్వేస్ జట్టు ఏకంగా 508 పరుగులు సాధించింది. కానీ, గుజరాత్ మాత్రం రెండు ఇన్నింగ్స్‌లలోనూ 200+ పరుగులు సాధించి ఇన్నింగ్స్ తేడాతో ఓటమిపాలైంది. కాబట్టి, బ్యాటర్ క్రీజ్‌లో పాతుకుపోతే మాత్రం పరుగులు సాధించడం పెద్ద కష్టం కాదని క్రికెట్ పండితులు అంచనా వేస్తున్నారు.

## అలా జరిగితే భారత్ ఇంటికే..



న్యూఢిల్లీ: బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో మొదటి రెండు టెస్టుల్లో ఘన విజయం సాధించిన టీమ్ఇండియాకు మూడో టెస్టులో కంగారులు గట్టి షాకిచ్చారు. అనుహ్యమైన ఆటతీరుతో మూడో టెస్టులో గెలిచిన ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంది. అయితే, మిగిలిన మరో ఫైనల్ బెర్తు కోసం భారత్, శ్రీలంక పోటీపడుతున్నాయి. 2021–2023 డబ్ల్యూటీసీ చక్రంలో భారత్ ఇంకో మ్యాచ్ (ఆసీస్తో నాలుగో టెస్టు) ఆడనుంది. న్యూజిలాండ్‌తో శ్రీలంక రెండు టెస్టుల్లో తలపడనుంది. ఆస్ట్రేలియాతో జరిగే నాలుగో టెస్టులో భారత్ విజయం సాధిస్తే.. శ్రీలంక, న్యూజిలాండ్ టెస్టు సిరీస్‌తో సంబంధం లేకుండా నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్తుంది. ఒకవేళ భారత్, ఆసీస్ మధ్య జరిగే నాలుగో టెస్టు డ్రా అయి.. న్యూజిలాండ్‌పై శ్రీలంక 2–0 తేడాతో సిరీస్‌ను కీన్‌స్వీప్ చేస్తే టీమ్ఇండియా డబ్ల్యూటీసీ ఫైనల్ ఆశలు గల్లంతవుతాయి. కానీ, కివీస్తో లంకేయులు క్లీన్ స్వీప్ చేయకుండా అంతకంటే తక్కువ తేడాతో విజయం సాధిస్తే భారత్ ఫైనల్కు చేరుకుంటుంది. ఆస్ట్రేలియాతో జరిగే నాలుగో టెస్టులోనూ భారత్ ఓటమిపాలై, న్యూజిలాంప్ సిరీస్ను క్లీన్‌స్వీప్ చేస్తే శ్రీలంక ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ తుదిపోరుకు అర్హత సాధిస్తుంది. ఇదిలా ఉండగా.. అహ్మదాబాద్ వేదికగా మార్చి 9 నుంచి భారత్, ఆసీస్ మధ్య నాలుగో టెస్టు ప్రారంభంకానుంది. మార్చి 9 నుంచే న్యూజిలాండ్, శ్రీలంక రెండు టెస్టుల సిరీస్ జరగనుంది. జూన్ 7–11 మధ్య లండన్లోని ది ఓవెల్ మైదానంలో నిర్వహించనున్నారు. జూన్ 12 తేదీని రిజర్వ్ డేగా ప్రకటించారు.

## డబ్ల్యూపీఎల్‌లో 'ఆర్ఆర్ఆర్' క్షణం.. ఆ ఎనర్జీ మాలోనూ ఉందన్న జెమీమా





న్యూఢిల్లీ: డబ్ల్యూపీఎల్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ విజయంతో ప్రారంభించింది. తొలి మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో ఆర్సీబీపై గెలుపొందింది. కెప్టెన్ లానింగ్, షెఫాలి వర్మ దంచి కొట్టడంతో ఢిల్లీ.. ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. అయితే ఈ మ్యాచ్‌లో ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఓపెనర్లు పెవిలియన్ చేరిన అనంతరం క్రీజులోకి వచ్చిన జెమీమా రోడ్రిగ్స్, మారిజానే.. ఓ బంతిని నో బాల్‌గా ప్రకటించాలని అంపైర్ ముందు అప్పీల్ చేశారు. వారు అప్పీల్ చేసిన తీరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై జెమీమా స్పందిస్తూ.. ఇటీవల రికార్డులను తిరగ రాసిన పాన్ఇండియా చిత్రం ఆర్ఆర్ఆర్‌లోని ఓ ఫొటోని షేర్ చేసింది. రామ్ చరణ్, ఎన్టీఆర్‌తో పోల్చుకుంటూ.. అదే ఎనర్జీ మాలోనూ ఉందని సరదా వ్యా ఖ్యను జోడించింది.ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 223/2 చేయగా..బెంగళూరు 8 వికెట్ల నష్టానికి 163 పరుగులు మాత్రమే చేయగలిగింది.

## మరోసారి చెబుతున్నా..
### స్ట్రైక్ రేట్‌పై నాది అదే మాట: కేఎల్ రాహుల్



న్యూఢిల్లీ: ప్రస్తుతం టీమ్ఇండియా బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆసీస్‌తో నాలుగు టెస్టుల సిరీస్‌ను ఆడుతోంది. ఇప్పటి వరకు జరిగిన మూడు టెస్టుల తర్వాత భారత్ 2–1 ఆధిక్యంలో కొనసాగుతోంది. చివరి టెస్టు మ్యాచ్ మార్చి 9 నుంచి ప్రారంభం కానుంది. ఆ తర్వాత ఆసీస్తోనే వన్డే సిరీస్లో తలపడనుంది. అనంతరం మార్చి 31 నుంచి ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన లీగ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ మొదలుకానుంది. ఈ క్రమంలో టీ20 ఫార్మాట్లో స్ట్రైక్‌పై సోషల్ మీడియా వేదికగా చర్చ కొనసాగుతోంది. తాజాగా దీనిపై టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ప్రత్యేకంగా స్పందించాడు. స్ట్రైక్‌పై అతిగా అంచనా వేస్తున్నారని వ్యాఖ్యానించాడు. లక్నో కెప్టెన్ అయిన రాహుల్ గత సీజన్లోనూ మెరుగ్గానే రాణించాడు.లక్నో కొత్త జెర్సీ లాంచ్ ఈవెంట్ సందర్భంగా రాహుల్, గౌతమ్ గంభీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ మాట్లాడుతూ.. ''ఫార్మాట్ ఏదైనా సరే స్ట్రైక్‌రేట్ కీలకమే. కానీ, దానిని అతిగా అంచనా వేసి చెప్పడం సరైంది కాదు. ఇదే మాట గతంలోనూ నేను చెప్పా. పరిస్థితిని బట్టి మారిపోతూ ఉంటుంది. మీరు మ్యాచ్‌లో 140 పరుగులనే ఛేదించాల్సి వచ్చిందనుకోండి.. అప్పుడు 200 స్ట్రైక్‌రేట్ అవసరం లేదు. అందుకే, మ్యాచ్‌ను బట్టి బ్యాటింగ్ దూకుడుగా చేయాల్సి ఉంటుంది'' అని తెలిపాడు. గత కొన్నేళ్లుగా భారత్ తరపున గొప్పగా రాణించలేకపోతున్న కేఎల్ రాహుల్‌పై మూడో టెస్టులో వేటు పడింది. అయితే, అతడి స్థానంలో వచ్చిన శుభ్మన్ గిల్ కూడా గొప్పగా ఏమీ రాణించలేదు. దీంతో నాలుగో టెస్టులో రాహుల్‌కు చోటు కల్పించాలనే డిమాండ్లు వస్తున్నాయి.

## ప్రపంచంలోనే తొలి క్రికెటర్
### హార్దిక్ పాండ్యా సరికొత్త సంచలనం..



న్యూఢిల్లీ: ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుకి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి మైదానంలో హార్దిక్ పాండ్యా ప్రభంజనాలు సృష్టిస్తూనే ఉన్నాడు. కెప్టెన్‌గానే కాకుండాఆల్రౌండర్‌గాఅద్భుత ప్రద ర్శనలతో దూసుకుపోతున్నాడు. ఈ క్రమంలోనే అతడు కొన్ని అరుదైన ఘనతల్ని తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పుడు సోషల్ మీడియాలో నూ ఓ సంచలన రికార్డు నమోదు చేశాడు. ఇన్‌స్టాగ్రామ్లో 25 మిలి యన్ ఫాలోవర్లను సంపాదించిన హార్దిక్.. ఈ ఫీట్ సాధించిన అతి పిన్న వయస్కుడైన (29 ఏళ్లు) క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ నేపథ్యంలోనే అతడు టెన్నిస్ దిగ్గజాలైన రఫెన్ నాదల్, రోజర్ ఫెదరర్, ప్రముఖ రేసర్ మాక్స్ వెర్ట్‌సాపెన్, ఎర్లింగ్ హాలాండ్‌లను అధిగమించాడు.

## చరిత్ర సృష్టించిన షకీబ్.. తొలి బంగ్లాదేశ్ బౌలర్‌గా రికార్డు



ఢాకా: బంగ్లాదేశ్ దిగ్గజ ఆటగాడు షకీబ్ అల్ హసన్ తాజాగా ఓ అరుదైన రికార్డు సాధించాడు. ఇప్పటికే వైట్ బాల్ క్రికెట్లో వరల్డ్ నంబర్ వన్ ఆల్రౌండర్గా చెలామణీ అవుతున్న షకీబ్.. లేటెస్ట్‌గా వన్డేల్లో 300 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. చట్టోగ్రామ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డేలో రెహాన్ అహ్మద్ వికెట్‌ని పడగొట్టడం ద్వారా.. షకీబ్ ఈ 300 వికెట్ల మార్కుని సాధించాడు. పలితంగా.. ఈ ఘనత సాధించిన తొలి బంగ్లాదేశ్ బౌలర్‌గా షకీబ్ చరిత్రపుటలకెక్కాడు. ఇంతకుముందు బంగ్లాదేశ్ క్రికెట్ చరిత్రలో కేవలం ఇద్దరు ఆటగాళ్లు మాత్రమే 200 వన్డే వికెట్ల మైల్స్టోన్ని అందుకున్నారు. ముష్రఫే మోర్తజా 218 వన్డేల్లో 269 వికెట్లు, అబ్దుర్ రజాక్ 153 వన్డేల్లో 207 వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు షకీబ్ 227 వన్డేల్లో 300 వికెట్లు పడగొట్టి.. ఈ ఫీట్ సాధించిన తొలి బంగ్లా ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్లో షకీబ్ అల్ హసన్ బంతితోపాటు బ్యాట్‌తోనూ చెలరేగిపోయాడు. తొలుత బ్యాటింగ్ ఇన్నింగ్స్‌లో 71 బంతుల్లోనే 75 పరుగులు చేసిన షకీబ్.. బౌలింగ్‌లో 10 ఓవర్లలో 35 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. ఇక ఓవరాల్‌గా వన్డేల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన జాబితా ప్రకారం చూసుకుంటే.. షకీబ్ 14వ స్థానంలో ఉన్నాడు. స్పిన్ దిగ్గజం ముత్తయ్య మురళీధరన్ 534 వికెట్లతో ఇప్పటికీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

## నా మాటలు వెనక్కి తీసుకోను: వెంకటేశ్ మహా



టాలీవుడ్ దర్శకుడు వెంకటేశ్ మహా 'కేజీయఫ్' సినిమాను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై నెటిజన్లు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో తన వ్యాఖ్యలపై మహా స్పందించారు. తన మాటలను వెనక్కి తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ''నేను తాజాగా చేసిన వ్యాఖ్యలు చాలా మందికి అభ్యంతరకరంగా అనిపించాయి. నేను ఇప్పటికీ ఆ మాటలను వెనక్కి తీసుకోవడంలేదు. కానీ, నేను మాట్లాడేటప్పుడు ఉపయోగించిన భాష సరైనది కాదని అంగీకరిస్తున్నాను. ఓ దర్శకుడిగా నేను అలాంటి పదజాలాన్ని ఉపయోగించి ఉండకూడదు. అలాంటి పదాలు వాడినందుకు క్షమించండి. నేను ఒక ఇండస్ట్రీని కించపరిచేందుకు అలా మాట్లాడలేదు. మొత్తం సినీపరిశ్రమను ఉద్దేశించి మాట్లాడాను. అన్ని రకాల సినిమాలను ఆదరించాలని చెప్పాలనే ప్రయత్నంలో ఆ వ్యాఖ్యలు చేశాను. ఇప్పటికీ వాటినే సమర్థిస్తున్నాను'' అని స్పష్టం చేశారు. తాను సినిమాలోని కల్పితపాత్రనే దూషించానని.. నిజ జీవితంలోని వ్యక్తిని కాదని మహా తెలిపారు. ''నా సినిమాలు నచ్చిన వారు, నా నిర్ణయం నచ్చిన వాళ్లు నాకు సందేశాలు పంపారు. వాళ్లందరి తరపున నేను మాట్లాడుతున్నాను. నేను అన్న మాటలను నిజజీవితంలో వ్యక్తికి ఆపాదించి చూస్తున్నారు. అది నా అభిప్రాయాన్ని మీరు విన్న విధానం వల్ల వచ్చిన సమస్య. నేను కల్పిత పాత్రని మాత్రమే దూషించాను. దానికి నన్ను ఎన్నోరకాలుగా విమర్శిస్తున్నారు. నన్ను అసభ్యంగా దూషిస్తున్నారు. ఇలాంటివి చాలా సార్లు చూశాను. ఇలాంటి ఘటనల కారణంగానే నాకు అలాంటి అభిప్రాయం ఏర్పడింది. అన్ని రకాల సినిమాలను ఒకేలా ఆదరిస్తారని ఆశిస్తున్నాను'' అని వెంకటేశ్ మహా అన్నారు.ఇక తన కారణంగా చిత్ర పరిశ్రమలోని ఎంతో గొప్ప దర్శకులు కూడా విమర్శలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ''నేను పెట్టిన రెండు నిమిషాల వీడియో కారణంగా గత 24 గంటల నుంచి అంతటా చర్చ జరుగుతూనే ఉంది. నా మాటల వల్ల నాతోటి చిత్ర నిర్మాతలు ట్రోల్‌కు గురవుతున్నారు. ఈ విషయంలో బాధగా ఉంది. వాళ్లు తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎంతో గౌరవనీయులైన దర్శకులు. వాళ్లని విమర్శించకండి'' అని మరో ప్రకటనలో తెలిపారు.

## 'ఈ సంవత్సరం నా భర్తదే'..
### రామ్ చరణ్‌పై ఉపాసన ఆసక్తికర కామెంట్స్



రామ్ చరణ్ సతీమణి ఉపాసన మీడియాలో ఎంత యాక్టివ్‌గా ఉంటారో తెలిసిందే. సామాజిక కార్యక్రమాలతో పాటు సినిమాలకు సంబంధించిన అన్ని ప్రోగ్రామ్స్‌లోనూ చురుగ్గా పాల్గొంటుంది. సినిమా ప్రమోషన్స్ నుంచి ప్రెస్‌మీట్స్ వరకూ ప్రతిచోటా చరణ్‌కు వెన్నంటే ఉంటుంది. 'ఆర్ఆర్ఆర్' టీంతో పాటు ఈ మెగా కోడలు కూడా ఎన్నో సందర్భాల్లో విదేశాల్లో సందడి చేసింది. తాజాగా ఓ ప్రముఖ మీడియాతో మాట్లాడిన ఉపాసన తన భర్త రామ్ చరణ్ సాధిస్తున్న విజయాల గురించి మాట్లాడింది.''నా జీవితంలో జరిగే ప్రతి సంఘటనలో రామ్ చరణ్ నాకు మద్దతుగా నిలిచాడు. అలాగే నేను చెర్రీకి అన్ని విషయాల్లో సపోర్టా ఉంటాను. 'నాటు నాటు' షూటింగ్ కోసం ఉక్రెయిన్ వెళ్లినప్పుడైనా.. ఇంట్లో ఉన్న సమయంలోనైనా.. అలాగే షూటింగ్‌లతో బిజీగా గడుపుతున్నప్పుడైనా.. ఇలా ప్రతి విషయంలోనూ నేను చెర్రీకి వెన్నంటే ఉన్నాను. ఎలాంటి సందర్భంలోనైనా తనకు నేను శాయశక్తుల సాయం చేస్తుంటాను. ఇక చరణ్‌కు ఈ ఏడాది ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. తన వర్క్ పరంగా కూడా ఎంతో సంతృప్తిగా ఉన్నాడు. ఈ సంవత్సరం చరణ్ ఎన్నో ప్రశంసలను అందుకున్నాడు. ఈ ఏడాది తనదే'' అని చెప్పింది. ఇక 'ఆర్ఆర్ఆర్'లోని నాటు నాటు పాటకు గోల్డెన్ గ్లోబ్ అవార్డు వచ్చినప్పుడు కూడా ఉపాసన.. చరణ్‌తో కలిసి సందడి చేశారు. కాలిఫోర్నియాలోని ది బెవర్లీ హిల్టన్ హాల్ వేదికగా జరిగిన ఆ అవార్డుల ప్రదానోత్సవంలో 'ఆర్ఆర్ఆర్' టీంతో పాటు ఉపాసన కూడా పాల్గొంది. ఆ వీడియోలు నెట్టింట సందడి చేశాయి. ప్రస్తుతం రామ్ చరణ్ అమెరికాలో ఉన్నాడు. అక్కడ 'ఆర్ఆర్ఆర్' సినిమా రీ రిలీజ్ అయిన సందర్భంగా ఆడియన్స్‌తో కలిసి ఎంజాయ్ చేస్తున్నారు.

# మనం సినిమా

manamcinema

## రాజమౌళి ఎక్స్‌ట్రార్డినరీ డైరెక్టర్ ఏం కాదు..
### స్టార్ హీరో సంచలన వ్యాఖ్యలు



కన్నడ స్టార్ హీరో దర్శన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ హీరో సినిమాల కంటే ఎక్కువగా వివాదాలతోనే ఫేమస్ అయ్యాడు. నోటికి ఏ మాట వస్తే ఆ మాట అనేసి విమర్శల పాలు అవుతూ ఉంటాడు. అమ్మాయిల గురించి, దేవతల గురించి, శృంగారం గురించి దర్శన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ వైరల్‌గా మారుతూనే ఉన్నాయి. ఇక తాజాగా దర్శన్.. టాలీవుడ్ డైరెక్టర్ రాజమౌళిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి చిత్రాలతో ఇండియన్ సినిమాను ఆస్కార్ వరకు తీసుకెళ్లిన డైరెక్టర్ రాజమౌళి. ఆయన ఇండస్ట్రీకి దొరకడం ఎంతో అదృష్టమని ప్రతి ఇండస్ట్రీ గొప్పగా చెప్పుకొస్తుంది. ఈ నేపథ్యంలో దర్శన్, రాజమౌళి గురించి మాట్లాడిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.టాలీవుడ్ దర్శకుడు రాజమౌళి పేరెత్తగానే అందరూ ఆహా ఓహో అంటుంటారు.. ఆయనేమీ ఎక్స్‌ట్రార్డినరీ డైరెక్టర్ కాదు.. రాజమౌళి కేవలం ఒక దర్శకుడు మాత్రమే.. దానికెందుకు అంతగా అతడిని హైప్ చేస్తున్నారు అని కామెంట్స్ చేశాడు. ఇక దీంతో నెటిజన్స్.. దర్శన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మన సినిమాను విదేశాలకు తీసుకెళ్లి మన ఇండియన్ ఖ్యాతిని నిలబెట్టిన దర్శకుడిని ఇలాంటి మాటలు అనడం.. మీకు పద్ధతి కాదని చెప్పుకొస్తున్నారు. ఇంకో పక్క డైరెక్టర్ వెంకటేష్ మహా.. ప్రశాంత్ నీల్‌ను అన్నందుకు.. రివేంజ్‌గా దర్శన్, రాజమౌళిని అంటున్నాడని మరికొందరు అంటున్నారు.

## శ్రీకాకుళం నేపథ్యంలో 'కన్యాకుమారి'!



ఆనంద్ దేవరకొండ 'పుష్పక విమానం' మూవీతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు దామోదర. మొదటి సినిమాతోనే చక్కని గుర్తింపు తెచ్చుకున్న దామోదర ఇప్పుడు రెండో సినిమాకు శ్రీకారం చుట్టాడు.'పుష్పక విమానం' వంటి మినిమం బడ్జెట్ మూవీతోనే మాగ్జిమం ఎంటర్‌టైన్ చేసిన దామోదర ఇప్పుడు విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్నాడు. దామోదర స్వీయదర్శకత్వంలో ర్యాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రానికి 'కన్యాకుమారి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసి ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల చేశారు. ఈ పోస్టర్ చాలామందికి నోస్టాల్జిక్ ఫీలింగ్స్‌ను ఇస్తోంది. 'పుష్పక విమానం'లో ఓ హీరోయిన్‌గా నటించిన గీతా శైనీ, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తోన్న చిత్రం ఇది. మొదటి చిత్రాన్ని తెలంగాణ బ్యాక్ డ్రాప్‌లో చూపించిన దామోదర, రెండో దానిని శ్రీకాకుళం నేపథ్యంలో గ్రామీణ ప్రేమకథా చిత్రంగా తెరకెక్కిస్తున్నాడు. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుపుకుంటోన్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి ఎడిటర్: నరేష్ అడుపా, సంగీతం: సాహిత్య సాగర్, సినిమాటోగ్రఫీ: శివ గాజుల, సహ నిర్మాతలు : సతీష్ రెడ్డి, వరీనియా మామిడి, సిద్ధార్థ్ ఏ.

# 'గీత సాక్షిగా' రెండు భాషల్లో




నిజ ఘటనల ఆధారంగా రూపొందిన ఇన్‌టెన్స్ ఎమోషనల్ డ్రామా 'గీత సాక్షిగా'. ఆదర్శ్, చిత్రా శుక్లా జంటగా నటించిన ఈ చిత్రానికి నిర్మాత చేతన్ రాజ్ కథను కూడా సమకూర్చడం విశేషం.దీనికి ఆంథోని మట్టిపల్లి స్క్రీన్ ప్లే రాసి, దర్శకత్వం వహించారు. హోలీ సందర్భంగా మంగళవారం మేకర్స్ ప్రేక్షకులందరికీ శుభాకాంక్షలను తెలియజేస్తూ ఈ సినిమాను మార్చి 22న తెలుగు, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నట్లు ప్రకటిస్తూ పోస్టర్ను రిలీజ్ చేశారు.

పోస్టర్‌లో 'గీత సాక్షిగా జడ్జిమెంట్ డే మార్చి 22న' అని తెలియజేశారు. కంటెంట్ ప్రధానంగా రూపుదిద్దుకున్న ఈ చిత్రంలో చరిష్మా కీ రోల్ పోషించింది. ఆమె చుట్టూనే సినిమా కథాంశం తిరుగుతుంటుందని మేకర్స్ తెలియజేశారు. ఇందులో ఇతర ప్రధాన పాత్రలను శ్రీకాంత్ అయ్యంగార్, రూపేష్ శెట్టి, భరణి శంకర్, జయలలిత, అనితా చౌదరి, రాజా రవీంద్ర తదితరులు పోషించారు. వెంకట్ హనుమ నారిశెట్టి సినిమాటోగ్రఫీ అందించిన ఈ చిత్రానికి కిషోర్ మద్దాలి ఎడిటర్. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ సమకూర్చారు.

### 20 నిముషాలు టైం ఇస్తే ఎన్టీఆర్
# చైనీస్ భాష కూడా మాట్లాడగలడు



మార్చి 10న నెట్ ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానుంది 'రానా నాయుడు'. దగ్గుబాటి అభిమానులు ఎప్పటినుంచో వెయిట్ చేస్తున్న ఈ వెబ్ సీరీస్‌లో వెంకటేష్, రానా కలిసి నటించారు.రానా నాయుడు ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న రానా ఒక ఇంటర్వ్యూలో మన హీరోల గురించి మాట్లాడాడు. చరణ్, ఎన్టీఆర్, అల్లు అర్జున్, ప్రభాస్‌ల నుంచి ఏదైనా దొంగతనం చెయ్యాలి అంటే ఏం తీసుకుంటారు అని యాంకర్ అడిగిన ప్రశ్నకి రానా చరణ్‌కి ఏదైనా ఇచ్చేస్తాను, తీసుకోను. ప్రభాస్ దగ్గర చాలా మంచి ఫుడ్ దొరుకుతుంది కాబట్టి అతని చెఫ్‌ని దొంగతనం చేస్తాను. అల్లు అర్జున్ నుంచి అయితే దొంగతనం చెయ్యను మేమిద్దరం కలిసి ఇంకొకరి దగ్గర నుంచి దొంగతనం చేస్తాం. ఇక ఎన్టీఆర్ నుంచి ఏదైనా దొంగతనం చెయ్యాలి అంటే అతని లింగ్విస్టిక్ స్కిల్స్‌ని దొంగతనం చేస్తాను. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళంతో పాటు ఇంకో అయిదు ఇండియన్ భాషలని ఎన్టీఆర్ మాట్లాడుతాడు. ఒక 20 నిముషాలు టైం ఇస్తే, కాసేపు వింటే చాలు ఎన్టీఆర్ ఏ భాష అయినా అనర్గళంగా మాట్లాడుతాడు. చైనీస్ భాషని కూడా కాస్త టైం ఇస్తే ఎన్టీఆర్ మాట్లాడేస్తాడు అని చెప్పాడు. రానా మాటలని ఎన్టీఆర్ ఫాన్స్ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఇది రా మా అన్న గొప్పదనం అంటూ నందమూరి అభిమానులు ట్విట్టర్‌లో హల్‌చల్ చేస్తున్నారు.ఆర్ ఆర్ ఆర్ ప్రమోషన్స్ సమయంలో కూడా జపనీస్, ఫారిన్ ఇంగ్లీష్, కన్నడ, హిందీ, తమిళ్ భాషలని ఎన్టీఆర్ అనర్గళంగా మాట్లాడిన వీడియోస్ బాగానే వైరల్ అయ్యాయి. ఇదిలా ఉంటే ఆర్ఆర్ఆర్ సినిమా ఇన్ని ఇంటర్నేషనల్ అవార్డుల ను గెలుస్తుందని తాను ముందే నమ్మానని, రాజమౌళి తన క్రాఫ్ట్‌ని పెంచుకుంటూ వెళ్తున్నాడు. మార్చి 12న నాటు నాటు సాంగ్ ని ఆర్ఆర్ఆర్ సినిమా ఆస్కార్‌ని తెస్తుంది అని చెప్పాడు. రానా మాటలు నిజమైతే, ఆ గోల్డెన్ మూమెంట్‌ని మన హిస్టరీలో ఎప్పటికీ గుర్తుండేలా సెలబ్రేట్ చేసుకోవాల్సిందే.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.